తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-6-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 144 పేజీలు: 10+4 వెల: 6.50





ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


విమానం బ్లాక్‌బాక్స్ పరిశీలనలో ఉంది: కేంద్రం

టివికె విజయ్‌తో పొత్తుకు అన్నా డిఎంకె తహతహ

5లో

# అమరావతికి మరో 44వేల ఎకరాలు

## భూసేకరణకు మంత్రిమండలి నిర్ణయం

## బనకచర్లపై ప్రజలకు అవగాహన కలిగించాలి

## కూటమి యేడాది విజయయాత్రను ఎమ్మెల్యేలు ఇంటింటికి తీసుకువెళ్లాలి

## రూ. 1.82 లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం



**విజయవాడ, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్‌పై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కలిగించాలని సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసి పోతూ వృధా అవుతున్న గోదావరి నీటిని మనం ఒడిసి పట్టుకుని మొత్తం రాష్ట్రమంతటకి రాయల సీమకు సాగు, మంచినీరు అందిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రజలకు వాస్తవాలు వివరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ మంగళవారం సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో అజెండా అంశాలతో పాటుగా పలు కీలక అంశాలపై సిఎం చంద్రబాబు చర్చించారు. 42 అజెండా అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కూటమి ఏడాది విజయాలు ఎమ్మెల్యేలు జూలై 1నుంచి ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామని చెప్పారు.
మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరు మాట్లాడుతున్నారని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని సిఎం అన్నారు. ఎపికూడా మన వాదనలు వినిపించాలని సూచించారు సిఎం చంద్రబాబు. అమరావతిలో 2 వేల 733 కోట్ల పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌ను మంత్రిమండలి ఆమోదించింది. భవన నిర్మాణాలు, లేఔట్లఅనుమతుల జారీ అధికారంపై నిర్ణయం తీసుకున్నారు. అనుమ >>2



# ఆగిన సమరం

## ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య అమలులోకి కాల్పుల విరమణ

## 12 రోజుల పోరుకు తెర పడిందన్న ట్రంప్

## కొంత సేపు కాల్పులు జరిగినా ఉభయదేశాలు శాంతించినట్లే కనిపించిన వాతావరణం

**టెహ్రాన్/టెల్ అవీవ్, జూన్ 24:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఎట్టకేలకు తగ్గుముఖం పట్టాయి. పదిరోజుల పాటు జరిగిన భీకర కాల్పులు ఒక్కసారిగా నిలిచిపోయాయి. కేవలం అణుముప్పును తొలగించుకోవడం కోసమే దాడులు ప్రారంభించిన ఇజ్రాయెల్‌కు ధీటుగా ఇరాన్ కూడా ధీటుగా దాడులుచేయడం ఆపై అమెరికా జోక్యంచేసుకుని మరింతగా బంకర్ బస్టర్ బాంబులనుప్రయోగించి అణుకేంద్రాలను ధ్వంసంచేయడం వంటి సంఘటనలతో ప్రపంచదేశాల భయాందోళనలు ఒక్కసారిగా తగ్గాయి. ఇరాన్ ఇజ్రాయెల్ దేశాలమధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించిన తర్వాత కూడా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ఆరంభం అయిందని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. కాల్పులవిరమణ ఒప్పందం అమలుకు వచ్చిందని, దయ >>2

## అసైన్డ్, దేవాదాయ భూములపై
# జెసి దర్యాప్తు
## -మంత్రి పార్థసారథి



**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ప్రభుత్వం స్థిరమైన కార్యచరణతో అభివృద్ధిపథంలో ముందడుగు వేస్తోందని రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథితెలిపారు మంగళవారం సమాచార శాఖ ప్రచార కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు అత్యంత దూక దృష్టితో నిర్ణయాలను తీసుకుంటూ ముందుకు సాగుతున్నా రన్నారు. సర్ణాంధ్ర విజన్-2047ను ప్రజల ముందుకు తీసుకుని వచ్చి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇది గత అయిదేళ్ల రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన శక్తులు సహించలేని స్థితిలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో మాజీ సిఎం జగన్ కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రచారం కోసం పరామర్శ యాత్రలు పెట్టి అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో సంక్షేమ కోసం ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుందన్నారు. వీటన్నింటి సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఆమోదించడం జరిగిందన్నారు. రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకేరకమైన రూల్స్‌తో ల్యాండ్‌పూలింగ్ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఎపిమంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి >>2

# జులై 1నుంచి రైల్వే ఛార్జీలు పెంపు!



**విజయవాడ, జూన్24, ప్రభాతవార్తప్రతినిధి:** రైల్వే ప్రయాణికులపై చార్జీల రూపంలో ఆర్థిక భారం పడనుంది. టిక్కెట్ ధరలు పెరగనున్నట్లు సంబంధిత రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. పెరిగిన ధరలు సుదూరం ప్రయాణించే నాన్ ఎసి, ఎసి ప్రయాణికులపై స్వల్ప ప్రభావం చూపనున్నాయని పేర్కొన్నాయి. పెరిగిన ధరలు జులై 1 నుండి అమల్లోకి రానున్నాయని ఆ వర్గాలు తెలిపాయి. కొవిడ్ మహమ్మారి తర్వాత మొదటి సారి రేట్లను పెంపు ఉంటుందని పేర్కొన్నాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్, నాన్ ఏసి రైళ్లకు కిలోమీటరుకు 1 పైసా, ఏసి తరగతులకు కిలోమీటరుకు 2 పైసలు పెరగనున్నాయి. అయితే 500 కి.మీ వరకు ప్రయాణాలకు సబర్బన్ టిక్కెట్లు, సెకండ్ క్లాస్ ప్రయాణాలకు చార్జీల పెంపు వర్తించదు. 500కి.మీ దాటితే సెకండ్ క్లాస్‌కు కిలో మీటరుకు అరపైసా పెంపు >>2

# మాజీ సిఎం జగన్‌పై మరో కేసు




**విజయవాడ, జూన్24, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరో కేసు నమోదైంది. గుంటూరు మిర్చియార్డు పర్యటనపై పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు వైఎస్సార్సీ నేతలకు నల్లపాడు పోలీసులు నోటీసులిచ్చారు. ఫిబ్రవరి 19న మిర్చి రైతుల పరామర్శ కోసం జగన్ యార్డుకువచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నా సరే లెక్కచేయకుండా వైఎస్సార్సీ నేతలు అనుమతి లేకుండా వచ్చి మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారు. ఈ క్రమంలో జగన్‌తో పాటు నేతలు అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై కేసు నమోదైంది. ఇప్పటికే పోలీసులు వారికి 41ఏ నోటీసులు ఇచ్చారు. పిలిచినప్పుడు నల్లపాడు పీఎస్‌కు విచారణకు రావాలని సూచించారు. రెంటపాళ్ల పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతిపై ఇప్పటికే జగన్‌పై కేసు నమోదైంది.

**సింగయ్య మృతి కేసులో జగన్‌కు నోటీసులు**

పల్నాడు జిల్లాలో సింగయ్య మృతి కేసులో మాజీ సిఎం వైఎస్ జగన్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. పల్నాడు జిల్లా రెంటపాళ్లలో జగన్ పర్యటన >>2


सत्यमेव जयते
Government of India

"భారత రాజ్యాంగం తుంగలో తొక్కబడినప్పుడు ఏమి జరిగిందో సంవిధాన్ హత్యా దివస్ గుర్తుచేస్తుంది. భారత దేశ చరిత్రలో చీకటి దశ అయిన అత్యవసర పరిస్థితి యొక్క మితిమీరిన చర్యల కారణంగా బాధపడిన ప్రతి ఒక్కరికీ నివాళులర్పించే రోజు కూడా ఇది."
-గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ
ప్రధాన మంత్రి




అత్యవసర పరిస్థితి విధించిన 50 సంవత్సరాల జ్ఞాపకాలను ప్రతిబింబించడం మరియు గుర్తుచేసుకోవడం

సంవిధాన్ హత్యా దివస్ 2025

స్వతంత్ర భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయం


PRESIDENT DECLARES EMERGENCY
Strengthen PM's Hands: Parmar
"Threat To Security From Internal Disorder"
Step Taken To Preserve Unity, Says Zail Singh
676 Arrested All Over Country
PACT SIGNED FOR SALE OF IRON ORE TO IRAN

ఎమర్జెన్సీ న్యూస్‌పై క్లిప్పింగ్, 27వ జూన్, 1975


ముఖ్య అతిథి
శ్రీ అమిత్ షా
గౌరవనీయులైన హోం మంత్రి & సహకార మంత్రి

25వ జూన్ 2025 | మ. 2:00 గం.
వేదిక: త్యాగరాజ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఢిల్లీ

కార్యక్రమం ముఖ్యాంశాలు
అత్యవసర పరిస్థితి ప్రభావంపై ప్రత్యేక నాటకం
ఎమర్జెన్సీపై షార్ట్ ఫిల్మ్ స్క్రీనింగ్
'ప్రజాస్వామ్యం చిరకాలం జీవించాలి' అనే అంశంపై ప్రదర్శన
'ప్రజాస్వామ్య శక్తి'కి సంతకం నివాళి

వీరి ఘనమైన సమక్షంలో
శ్రీ అశ్విని వైష్ణవ్ - గౌరవనీయులైన రైల్వేలు, ఐ & బి మరియు ఎలక్ట్రానిక్స్ & ఐటి మంత్రి, భారత ప్రభుత్వం
శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ - గౌరవనీయులైన సాంస్కృతిక మరియు పర్యాటక మంత్రి, భారత ప్రభుత్వం
శ్రీ వినయ్ కుమార్ సక్సేనా - గౌరవనీయులైన లెఫ్టినెంట్ గవర్నర్, ఢిల్లీ
శ్రీమతి రేఖ గుప్తా - గౌరవనీయులైన ముఖ్యమంత్రి, ఢిల్లీ

డిడి న్యూస్ పై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించండి
వివరాల కొరకు స్కాన్
CBC 09101/13/0005/2526



మంగళవారం సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దృశ్యం

# జూలై 18న గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 24,ప్రభాతవార్త :** రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలోని గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలక మండలికి రానున్న రెండేళ్ల కాలవ్యవధికి గాను పాలక మండలికి సంబంధించిన ఎన్నికలు జూలై 18న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్స్‌టిట్యూట్‌ల పాలకమండలిలకు జూలై 1 నుంచి ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. గుంతకల్లు రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ,కోశాధికారి పదవులతో పాటు మరో ఆరుగురు కమిటీ సభ్యులను ఇన్స్‌టిట్యూట్ సభ్యులు ఈ ఎన్నికల్లో ఎన్నుకోనున్నారు. పోలింగ్ ప్రక్రియ జూలై 18న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుంది. అనంతరం సాయంత్రం 5గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. తుది ఫలితాలు వెలువడే వరకు కౌంటింగ్ కొనసాగుతోందని రైల్వే వర్గాలు తెలిపాయి.



మంగళవారం సత్య కుమార్ యాదవ్ సమక్షంలో సిఎం చంద్రబాబును కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

## - సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెడ్ క్రాస్ చేస్తున్న సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసిస్తూ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. వైద్య శాఖా మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ సమక్షంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ వైడీ రామారావు, రాష్ట్ర కోశాధికారి పి. రామ చంద్రరాజులు ముఖ్యమంత్రిని కలసి అమరావతి రాజధాని ప్రాంతంలో రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ కోసం ప్రాధాన్యత గల ప్రాంతంలో భూమిని కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాల గురించి వారు వివరించారు. రాష్ట్రంలో రెడ్ క్రాస్ వాహనాలపై రహదారి పన్ను మినహాయింపు ఇవ్వాలని ముఖ్యమంత్రిని వారు అభ్యర్థించారు. ముఖ్యమంత్రిగా గత ప్రభుత్వ కాలంలో ఈ విషయంలో ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు.

# అమరావతికి మరో 44వేల ఎకరాలు

>> తుల జారీ అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా కేబినెట్ చట్టసవరణ చేసింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఇఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచడంతో పాటు గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఇఎస్ఐ ఆస్పత్రి నిర్మాణాన్ని ఆమోదించింది. ఎస్ఐపీబీలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సిఎం చంద్రబాబు అన్నారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లు కడుతున్నారని గుర్తుచేశారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను కదా ఎపి వాడుకునేదని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని అన్నారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని ఆదేశించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రం ఏం చెబుతుందో దానిని బట్టి మనం నిర్ణయం తీసుకుందామని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. సిఆర్డీఎ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వం భూములు 2019కు ముందు ఆరేళ్ల అనుభవదారు ఎవరు ఉంటారో వారికే నష్ట పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని.. ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని సూచించారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. జూలై 1 నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని వెళ్లాలని కోరారు. రెవెన్యూ సమస్యలు అన్ని ఏడాదిలోపు సమస్యలు అన్ని పరిష్కరించాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఎక్కువగా రెవెన్యూపై సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్న క్యాంటీన్ ప్రతి నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. అన్న క్యాంటీన్లు మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సిఎం చంద్రబాబు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే ప్రవేశించి కొంటున్నామని స్పష్ట చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు మనం మార్కెట్‌లో ప్రవేశించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వాణిజ్య పంటలకు డిమాండ్ ఎక్కువ ఉన్న పంటలు వేసే విధంగా రైతులను మోటివేట్ చేయాలని సిఎం చంద్రబాబు సూచించారు. అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ రైతుల్లో అవగాహన తీసుకురావాలని సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఎస్ఐపిబి ఆమోదించిన లక్షా 82 వేల 162 కోట్ల పెట్టుబడులను మంత్రి మండలిలో కుడా ఆమోదించింది.అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన 11 వందల 74 కోట్ల పెట్టుబడులకు అంగీకారం తెలిపింది.ఎస్ఐపీబీ సమావేశంలో ఇటీవల రేమండ్ రూ.1,201 కోట్లు, 6,571 మందికి ఉద్యోగాలు(వివిధ ప్రాంతాల్లో), జి.ఇన్రా ప్రెసిజియన్స్ లిమిటెడ్ రూ.1150 కోట్లు, 299 మంది ఉద్యోగాలు(అనంతపురం) సంగం డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.130 కోట్లు, 400 మంది ఉద్యోగ, ఉపాధి(తిరుపతి), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1583 కోట్లు, 8000 ఉద్యోగాలు , 3 దశల్లో(విశాఖపట్నం) 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.224 కోట్లు, 750 మందికి ఉద్యోగాలు (తూర్పు గోదావరి) .ఏబీఐఎస్ ప్రొటీన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.350 కోట్లు, 790 మందికి ఉద్యోగాలు (చిత్తూరు) .. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 1622 కోట్లు, 1200 మందికి ఉద్యోగాలు (ఓర్వకల్లు) , మెల్గాన్ లైజర్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పీ రూ.225 కోట్లు, 350 మందికి ఉద్యోగాలు (ఏలూరు) ,పావని హోటల్స్ లెమన్ ట్రీ ప్రీమియర్ రూ.80 కోట్లు, 300 మందికి ఉద్యోగాలు (తిరుపతి) గ్రీన్ పార్క్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ రూ.145కోట్లు, 250 మందికి ఉద్యోగాలు (అమరావతి), బెర్రీఅల్లోస్ లిమిటెడ్ రూ.573కోట్లు, 320 మందికి ఉద్యోగాలు. (శ్రీసత్యసాయిజిల్లా) చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,323 కోట్లు, 540 మందికి ఉద్యోగాలు. (కడప) .. అదానీ రెన్యువబుల్ ఎనర్జీ ఫిఫ్టీ వన్ లిమిటెడ్ రూ.8,010 కోట్లు, 3,500 మందికి ఉద్యోగాలు(కడప) ,చానల్ ప్లే రూ.80 కోట్లు, 1100 మందికి ఉద్యోగాలు(కొప్పర్తి) ,అదానీ హైడ్రో ఎనర్జీ ఫోర్ లిమిటెడ్ అండ్ అదానీ హైడ్రో ఎనర్జీ వన్ లిమిటెడ్ రూ.10,900 కోట్లు, 7,000 మందికి ఉద్యోగాలు.(రాష్ట్రంలోని వివిధ జిల్లాలు) , బిపిసిఎల్ అండ్ కేఎస్ఎస్ఎల్, ఎల్టీ ఎలక్ట్రానిక్స్,కృష్ణపట్నం పవర్ కార్పొరేషన్‌లో అదనపు పెట్టుబడులు, మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదించారు. వాటికి మంత్రి మండలి ఒకే చెప్పింది. అజెండా అంశాలచర్చ ఆమోదం అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. రాజధాని అమరావతిలో చేపడు తున్న మలివిడత భూ సమీకరణ పై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలు ఇన్‌చార్జ్ మంత్రి నేతృత్వంలో జిల్లా స్థాయిలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఏడాదిలోగా అన్ని రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి తేల్చి చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఉంటే ఎన్నిసార్లైనా తనతో మాట్లాడొచ్చు అని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యల సాకుతో సమస్య దాటవేత ధోరణి సరికాదన్నారు.

## చంచల్‌గూడ జైలుకు

# ఇఇ శ్రీధర్

### ముగిసిన ఎసిబి కస్టడీ

### బ్యాంకు లాకర్‌లో భారీగా ఆస్తుల గుర్తింపు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో అరెస్టయిన నీటి పారుదల శాఖ మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ఎసిబి ఐదు రోజుల కస్టడీ మంగళవారం ముగిసింది. ఈ నెల 11వ తేదీన శ్రీధర్‌ను ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో ఎసిబి అధికారులు అరెస్టు చే యడం విదితమే. ఎసిబి కోర్టు ఆదేశాల మేరకు శ్రీధర్‌ను ఎసిబి అధికారులు గత శుక్రవారం నుంచి కస్టడీలోకి తీసుకుని విచారిస్తుండడం విదితమే. ఈక్రమంలో శ్రీధర్ వద్ద 250కోట్ల రూపాయల మేరకు అక్రమాస్తులను గుర్తించిన ఎసిబి ఆయన బ్యాంకు లాకర్లలోనూ ఐదు కోట్ల రూపాయలకు పైగా స్థిర, చరాస్తులను గుర్తించి వాటిని జప్తు చేశారు. నీటి పారుదల శాఖలో ఇంజనీర్ల సంఘానికి అధ్యక్షుడుగా కూడా వున్న శ్రీధర్‌పై చాలా కాలంగా అవినీతి ఆరోపణలు వున్నాయి. కాగా శ్రీధర్ వద్ద వున్న ఆస్తులన్నీ అతని బంధువుల పేరిట వున్నాయని తేలింది. కస్టడీ ముగియడంతో శ్రీధర్‌ను ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# ఛార్జీలు పెంపు!

>> ఉండనుంది. రోజువారీ, నెలవారీ సీజన్ టిక్కెట్ల ధరల్లో కూడా మార్పు ఉండదని ఆ వర్గాలు తెలిపాయి. తత్కాల్ బుకింగ్‌లో కూడా నిబంధనలను మారనున్నట్లు ఆ వర్గాలు ప్రకటించాయి. 2025 జులై1 నుండి ఆధార్ ధ్రువీకరణ పూర్తి చేసిన ప్రయాణికులు మాత్రమే ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకునే అవకాశం ఉండనుంది.

# ట్రిపుల్ ఐటిల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 94.78% సీట్లు

### ఆర్జీయూకేటీ ఎంపిక జాబితా విడుదల చేసిన మంత్రి లోకేష్

### జూన్ 30 నుంచి జులై 5 వరకు ధృవపత్రాల పరిశీలన

**విజయవాడ, జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక,సాంకేతిక విశ్వవిద్యాలయం అధ్వర్యంలోని ట్రిపుల్ ఐటీల్లో 94.78% సీట్లను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు సాధించినట్లు ప్రవేశాల కమిటీ చైర్మన్,కులపతి మధుమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థుల జాబితాను మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా సోమవారం విడుదల చేశారు. రాష్ట్రంలో ఇడుపులపాయ, ఒంగోలు,నూజివీడు,శ్రీకాకుళంలలో నాలుగు క్యాంపస్‌లు ఉన్నాయి. వీటిల్లో ఆరేళ్ళ సమీకృత ఇంజనీరింగ్ కోర్సు నిర్వహిస్తున్నారు. మొదటి రెండేళ్ళు ప్రీ యూనివర్సిటీ కోర్సుగా (యూపీసీ) పరిగణిస్తారు.మిగతా నాలుగేళ్ళు బిటెక్ చదువుతారు. ఒక్కో క్యాంపస్‌లో ఈ డబ్ల్యూఎస్ కోటాతో కలిపి 1,100 సీట్లు చొప్పున ఉన్నాయి. ఆర్జీయూ కేటీలో ప్రవేశాలకు మొత్తం 50,541 ధరఖాస్తులు రాగా..వాటిల్లో నుంచి నాలుగు క్యాంపస్‌లకు కలిపి 4,040 మందితో ఎంపిక జాబితా ప్రకటించారు. క్రీడలు,ఎన్‌సీసీ,మాజీ సైనికోద్యోగుల కోటాలకు సంబంధించి మరో 360 కోట్లకు సంబంధించిన జాబితాను విడుదల చేయాల్సి ఉంది. మొత్తం సీట్లలో ప్రభుత్వ బడుల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు 94.78%,ప్రైవేటు పాఠశాలల్లో చదివిన వారు 5.22% సీట్లు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 4% అదనపు స్కోర్ కలిపారు.సీట్లు పొందిన వారిలో అత్యధికంగా 69.01% మంది బాలికలు ఉండగా...బాలురు 30.99% మంది ఉన్నారు. విద్యార్థులు కాల్ లెటర్లను వెబ్‌సైట్ నుంచి,డౌన్‌లోడ్ చేసుకోవాలని, మనమిత్ర వాట్సప్ యాప్‌లోనూ పొందొచ్చని సూచించారు. నూజివీడు క్యాంపస్‌కు సంబంధించి నూజివీడులో ధృవపత్రాల పరిశీలన జూన్ 30,జులై 1న నిర్వహించనున్నారు.

శ్రీకాకుళం,ఒంగోలు క్యాంపస్‌లకు సంబంధించి నూజివీడులో జులై 2 నుంచి 5 వరకు ఈ ప్రక్రియ చేపడతారు.న ఇడుపులపాయకు (ఆర్కేవ్యాలీ) సంబంధించి ఆర్కే వ్యాలీలో జూన్ 30 నుంచి జులై 1 వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుంది.ట్రిపుల్ ఐటీల్లో శ్రీకాకుళం జిల్లా నుంచి అత్యధికంగా 8.69% మంది విద్యార్థులు సీట్లు సాధించగా...అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 0.17% మంది సీట్లు పొందారు.ఎంపిక జాబితాలో మొదటి 20 స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల్లో 17 మంది నూజివీడు క్యాంపస్‌నే ఎంచుకున్నారు.

ముగ్గురు ఆర్కేవ్యాలీ తీసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా కొడిగేహళ్ళి లోని ఏపీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి కె.లక్ష్మీనరసి ఒహారెడ్డి మొదటి ర్యాంకు సాధించగా...పల్నాడు జిల్లా ఒప్పిచెర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్తు పాఠశాలకు చెందిన అంగడి పావని చంద్రిక,శ్రీకాకుళం జిల్లా హరిపురం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన జ్యోషిత రెండు,మూడు ర్యాంకులు సాధించారు. మొత్తం సీట్లలో 5% సూపర్ న్యూమరరీ సీట్లు ఉన్నాయి. వీటిని ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయించారు. వీరు ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.1.50 లక్షలు చెల్లించాలి. సూపర్ న్యూమరరీ కింద 200 సీట్లు కేటాయించారు.

# ఆగిన సమరం

>> చేసి దాన్ని ఉల్లంఘించవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విజ్ఞప్తిచేసారు.తన ప్రకటన వెలువడిన ఆరుగంటల తర్వాత ఇరాన్ ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులుపూర్తిచేసుకని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్థరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణ ప్రారంభించాలి. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలనుంచి ఇజ్రాయెల్‌కాల్పుల విరమణ ఆరంభిస్తుందని, అలా 12 గంటలు తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారికంగా ముగింపు వస్తుందని ట్రంప్ తన ట్రూత్‌పోస్టులో వెల్లడించారు. ఒప్పందం అమలులో ఉన్నవేళ ఇరుదేశాలు శాంతియుతంగా గౌరవ ప్రదంగా వ్యవహరించాలన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఆ తర్వాత అమెరికా కాలమానం ప్రకారం 12 గంటల తర్వాత ఇజ్రాయెల్‌కూడా కాల్పుల విరమణను పాటిస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. ఇరాన్‌మాత్రం ఒప్పందం అమలుచేసే చివరిక్షణం వరకూ కూడా దాడులుచేసింది. పలుదఫాలుగా ఇజ్రాయెల్‌పైకి క్షిపణులుప్రయోగించింది. ఈ కారణంగా బీర్‌షెబాలోని ఒక భవనం తీవ్రంగా దెబ్బతిన్నది. నలుగురు మృతిచెందగా డజన్లకొద్దీ గాయపడినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ వెల్లడించింది. కాల్పుల విరమణపై తాము ఎలాంటి ఒప్పందానికి రాలేదని ముందు ఇరాన్‌ప్రకటించడంతో కొంత గందరగోళానికి దారితీసింది. ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తాము ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగమంత్రి తన సోషల్‌మీడియాపోస్టులో వెల్లడించారు. కొద్ది సేపటికే ఇజ్రాయెల్‌పై ఇరాన్‌సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా వెల్లడించారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకూ శక్తివంతమైన పోరాటంచేసాయని చెపుతూ కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

కాల్పుల విరమణ ఒప్పందానికివచ్చినతర్వాత కూడా ఒకరిపై ఒకరు పరస్పరం దాడులుచేసుకోవడం ఏమిటని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇజ్రాయెల్ ఆ బాంబులు వేయకూడదని అలాచేస్తే అది తీవ్రమైన ఉల్లంఘనేనని, మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించాలని డొనాల్డ్‌ట్రంప్ వెల్లడించారు. ఇజ్రాయెల్ తరపున ఇరాన్‌పై దాడులుచేసిన ట్రంప్ రెండువారాల్లో మిత్రదేశానికి ఇలా తీవ్ర హెచ్చరికలుచేయడం ఇదే తొలిసారి. నాటో సదస్సుకు బయలుదేరేముందు మాట్లాడిన ట్రంప్ కాల్పుల విరమణ తర్వాత ఇరుదేశాలు పరస్పరం కాల్పులవిరమణ అంశాన్ని ధృవీకరించారు. ఇరాన్‌తోపాటు ఇజ్రాయెల్‌కూడా కాల్పుల విరమణను ఉల్లంఘించింది. ఇజ్రాయెల్ చర్యపట్ల సంతోషంగాలేననిఅన్నారు. ఇజ్రాయెల్ శాంతించాలన్నదే కోరుకుంటున్నానన్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే మళ్లీ ఇరాన్‌పై దాడులు చేయదని, అన్ని విమానాలు వెనక్కివచ్చేస్తాయని కాల్పుల విరమణ కొనసాగుతోందని, ఎవ్వరికీ గాయాలు కాలేదన్నారు.

**కాల్పుల విరమణను అంగీకరిస్తున్నాం...నెతన్యాహు**

ఇరాన్‌పై యుద్ధవిరమణను తాముసైతం అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్‌ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. అణుముప్పు తొలగిపోయిందని నెతన్యాహు అన్నారు. ఇందుకు సహకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. అపరేషన్ రైజింగ్ లయన్ అన్ని లక్ష్యాలుసాధించిందని, ఇరాన్‌నుంచి పొంచిఉన్న రెండు ప్రధానముప్పులు అంటే అణు, బాలిస్టిక్ క్షిపణులను తొలగించామని ఆనరేషన్‌లోభాగంగా టెహ్రాన్ గగనతలాన్ని ఐడిఎఫ్ తన అధీనంలోకే తీసుకుందని ఇజ్రాయెల్‌ప్రధాని అభినందించారు.

# జెసి దర్యాప్తు

>> మీడియాకు వివరించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిబంధనలు సవరించాం. ఎన్‌జిటి సుప్రీంకోర్టుఆదేశాల ప్రకారం జలవనరులను రక్షిస్తామన్నారు. అసైన్డ్, దేవాదాయ లంక భూములపై జేసీతో దర్యాప్తు చేయిస్తాం. సర్వే సమయంలో సరిహద్దుల వద్ద సమస్యలు రాకుండా చూస్తాం. స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్య, యికిత్స అందిస్తాం. గతంలో పునాదులు పూర్తయిన భవనాలు తొలుత పూర్తి చేస్తాం. టెండర్లు దక్కించుకున్న జిఎడి, హెచ్‌వోడీ టవర్లను ఎన్‌సిసి, ఎల్ అండ్ టీ షాపూర్ పల్లోంజీ సంస్థకు అప్పగిస్తాం.

సిఆర్‌డిఎ సమావేశ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది అని పార్థసారథి తెలిపారు. మంత్రిమండలిలో ఆమోదించిన పలు విషయాలు వివరించారు. రాష్ట్రంలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పురపాలకశాఖలో 40బిల్డింగ్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టుల అప్‌గ్రేడ్ ఆమోదించిందన్నారు.. మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాట్లుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.భవన నిర్మాణ చట్టంలో నిబంధనల సవరిస్తూ సులువుగా అనుమతులు వచ్చేలా కొన్ని సవరణలు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.. టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. తిరుపతి జిల్లా పడమాలపేటలో 12.07 ఎకరాలను పర్యాటకశాఖకు బదిలీకి అనుమతి యువజన, సాహసోపేత పర్యాటక కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్, రెన్యువల్, ఆపరేషనల్ మార్గదర్శకాలు, 2025 ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ యొక్క వైవిధ్యమైన సహజ ప్రకృతి దృశ్యం దాని పొడవైన తీర ప్రాంతం, నదులు, బ్యాక్ వాటర్స్ మరియు వైవిధ్యమైన భూభాగాలతో సహా జల క్రీడలు, ట్రెక్కింగ్, పారాగ్లైడింగ్ మరియు రివర్ రాఫ్టింగ్ వంటి సాహస పర్యాటక కార్యకలాపాలకు అపారమైన అవకాశాలను అందిస్తుంది. ఈ అవకాశాలను నిర్మాణాత్మక మరియు స్థిరమైన పద్ధతిలో ఉపయోగించుకోవడానికి, ప్రభుత్వం ఈ అధికారిక మార్గదర్శకాలను రూపొందించింది. సాహస పర్యాటక రంగం గ్రామీణ సమాజాలు, మహిళలు మరియు యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించగలదు, అదే సమయంలో చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు మద్దతు ఇవ్వడం ద్వారా వ్యవస్థాపకతను కూడా ప్రోత్సహిస్తుంది. ఈ మార్గదర్శకాలు సాహస పర్యాటక కార్యకలాపాలను సురక్షితంగా, పర్యావరణ అనుకూలంగా మరియు సామాజికఆర్థిక లాభాలను గరిష్టంగా అందించేలా నిర్వహించడానికి నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తాయి. ఈ నిర్ణయం రాష్ట్రంలో సాహస పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి మరియు ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ అడ్వెంచర్ టూరిజం గమ్యస్థానంగా స్థాపించడానికి ప్రభుత్వం యొక్క నిబద్ధతను సూచిస్తుంది.

అమరావతిలో 4స్టార్ లగ్జరీ హోటల్ అభివృద్ధి కోసం గ్రీన్ పార్క్ హోటల్స్ రిసార్ట్స్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలు అందించడానికి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించే ప్రతిపాద నకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీని ద్వారా రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఈ నిర్ణయంవలన కొత్తగా 250మందికి ఉపాధి కలగనున్నాయి.. యువజన, పర్యాట కసాంస్కృతిక శాఖ పరిధిలో పోలవరంలో 5స్టార్ లగ్జరీ రిసార్ట్ అభివృద్ధి కోసం భూమి కేటాయింపు మరియు ప్రోత్సాహకాలు అందించడానికి మెగ్లాన్ లెజర్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ .19జూన్2025 జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి జరగడంతో పాటు కొత్తగా 350 కొత్త ఉద్యోగావకాశాలు కలగనున్నాయి.

తిరుపతిలో 5స్టార్ హోటల్ అభివృద్ధి కోసం పావని హోటల్స్‌కు ప్రోత్సాహకాలు అందించడానికి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికై నిర్దేశించిన టూరిజం పాలసీ వేగవంతంగా అమలు జరపడంతో పాటు ఈ ప్రాంతంలో కొత్తగా 300 టూరిజం శాఖ ద్వారా కొత్త ఉద్యోగావకాశాలు కలగనున్నాయి. మహిళా శిశుసంక్షేమదివ్యాంగుల శాఖ పరిధిలో 6497మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధానఅంగన్‌వాడీ కేంద్రాలుగా చేసే ప్రతిపాదనకు రాష్ట్రమంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో అద్భుతాలు చేసారన్నారు.పేదరిక నిర్మూలన ఆయన కీలక లక్ష్యం అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 25-06-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు,
అమావాస్య సా.4.05
మృగశిర ఉ.10.42
వర్జ్యం సా.6.26-7.55
దు.ఉ.11.44-మ.12.36
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** మిత్రులనుండి సహాయ సహకారాలు అందుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృషభం :** సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. రుణాలనుండి బయటపడతారు.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కర్కాటకం :** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది. ధనలాభం.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. నూతన వస్తు-వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**ధనుస్సు:** పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమవుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**మకరం:** పనులు అనుకున్నవిధంగా పూర్తిచేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. స్థిరాస్తి వివాదాలు తీరును.

**మీనం :** నూతన ప్రయత్నాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాజధాని నిర్మాణానికి బంగారు గాజులు విరాళం ఇచ్చిన మహిళ



రాజధాని నిర్మాణానికి సిఎం చంద్రబాబుకు బంగారు గాజులు విరాళం ఇచ్చిన మహిళ

### 36 గ్రాముల బంగారు గాజులు, రూ.1 లక్ష నగదును సిఎంకు అందజేసిన నన్నపనేని ఉదయలక్ష్మీ

### రూ.50 వేలు విరాళం ఇచ్చిన వెలగపూడి చంద్రావతి

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణానికి ఇద్దరు మహిళలు విరాళం ఇచ్చి తమ ఔదార్యం చాటారు. రాష్ట్ర రాజధాని నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలనే మంచి ఆలోచనతో తమవంతు సాయం అందించారు. సచివాలయంలో మంగళవారం సిఎం చంద్రబాబును కలిసిన తెనాలి, విజయవాడకు చెందిన ఇద్దరు మహిళలు 4 చేతి గాజులు, నగదును విరాళంగా ఇచ్చారు. తెనాలికి చెందిన నన్నపనేని ఉదయలక్ష్మి 36 గ్రాముల 546 మిల్లీగ్రాముల బంగారు గాజులను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. నాలుగు బంగారు గాజులతో పాటు మరో రూ.1 లక్ష చెక్కును విరాళంగా అందించారు. రాజధాని నిర్మాణానికి ఈ మొత్తాన్ని వెచ్చించాలని కోరారు. అదేవిధంగా విజయవాడకు చెందిన వెలగపూడి చంద్రావతి రూ.50 వేలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా వృద్ధులైన ఆ ఇద్దరు మహిళలు రాష్ట్రానికి మంచి రాజధాని ఉండాలని ఆకాంక్షతో విరాళం ఇవ్వడం గొప్ప విషయమని ముఖ్యమంత్రి అభినందించారు. వీరి ఔదార్యం, ఉదారత ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందని సిఎం చంద్రబాబు అన్నారు.

# మాజీ సిఎం జగన్‌పై మరో కేసు

>> సందర్భంగా సింగయ్య ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ కేసులో పోలీసులు జగన్‌ను ఎ2 నిందితుడిగా చేర్చారు. ఈ మేరకు నోటీసులు ఇచ్చేందుకు తాడేపల్లిలోని వైఎస్సార్సీ కార్యాలయానికి నల్లపాడు పోలీసులు వెళ్లారు. కార్యాలయ కార్యదర్శి అప్పిరెడ్డి నోటీసులు అందుకున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని నల్లపాడు పోలీసులు తమ వెంట తీసుకెళ్లారు.ఈ కేసులో ఎ1గా కారు డ్రైవర్ రమణారెడ్డి, ఎ2గా జగన్, ఎ3గా కారు యజమానిని పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఫార్చ్యూనర్ ఏపీ 40 డీఎస్ 2349గా గుర్తించారు. కారును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరు మీద కొనుగోలు చేసి ప్రతినిధిగా జగన్ ఓఎస్డీగా పనిచేసిన కృష్ణ మోహన్ రెడ్డి పేరు పెట్టినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలుస్తోంది. సింగయ్య మృతికి జగన్ వాహనమే కారణమని ఆధారాలతో తేలడంతో ఈ విషయాన్ని నల్లపాడు పోలీసులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన రోజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ విలేకరుల సమావేశంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ర్యాలీలో ఉన్న వాహనం సింగయ్యను ఢీకొందని చెప్పి దాని నంబర్‌ను ప్రస్తావించారు. అప్పటికి పూర్తిస్థాయిలో స్పష్టత లేకపోవడంతో ఎఫ్ఐఆర్‌లో మాత్రం గుర్తుతెలియని వాహనం ఢీకొందని పేర్కొంటూ కేసు నమోదు చేశారు. తరువాత అందుబాటులోకి వచ్చిన ఒకవీడియోలో సింగయ్య జగన్ వాహనం కింద పడిన దృశ్యాలు స్పష్టంగా ఉండటంతో సిసి కెమెరాలు, వీడియో ఫుటేజీలు, డ్రోన్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి ఆధారాలతో నిర్ధారణకు వచ్చారు.

## ఎంజెపి ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు: మంత్రి సవిత



**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంజేపీ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలురాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 13 ఉమ్మడి జిల్లాల్లో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పోస్టులు కూడా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు టీజీటీ స్కేల్ వర్తింప జేయనున్నామన్నారు. మంత్రి సవిత అధ్యక్షతన ఆమె కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివ రాలను మంత్రి కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో తెలియజేసింది. ఈ సమావేశంలో ఆర్థిక, ఆర్థికేతర సంబంధమైన 36 అంశాలపై చర్చించి, కీలక నిర్ణ యాలు తీసుకున్నారు. కొన్ని అం శాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించగా, మరి కొన్ని అంశాలపై ఆమోదం తెలి పారు. ముందుగా టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై సిబ్బందిని మంత్రి సవిత ప్రశంసించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనూ మరింత పర్సంటేజీ సాధించేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఎంజేపీ స్కూల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు కూటమి ప్రభుత్వ పరంగా మంచి కబురు చెబుతున్నామన్నాని మంత్రి సవిత అన్నారు.ఆమె ప్రతిపాదన మేరకు. స్టాఫ్ నర్స్, ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు దశలవారీగా టీజీటీ స్కేల్ అందజేయాలని ఎంజేపీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో ఆమోదం తెలిపారు. బాధిత విద్యార్థుల కుటుంబాలకు అండగా.. ఏంజేపీ విద్యా సంస్థల్లో చదువుతూ ప్రమాదవశాత్తు ఎవరైనా విద్యార్థి మరణిస్తే బాధిత కుటుంబానికి అండగా నిలవాలని బోర్డు ఆఫ్ గవర్నెన్ సమావేశంలో నిర్ణ యించారు. రూ.3 లక్షల నష్ట పరిహారంతో పాటు దహన సంస్కా రాలకు రూ.10 వేలు అందించాలని సమావేశంలో చర్చించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అనుమతులు తీసుకుంటామని మంత్రి సవిత తెలి పారు. ఎంజేపీ కళాశాలల్లో చదివే బీసీ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, షూస్ అంద జేయాలని సమావేశంలో నిర్ణ యించారు. కళాశాల, పాఠశాల విద్యార్థులకు నైట్ డ్రెస్ లు కూడా అందజేయనున్నారు. స్పోర్ట్స్ కిట్లు కూడా ఇవ్వడానికి గల సాధ్యా సాధ్యాలపై చర్చించారు.

బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల చదువు కోసం వ్యక్తిగతంగా ఆర్థికభారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా మంత్రి సవిత అన్నారు.

2014- 19 మధ్య ఏర్పాటు చేసిన 65 ఎంజేపీ విద్యా సంస్థల్లో గెస్ట్ పోస్టుల భర్తీకి బోర్డు సమావేశం నిర్ణయించింది.

## తెలుగమ్మాయి జాహ్నవికి అంతరిక్షయాన అవకాశం



**విజయవాడ. జూన్24, ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు అమ్మాయి దంగేటి జాహ్నవి అంతరిక్షంలోకి అడుగుపెట్టే అద్భుతమైన అవ కాశాన్ని దక్కించుకున్నారు. ఎలక్ట్రా నిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీ రింగ్‌లో జాహ్నవి గ్రాడ్యుయేట్ నాసా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌ను విజయ వంతంగా పూర్తి చేసింది. ఈ క్రమం లోనే అమెరికాకు చెందిన ప్రైవేటు అంతరిక్ష పరిశోధన సంస్థ టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ 2029లో చేపట్టనున్న టైటాన్ స్పేస్ మిషన్ కోసం వ్యోమ గామి అభ్యర్థిగా జాహ్నవి ఎంపిక య్యారు. ఈ ఘనత సాధించిన మొదటి భారతీయురాలుగా జహ్నవి నిలిచారు. దంగేటి జాహ్నవి(23) స్వస్థ లం ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు. జహ్నవి తల్లిదండ్రులు శ్రీనివాస్, పద్మశ్రీలు కువైట్‌లో ఉద్యో గం చేస్తున్నారు. తల్లిదండ్రులు విదే శాల్లో ఉద్యోగం చేస్తున్నప్పటికీ జాహ్నవి పాలకొల్లులో అమ్మమ్మ దగ్గరే పెరిగారు. పాలకొల్లులోనే ఇంటర్మీడి యట్ విద్యను పూర్తి చేశారు. అనం తరం పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యను పూర్తి చేసుకున్నారు. అయితే జహ్నవికి అంతరిక్షయానం పట్ల ఆసక్తి ఉంది. సైన్సు, టెక్నాలజీ, ఇంజినీ రింగ్, మాథమేటిక్స్ విద్యపై చైతన్యాన్ని కలిగించే కార్యక్రమాల్లో జహ్నవి యాక్టివ్‌గా పాల్గొన్నారు. ఇస్రో విద్యా కార్యక్రమాలలో కూడా జహ్నవి ప్రసం గాలు ఇచ్చారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలు సహా ప్రముఖ సంస్థలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగాలు చేశారు. అంతర్జాతీయ ఖగోళ శోధన సహకారానికి జహ్నవి చేసిన కృషి... పనోరమిక్ సర్వే టెలిస్కోప్ రాపిడ్ రెస్పాన్స్ సిస్టమ్ నుంచి వచ్చిన డేటా ఆధారంగా తాత్కాలిక ఉల్క ఆవిష్కరణకు దారి తీసింది. ఆమె అతి పిన్న వయస్కు రాలైన విదేశీ అనలాగ్ వ్యోమగామిగా నిలవడమే కాకుండా...

స్పేస్ ఐస్లాండ్ జియోలజీ ట్రైనింగ్‌కు ఎంపికైన మొదటి భారతీయురాలు కూడా నిలిచారు. అలాగే, జాహ్నవి... నాసా స్పేస్ యాప్స్ ఛాలెంజ్‌లో పీపుల్స్ ఛాయిస్ అవార్డు, ఇస్రో వరల్డ్ స్పేస్ వీక్ యంగ్ అచీవర్ అవార్డుతో సహా అనేక ప్రశంసలను అందు కున్నారు.

## తిరుమల సమాచారం

## జులైలో శ్రీవారికి రెండు గరుడసేవలు

### -10న గురుపౌర్ణమి, 29న గరుడపంచమి



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో మలయప్పస్వామికి గరుడసేవ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కొన్నేళ్ళక్రిందట వరకు ఏడాదిలో తొమ్మిదిరోజులు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల రోజుమాత్రం గరుడసేవ నిర్వహించేవారు. ఆ తరువాత భక్తుల నుండి వస్తున్న విశేష స్పందనతో ప్రతినెలా పౌర్ణమిన గరుడసేవ జరుగుతుంది. ఈ నేపథ్యంలో జులైలో రెండు దఫాలు తిరుమలలో గరుడవాహనసేవ కన్నులపండువగా జరగనున్నాయి. 10వతేదీ గురుపౌర్ణమి సందర్భంగా గరుడసేవ,ఆ తరువాత 29వతేదీ గరుడపంచమిరోజు గరుడసేవ జరగడం ఆనవాయితీ. ఆయా రోజుల్లో రాత్రి 7గంటలకు మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. 108 వైష్ణవ దివ్యదేశాలలో గరుడవాహనసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది.

## జులై 16న ఆణివార ఆస్థానం

### -15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం జులై 16వతేదీ బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆలయం లోపల ఈ వేడుక జరిపిస్తారు. ఈ సందర్భంగా 15వతేదీ మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞులా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేయనున్నారు. ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రం చేయ నున్నారు. అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు, కాగా జులై 16వతేదీ ఆలయంలో ఆణివార ఆస్థానం జరగనుంది. గతంలో వార్షిక లెక్కలు చూసేరోజుగా పరిగణించేవారు. ఈ ఉత్సవాన విశేష కార్యక్రమాలు ఉంటాయి.

## ఆర్చరీ క్రీడాకారులకు శాప్ చైర్మన్ అభినందన



ఇండివిజ్యువల్, మిక్స్‌డ్, టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్స్ సాధించిన ఆర్చరీ క్రీడాకారిణి బి.షణ్ముఖి నాగసాయి

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్త ప్రతినిధి:** విలు క్రీడలో అద్భుతాలు చేయగల ఆటగాళ్ళు ఏపీలో ఎక్కువగా ఉన్నారని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు.వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం శాప్ ద్వారా అండగా ఉంటుందన్నారు.వారికి క్రీడా శిక్షణలో సహకారం అందిస్తుందన్నారు.ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ సింగపూర్ లో జరిగిన ఆర్చరీ ఏషియా కప్ లెగ్ 2 పోటీల్లో కాంపౌండ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారుడు టి.గణేష్ మణిరత్నం, అలాగే ఇండివిద్యువల్, మిక్సిడ్, టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడ ల్స్ సాధించిన క్రీడాకారిణి బి.షణ్ముఖి నాగసాయి విజ యవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడుని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్చరీలో వారు సాధించిన పతకాలు, విజయాలు గురించి వివరించారు. సంద ర్భంగా శాప్ చైర్మన్ అభినందించడంతోపాటు భవిష్య త్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర, దేశ ఖ్యాతిని విస్తృతం చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వోల్గా ఆర్చరీ అకాడమీ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ కోచ్ చిరంజీవి, పాల్గొన్నారు.

## అమరావతి అభివృద్ధి విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వండి : సిఆర్డీఎ

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అభివృద్ధి విషయంలో ప్రజల నుంచి సీఆర్డీఏ సలహాలు, సూచనలు కోరింది. ఏపీ సీఆర్డీఏ విజన్ 2047 పేరుతో ఆన్‌లైన్‌లో ప్రశ్నావళి రూపొందించింది సీఆర్డీఏ. విజన్‌లో అమరావతి ప్రాంత ప్రజలు భాగస్వామ్యులై తమ ఆలోచనలు, సూచనలు ప్రాధాన్యతలు, అభిప్రాయాలు చెప్పాలని విజ్ఞప్తి చేసింది. 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దేశంలోనే అతి పెద్ద ప్రణాళిక ప్రాంతంగా అమరావతి ఉందని సీఆర్డీఏ వెల్లడించింది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాల పరిధిలో విస్తరించినట్లు తెలిపింది. మంగళగిరి, తాడేపల్లిపట్టణాలతో పాటు 900 గ్రామాలున్న ప్రాంతమని, సీఆర్డీఏ విజన్ 2047పై పలు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా సీఆర్డీఏ అభ్యర్థించింది. అమరావతి రాజధాని నిర్మాణాన్ని సీఆర్డీఏ ద్వారా నోడెల్ ఏజెన్సీగా నిర్మిస్తోంది. నిర్మాణంలో జాగ్రత్తలు, ఇతర అంశాలకు సలహాలు కోరింది.

## తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### - తెలంగాణ మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాలు పరిపాలన సౌలభ్యం కోసం విడిపోయినా ప్రజలందరూ కలసిమెలసి సోదరభావంతో మెలగాలని, సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని కోరు కున్నట్లు తెలంగాణా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణా నుండి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు టిటిడి సౌకర్యాలు మెరుగుపరిచిందని, అన్ని విధాలా దర్శనాలు చేయిస్తుండటం సంతోషకరమని అన్నారు. వేంకటేశ్వరస్వామి కృప, దయ ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్న గుత్తా విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ధ్వజస్తంభానికి మొక్కి అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు.

ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బిఎస్సీ కంప్యూటర్స్ విద్యార్థులకు క్వాంటం టెక్నాలజీ తప్పనిసరి

### - ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి సాధారణ డిగ్రీ విద్యార్థులు సైతం మైనర్ సబ్జెక్టులుగా క్వాంటం టెక్నాలజీ,కృత్రిమ మేధ(ఏఐ) చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నందున...అందుకవరసమమైన నిపుణులను సిద్ధం చేసేందుకు ఇంజనీరింగ్‌లో మైనర్ డిగ్రీగా,సాధారణ డిగ్రీలో మైనర్ సబ్జెక్టుగా క్వాంటం టెక్నాలజీని తీసుకొచ్చింది. సిలబస్ రూపకల్పనకు ప్రత్యేకంగా కమిటీని సైతం ఏర్పాటు చేసింది. ఈ ప్రక్రియ తుది దశకు చేరింది. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు క్వాంటం టెక్నాలజీని తప్పనిసరి చేసింది. వీరు మైనర్ సబ్జెక్టుగా దాన్ని తప్పనిసరిగా చదవాలి. ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ,భౌతికశాస్త్రం చదివిన వారు మైనర్ సబ్జెక్టులుగా క్వాంటం టెక్నాలజీ,ఏఐని ఎంపిక చేసుకోవచ్చు. వీటిని చదివినందుకు 16 క్రెడిట్లు ఇస్తారు. డబుల్ మేజర్ విధానం అమలు చేస్తే ఈ క్రెడిట్లు ఉంటాయి. ఇతర బీఎస్సీ కోర్సులు చదివే వారికి క్వాంటం టెక్నాలజీ,ఏఐలు ఐచ్ఛికంగానే ఉంటాయి. ఇంటర్మీడియట్‌లో గణితం,భౌతిక శాస్త్రం చదవని వారికి క్వాంటం, ఏఐ మైనర్ సబ్జెక్టులను ఎంపిక చేసుకునే అవకాశం లేదు. నైపుణ్యా భివృద్ధి కోర్సుల క్రింద ఏఐని అందుబాటులోకి తీసుకువచ్చారు.

## హాస్టల్‌లో అల్పాహారం తిన్న విద్యార్థులకు అస్వస్థత



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

**శ్రీకాళహస్తి,జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని బిసి హాస్టల్‌లో మంగళవారం ఉదయం పాఠశాలలకు వెళ్లటానికి అల్పా హారం తీసుకున్న విద్యార్థులకు హఠాత్తుగా వాంతులు,కడుపు నొప్పి చోటు చేసుకుంది. వీరిలో 16 మంది ఆసుపత్రి పాలయ్యారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజు లాగే మంగళవారం ఉద యం బిసి హాస్టల్‌లోని 60 మంది విద్యా ర్థులు, వార్డెన్ సిబ్బంది ఇక్కడే తయారు చేసిన ఇడ్లి సాంబార్ తిన్నారు. అల్పాహారం తీసుకొని పాఠశాలకు సిద్ధం అయ్యేలోపల అస్వస్థతకు గురయ్యారు. అయితే కొందరు వాంతులు చేసుకోగా మరి కొందరు కడుపు నొప్పితో తల్లడిల్లారు. విషయం తెలుసుకున్న విద్యా ర్థులను వెంటనే హాస్టల్‌లో ఉన్న ప్రాథమిక చికిత్సగా గుళికలు అందించారు. అయి తే ప్రయోజనం లేకపో వటంతో వారిని వెంటనే ముందు జాగ్రత్తగా శ్రీకాళహస్తిలోని ప్రభుత్వా సుపత్రికి తరలించి చికిత్స అందించారు.వారిలో నలుగురి పరిస్థితి కొంత ఆందోళన కరంగా ఉందని తెలిసింది. సంఘటన తెలిసిన వెంటనే జిల్లా బిసి అధికారి భరత్‌కుమార్‌రెడ్డి హాస్టల్‌కు చేరుకొని వార్డెన్ పల్లా వెంకటేశ్వర్లును విచారించారు. జిల్లా అధికారికి వార్డెన్ వివరణ ఇస్తూ హాస్టల్‌లో శని,మంగళవారాల్లో ఇడ్లి సాంబార్‌మెనుగా అందిస్తున్నారని వివరణ ఇచ్చారు. హాస్టల్‌లో ఉన్న 60 మంది విద్యార్థులతో పాటు, వార్డెన్ తానుకూడా అదే అల్పాహారాన్ని తీసుకున్నా మని వివరణ ఇచ్చారు. కానీ 16 మందికి మాత్రమే అస్వస్థతకు గురయ్యారని వివరణ ఇచ్చారు.మరి ఎందుకు ఇలా జరిగిందో తమను అర్థం కావటం లేదని జిల్లా అధికా రులకు వివరణ ఇచ్చారు. శ్రీకాళహస్తిలోని పానగల్‌లో బిసి హాస్టల్‌లో సకల సదు పాయాలు కల్పిస్తూ ఇటీవల ప్రారంభించారు. హాస్టల్‌ను అందంగా తీర్చి దిద్దారు. ప్రశాంత ఆహ్లాద వాతావరణాన్ని కల్పించారు. శ్రీకాళహస్తిలోని సాంఘీక సంక్షేమ హాస్టళ్ళపై ప్రత్యేక చొరవ చూపారు. గతంలో సాంఘీక సంక్షేమ హాస్టళ్ళలో పిల్లను వదలటానికి ఇష్టపడని తల్లిదండ్రులు ఈ ఏడాది ముందుకు వచ్చారు. మంగళవారం బిసి హాస్టల్‌లో చోటు చేసుకున్న సంఘటనతో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి జిల్లా ఉన్నతా ధికారులతో సమీక్షించారు. సంఘట నకు సంబంధించి సమగ్ర నివేదికను అందించాలని కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు సంబంధించి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి జిల్లా బి.సి అధికారి భరత్‌కుమార్‌రెడ్డి, శ్రీకాళహస్తి డివిజన్ అధికారి మునీంద్రయ్యతో కలసి పరిశీలించారు.

డాక్టర్లతో చర్చించారు. డాక్టర్లు 'ఏదో ఫుడ్ పాయిజన్ అయ్యిందని ప్రమాదమేమి లేదని' వివరణ ఇచ్చారు.ఈ సంఘటన తెలిసిన వెంటనే హాస్టల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు పరుగులు తీసారు.

## నూతన చిత్రాల ప్రాజెక్టులకు శ్రీవారి ఆశీస్సులుండాలి

### - స్వామి దర్శనంతో ఆధ్యాత్మిక ప్రశాంతత, ఆనందం:చిత్ర నిర్మాత లోహిత్



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తన రాబోయే నూతన చిత్రాల ప్రాజెక్ట్‌లు విజయవంతంగా చేపట్టేలా అవసరమైన ఆశీస్సులు వేంకటేశ్వరస్వామి అందజేయాలని వేడుకున్నట్లు సినీనిర్మాత, కెవిఎన్ ప్రొడక్షన్స్ అధినేత ఎన్‌కె లోహిత్ తెలిపారు. తిరుమల యాత్ర, స్వామివారి దర్శనం తన జీవితంలో మరపురాని క్షణంగా నిలిచిపోతుందని భాగోద్వేగంతో విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తనకు అపార ఆద్యాత్మిక ప్రశాంతత, ఆనందాన్ని కలిగించిందని లోహిత్ తెలిపారు. ప్రస్తుతం దళపతి, జననాయగన్ చిత్రాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు.ఈ సినిమాలపై అభిమానుల్లో ఎన్నో భారీ అంచనాలు నెలకొన్నాయన్నారు. తన సినీప్రస్థానంలో శ్రీవారి కృపతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ దర్శనం ఆధ్యాత్మిక, వ్యక్తిగతంగా ఎంతో అనుభవంగా మిగిలి పోయిందని అన్నారు. మంగళవారం ఉదయం ఆయన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయఅధికారులు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అలిపిరి తనిఖీ కేంద్రంలో లైన్లు పెంపు!

### అదనంగా మరో మూడులేన్లు - క్రాస్‌ఓవర్లు నివారణకు చర్యలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు సరాసరి 10వేలవరకు యాత్రికుల వాహనాలు...6వేలకుపైగా ట్యాక్సీలు, స్థానికుల వాహనాలు, కొండపై వ్యాపారుల వాహనాలు ఇలా 20వేలవరకు తిరుమలకు చేరుతున్నాయి. ఇవిగాక భక్తులను సులభంగా తిరుమలకు చేరవేసేందుకు 450వరకు ఆర్టీసి బస్సులు ,వెయ్యివరకు ద్విచక్రవాహనాలు రోజువారీగా తిరుమలకు అలిపిరి తనిఖీ కేంద్రం నుండి దాటుకుని రావలసి ఉంది. ఈ వాహనాలను తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బంది నిశితంగా లగేజీలను, వాహనాలను తనిఖీ చేసిన తరువాత తిరుమలకు అనుమతిస్తారు. ప్రస్తుతం సప్తగిరి తనిఖీ కేంద్రంలో 12 లేన్లువరకు వాహనాలకు నిర్వహిస్తుండగా ఇందులో మొదటి లేన్ పూర్తిగా అత్యవసర విభాగానికి చెందిన వాహనాల రాకపోకలు, తనిఖీ కేంద్రంలో విధులు నిర్వహించే విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, సెక్యూరిటీ, టిటిడి సెక్యూరిటీ సిబ్బంది సులభంగా వచ్చేందుకు ఉంది. ఆ తరువాత పక్కనే మొదటి లేన్ విఐపిల వాహనాలను అనుమతినిస్తారు. ఆ తరువాత యాత్రికుల వాహనాలకు వరుసగా 8లేన్లు కేటాయించారు. 9,10లేన్లు ద్విచక్రవాహనాల కోసమే నిర్వహిస్తున్నారు. 11,12లేన్లలో ఆర్టీసి బస్సులు, టిటిడికి చెందిన లగేజీ వాహనాలు, తిరుమలకు వస్తువులు తరలించే, ఆహారపదార్థాలు తరలించే అనుమతిపొందిన వాహనాలు తనిఖీ చేసి పంపుతారు. యాత్రికుల సంఖ్యతో బాటు వాహనాలు కూడా పెరగడంతో వేకువజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు నిరంతరాయంగా చేపట్టే తనిఖీలు రద్దీసమయంలో మరింత ఆలస్యమై కిలోమీటర్లువరకు వాహనాలు మొదటిఆర్చివరకు బారులు తీరుతున్నాయి. దీనివల్ల యాత్రికులు దర్శనానికి చేరుకునే సమయం కూడా ఆలస్యమవుతోంది. ఈ విషయాలను టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ పరిస్థితిని అధ్యయనం చేశారు.



ప్రభుత్వ సలహాదారు డా.నోరి దత్తాత్రేయ వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు క్యాన్సర్ పరిస్థితులు వివరిస్తున్న దృశ్యం

## రాష్ట్రంలో కేన్సర్ అనుమానితుల్లో 8.55శాతం మందికి రోగనిర్ధారణ

### మరో 4శాతం మందికి కేన్సర్ ముందస్తు దశ

### కేన్సర్ నివారణ, చికిత్సలపై ఆరోగ్య మంత్రి, ఉన్నతాధికారులతో డా.నోరి దత్తాత్రేయ విస్తృత చర్చలు

**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కేన్సర్ వ్యాధి అనుమానితుల్లో 8.55% మందికి ఈ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. మరో 3.88 మంది కేన్సర్ ముందస్తు దశలో ఉన్నారు. గత నవంబర్ నుంచి నేటి వరకు వైద్యారోగ్యశాఖ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కేన్సర్ సర్వేలో ఈ ఫలితాలు వెల్లడయినాయి. క్షేత్రస్థాయి సిబ్బంది కేన్సర్ అనుమానితులుగా గుర్తించిన 1367 మందిక నిర్ధారణ పరీక్షలు చేయగా 170 మందికి వివిధ స్థాయిల్లో ఈ వ్యాధి సోకినట్లు వెల్లడయింది.వీరిలో 117 మందికి కేన్సర్ ప్రాణాంతక దశలో ఉండగా మరో 53 మందికి ఈ స్థాయికి ముందు దశలో ఉన్నట్లు సర్వేలో వెల్లడయింది. రాష్ట్రంలో కేన్సర్ నివారణ చికిత్సలకు సంబంధించి వివిధ అంశాలపై అంతర్జాతీయ కేన్సర్ నిపుణులకు రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు డా.నోరి దత్తాత్రేయ రెండు గంటలపాటు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. కేన్సర్ వ్యాధినివారణ ప్రాధాన్యత దృష్ట్యా రాష్ట్రంలో ఈ వ్యాధికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త సర్వేను డా.దత్తాత్రేయ అభినందించారు. సర్వే జరిగిన తీరును, వెల్లడయిన ఫలితాలను ఆయన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు ఇతర ఉన్నతాధికారులతో వివరంగా చర్చించారు. సర్వేలో వెల్లడయిని ఫలితాలు కేన్సర్ వ్యాప్తికి సంబంధించి దేశ ప్రమాణాల కంటే తక్కువగా ఉన్నాయని వీటిని మరోసారి సరిచూసుకోవాలని ఆయన సూచించారు. కేన్సర్ వ్యాధిముందుగానే గుర్తించి తగు సమయంలో చికిత్సను అందిస్తే ఈ వ్యాధి అరికట్టవచ్చున్న విషయం ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు.

## ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలి

### - మఠాల నిర్వాహకులకు పోలీసుల ఆదేశాలు



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు వస్తున్న యాత్రికుల సంఖ్య పెరగడంతో వాహనాలు కూడా అదేస్థాయిలో చేరుకుంటున్నాయి. భక్తులు చాలావరకు తమకు అద్దె గదులు దొరకని పక్షంలో తిరుమలలోని అనేక మఠాలపై ఆధారపడుతున్నారు. ఇలా 30వరకు ఉన్న మఠాలలో బసచేస్తున్న భక్తుల సంఖ్య కూడా పెరిగింది. గదులు తీసుకున్న భక్తులు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తుండటంతో ఆ మార్గాల్లో వెళ్ళే యాత్రికులు అసౌకర్యానికి గురవుతున్నారు. దీంతో తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్ ఆదేశాలతో ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్,క్రైమ్ సిఐ శేషాద్రి మంగళవారం తిరుమలలో మఠాల నిర్వాహకులు, మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. మఠాలు,సత్రాల వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డును ఏర్పాటుచేసుకోవాలని, వాహనాల ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నియంత్రించాలని, క్రమబద్దీకరించుకోవాలని సూచించారు. వారంరోజుల్లో ఈ మార్పులు రావాలని తెలిపారు. దీనికి మఠాల నిర్వాహకులు సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా తిరుమలలో ఆలయం సమీపంలో, పరిసరాల్లో ఉన్న మఠాలు వద్ద వాహనాలు రోడ్లపైనే పార్కింగ్ జరుగుతోందని, దీన్ని వాహనాలను క్రమబద్దీకరించి యాత్రికులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధతపై సామర్థ్యశిక్షణ



అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధతపై సామర్థ్య శిక్షణలో విపత్తుల సంస్థ అధికారి

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని మంగళగిరి ఎయిమ్స్ డాక్టర్లు ఇవాళ సందర్శించారు. కేంద్ర ఆరోగ్య. కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిజాస్టర్ మేనేజ్మెంట్ సెల్ దేశవ్యాప్తంగా ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధత"పై సామర్థ్య శిక్షణ పెంపుదల్లో భాగంగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌లో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, ఛత్తీస్‌గఢ్ కు చెందిన మూప్పై మంది డాక్టర్లు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విపత్తుల ముందు, ఆ తరువాత అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్స్, డాక్టర్లు విపత్తుల ప్రమాద తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలను విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట్ దీపక్ తెలియజేశారు. మంగళగిరి ఎయిమ్స్ లోని నిర్మాణాత్మక పరికరాలు, స్పెషలైజ్డ్ డాక్టర్లు, బెడ్లు, మెడిసిన్, టెస్టింగ్ పరికరాలు, బ్లెడ్ బ్యాంకు వంటి ఇతర వివరాలను అందజేయాలని తద్వారా భారీ ప్రమాదాలు, విపత్తులు, కోవిడ్19 వంటివి సంభవించినపుడు వెంటనే స్పందించి ప్రాణ నష్టాన్ని తగ్గించగలమన్నారు. ఇందులో విపత్తు నిర్వహణకు సంబంధించి హాస్పిటల్ ప్రణాళిక, హాస్పిటల్స్ ముందస్తు సంరక్షణ చర్యలు, అగ్నిప్రమా దాలు, ఇతర విపత్తుల సంసిద్ధత వివరించారు.

వార్త

పేరు ప్రతిష్ఠలు ఒకే చోట కూచుంటే,
చెడ్డపేరు ప్రపంచమంతా పరుగు తీస్తుంది.

-హరివంశరాయ్ బచన్

# యుద్ధ కాలమేఘం ఎటు వైపో!

ఏమయితేనేం, అనూహ్యంగా వాళ్లిద్దరి మధ్య సంధి కుదిరింది. ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధానికి తాత్కాలిక ముగింపు పలికి కాల్పుల విరమణ ఒప్పందం జరగడం ప్రపంచానికే ఎంతో మంచి రోజులు వచ్చినట్లు లెక్క. ఒప్పందం ఏ స్థాయిలో జరిగినా, ఎందుకు జరిగినా ఏపాటి జరిగినా శుభకరమైన పరిణామమే! ఇరాన్ అణ్వస్త్ర తయారీ ఆపకపోతే ఖోమేనీ అంత తప్పదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తొలుత ప్రకటించినప్పటి నుంచి ఇజ్రాయెల్ ఎంతోదూకుడు ప్రదర్శించింది. ఇరాన్ కూడా అమెరికా అనుచిత ఆకాంక్షలకు తామెంత మాత్రం తొంగేదిలేదని భీష్మించుకు కూర్చుంది. యుద్ధం ఎవరు మొదలెట్టినా అంతిమ విజయం తమదే నని నమ్మకంతో ముందుకు సాగింది. ఇరాన్ అణుకేంద్రాలు నంతాజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలపై అమెరికన్ వైమానిక దాడుల తర్వాత తాము లక్ష్యాలకు చేరువలో ఉన్నామని ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు ఎంతో గొప్పగా ప్రకటిస్తే, 'ఇజ్రాయెల్ పెద్ద తప్పుచేసింది. శిక్షిస్తున్నాం' అని ఇరాన్ సుప్రీం అయతొల్లా అలీ ఖమేనీ స్పందించారు ఈలోగా కొండమాళిగలో ఉండి అత్యంత దుర్భేద్యమైన ఫోర్డో భస్మీపటలమయ్యాక కూడా ఎంతో ఆవేశంతో ఇజ్రాయెల్ 'చచ్చేదాకా చావకొట్టాలి' అన్న రీతిలో అవే అణ్వాయుధ కేంద్రాలపై తమ వంతుగా క్షిపణి మరోసారి దాడులు చేసి ప్రతీకారం సంపూర్ణమైనట్లు సంతోషించిన వేళ.. ఖోమేనీ ప్రకటనకు కొనసాగింపుగా మరో వైపరీత్యానికి దారితీస్తుందని ప్రపంచమంతా భావించింది. అగ్రరాజ్య దురాక్రమణ 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్'కుప్రతిస్పందనగా ఇరాన్ పర్షియాగల్ఫ్‌లోని అమెరికా వైమానిక స్థావరాలపై 'బె షారత్ ఫతాహ్'ను ప్రారంభించింది. ఇవన్నీ చూశాక ఇరాన్ విజృంభించగల ఏకైక మార్గం గురించే ప్రపంచమంతా చర్చించుకుంటున్నారు. 'అదే జరిగితే' అనే చర్చమొదలైంది. ప్రధానంగా భారతీయులు ఎంతో గాభారపడ్డారు. ఎవరనుకన్న లక్ష్యాలు వాళ్లు చేరుకోవడంలో ఈపాటికే వారి యుద్ధకాంక్షకు తెరబడినట్లే భావించాలి. ఇరాన్ పరిస్థితి కాస్త ఇటుఅటుగా దెబ్బతిన్న పాము అనే అనుకోవాలి. ఇరాన్ ఆగ్రహించి జలసంధి మూసేస్తే ..భారత్ రకరకాల చమురు, చమురు ఉత్పత్తుల కోసం ఇతర చమురు దేశాలను దేబిరించాల్సి ఉందే. అదేమీ అనుకున్నంత సులభం కాకపోవచ్చు. బాగా మూల్యం చెల్లించుకోవాలి. చమురు వినియోగదారులకు మోయలేనంత భారం పడనుంది. నిజానికి తాజా పరిస్థితుల్లో ఇరాన్‌కు హార్మోజ్ జలసంధి మార్గాన్ని మూసివేయడం ఒక్కటే గత్యంతరం. అందరూ అనుకున్నట్లు రష్యా, చైనా దేశాలు నేరుగా ఇరాన్ తరఫున పోరాడేందుకు ముందుకురాలేని పరిస్థితి. ఇజ్రాయేల్‌లో అత్యధికులు రష్యన్‌లు ఉన్నందునే తాము తటస్థంగా ఉంటున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ ప్రకటించారు. ఈ సమయంలో ఇరాన్‌కు ఒకటేదారి కనపడుతోంది. అదేమిటంటే హర్మూజ్ జలసంధి చమురు ఉత్పత్తులకుఅత్యంత కీలక సముద్ర రవాణా మార్గం. భారత్ ఇరాన్ వంటి దేశాల నుంచి నిత్యం 5.5మిలియన్ బ్యారెళ్ల ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. అందులో హర్మూజ్ జలమార్గం గుండా దాదాపు 2మిలియన్ బ్యారెళ్ల ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. ఈ జలమార్గం మూసివేసేందుకు ఇరాన్ పార్లమెంటు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇదే జరిగితే ఇరాక్, జోర్డాన్, లెబనాన్, సిరియా, యెమెన్, సహా పశ్చిమాసియా దేశాలతో భారత్ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళనవ్యక్తమౌతున్నతరుణం. సౌదీ, ఇరాక్, యూఏఇ, ఖతార్, ఇరాన్, కువైట్, బహ్రెయిన్ దేశాలు ఈ మార్గం ద్వారా ముడిచమురును ఎగుమతి చేస్తుంటారు. ఈజలసంధి 33కి.మీ ఉంటుంది. దాదాపు రోజూ సగటునా బారెళ్ల చమురును 29కోట్ల క్యూబిక్ మీటర్ల ఎల్ఎన్‌జి ద్రవరూపం సహజవాయువును రవాణా చేస్తుంటారు. ప్రపంచ ఆయిల్ సరఫరాల్లో 20శాతంఇక్కడి నుంచే రవాణా జరుగుతుంది. ఒకపక్క ఇరాన్ అణు నిరాయుధీకరణ తాత్కాలికంగా అమెరికా అపగలిగినా అదంతా విఫలయత్నమే. నిజానికి ఈ దాడులు తర్వాత కూడా ఇరాన్ ఆటమిక్ ఎనర్జీ ఆర్గనైజేషన్ తమ అణు కార్యక్రమం ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆగదని స్పష్టం చేసింది. పైగా ఇరాన్‌కు అణ్వస్త్రాలు సమకూర్చేందుకు చాలా దేశాలు సిద్ధంగా ఉన్నాయని ఒక సందర్భంలో రష్యా మాజీ అధ్యక్షుడు, సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ దిమిత్రిమెద్వదేవ్ చెప్పడాన్ని చూస్తే ఇకపై ఇరాన్‌కు వ్యూహాత్మక సహాయం కొన్ని మిత్ర దేశాల నుంచి లభించేటట్లుగానే ఉంది. అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా ట్రంప్ ఇరాన్‌పైదాడికి దిగడం దుస్సాహసమే నని, ఇది అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన కిందికే వస్తుందని ఇరాన్ ఆరోపిస్తోంది. హార్మోజ్ జలసంధి మూసివేయడానికి ఒక అడుగు దగ్గరలోనే ఉంది. సుప్రీం నేషనల్ సెక్యూరిటీ తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ జలసంధి నుండి రవాణా అయ్యే 84 శాతం చమురు, 83 శాతం ఎల్ఎన్‌జి ఆసియా మార్కెట్లకే వెళ్తుందని అమెరికాఇంధన సమాచార సంస్థ పేర్కొంది. ఇందులోనూ 69 శాతం చమురు భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా దేశాలకు వెళ్తుంది. ఇరాన్ ఏమాత్రం ముందడుగు వేసినా ఆయా దేశాలు చమురు కోసం గిలగిలలాడతాయి. ప్రపంచానికి చమురు సంక్షోభంవచ్చే అవకాశం ఉందని తెలిసినాట్రంప్ దూకుడు ప్రదర్శించి ఇరాన్‌ను తీవ్రంగారెచ్చగొట్టారు. పైగా 'ఇరాన్ హార్మోజ్ జలసంధిని మూయకుండా చూడాల్సిన బాధ్యత రష్యాదేనని ప్రవచించారు. అలా పేర్కొంటూ చేతులెత్తేసారు. చివరకు ఎవరిపుణ్యమోకానీ యుద్ధకాల మేఘాల పయనానికి తాత్కాలికంగానైనా విరామం దొరకడం ప్రపంచ దేశాల అదృష్టమే మరి.

# తాజా పరిణామాలతో ఒడిదుడుకుల్లో ఆర్థిక వ్యవస్థ!

*భారత దేశం ఆర్థికంగా బలోపేతమోతున్నట్టు కనిపించినా, తలసరి ఆదాయం ఇప్పుడున్న స్థాయిని దాటి రెట్టింపు కాగలిగితేనే దేశం వాస్తవంగా అభివృద్ధి చెందినట్టుగా పరిగణించాలి. పేదరికాన్ని రూపుమాపలేని ఆర్థికగణాంకాల పెరుగుదల వలన ప్రయోజనం శూన్యం. కొంతమంది వ్యక్తులు ఆర్థికంగా బలపడినంత మాత్రాన అది అభివృద్ధికాబోదు. భారత్ ప్రపంచంలోని ధనిక దేశాల ఆర్థిక తీరుతెన్నులను సమీక్షించుకుని, ప్రజల కొనుగోలు శక్తినిపెంచి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రయత్నించాలి. ప్రజలపై భారం పడకుండా, దేశాభివృద్ధికి తోడ్పడే ఆర్థికవిధానాలపై దృష్టిపెట్టాలి. ప్రపంచంలో జరిగే యుద్ధాలవలన భారతదేశానికి నష్టం జరిగే అవకాశం ఉన్నందున దేశాలతో శాంతి సంభాషణలు జరపడానికి చొరవతీసుకోవాలి.*



సుంకవల్లి సత్తిరాజు

ప్రస్తుతం యుద్ధాలు జరిగే దేశాలన్నింటితోను భారత్‌కు సన్నిహిత సాంకేతిక, రక్షణ, వాణిజ్య ద్వైపాక్షిక సంబంధాలున్నాయి. ఈ యుద్ధాల వలన భారత ఆర్థికవ్యవస్థ ఒడిదుడుకులకు లోనయ్యే అవకాశముంది. ఈ పరిణామాల నుంచి భారత్ బయటపడి, ఆర్థికంగా బలపడే అవకాశాలను పరిశీలించాలి. ఇటీవల జి7దేశాల శిఖరాగ్ర సమావేశం కెనడాలోని కననాస్కిస్‌లో జరిగింది. అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యు.కె.లు జి7 సభ్యదేశాలు. బలమైన ఆర్థిక వ్యవస్థలు గల దేశాలు జి7లో సభ్య దేశాలుగా కొనసాగుతున్నాయి. ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థలు గల దేశాల్లో 4వ స్థానం సాధించిన భారత్ జి7 శిఖరాగ్ర సదస్సుకు కేవలం అతిథి దేశంగా మాత్రమే ఆహ్వానింపబడింది. ప్రపంచంలోని పలు సమస్యలతో పాటు ఆర్థికపరమైన విషయాలను చర్చించడం జి7 దేశాలఎజెండా. అయితే ప్రస్తుతం ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం తారా స్థాయికి చేరుకోవడంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ సదస్సు నుండి అర్థాంతరంగా నిష్క్రమించడం వలన జి7 దేశాల అత్యున్నత స్థాయి సమావేశంకీలక నిర్ణయాలు తీసుకోకుండానే ముగిసిందని చెప్పక తప్పదు. బలమైన ఆర్థిక వ్యవస్థగా ఇతర దేశాలతో పోటీపడడానికి సిద్ధపడుతున్న భారత్‌కు ఇటీవల జరుగుతున్న పరిణామాలు నిరాశను కలిగిస్తున్నాయి. మోడీ హాజరైన జి7 దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత్ ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి ఉపకరించడం స్వాగతించదగ్గ పరిణామమే. ఇక నుంచి జరిగే ఏ ప్రపంచ సదస్సులోనైనా అన్నిదేశాలతో వ్యాపార సంబంధాలను నెలకొల్పడానికి భారత్ ప్రయత్నించాలి. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రపంచ దేశాలతో సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవాలి. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉండేవి. స్వాతంత్ర్యానంతరం కూడా భారతదేశం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నది. గతంలో కంటే భారతదేశ జి.డి.పి పెరిగింది. తలసరి ఆదాయం కూడా పెరిగింది. భారతదేశం ప్రపంచంలో బలమైన ఆర్థికవ్యవస్థల్లో ఒకటిగా పరివర్తన చెందింది. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐ.ఎమ్.ఎఫ్) భార తదేశం 4.187 ట్రిలియన్ డాలర్లతో జపాన్‌ను అధిగమించి, ప్రపంచంలో నాల్గవ ఆర్థిక వ్యవస్థగామారి, గణనీయమైన ఆర్థిక ప్రగతిని సాధించినట్టు పేర్కొనడం విశేషం. అమెరికా 30.5 ట్రిలియన్ డాలర్లతో, చైనా 19.23 ట్రిలి యన్ డాలర్లతో జర్మనీ 4.74 ట్రిలియన్ డాలర్లతో మొదటి మూడు స్థానాల్లో నిలబడి ప్రపంచంలో ఆర్థికంగా అగ్రగామి దేశాలుగా కొనసాగుతున్నాయి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రగతిసాధించి, ఎగుమతులను పెంచి, భారతదేశం ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారింది. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించ డం శుభ పరిణామం. అయితే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడం వలన భారత్ ఆర్థికవ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని పలువురు మేధావులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా రెసిప్రోకల్ టారిఫ్‌ల వలన భారత్ పై ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆర్థిక విశ్లేషకులు గణాంకాలతో సహా వివరిస్తున్నారు. భారత్‌కు ఆర్థిక సహాయం చేయబోమని ట్రంప్ నిర్ద్వంద్వంగా ప్రకటించారు. వలసవాదుల విషయంలోను, టారిఫ్‌ల విషయంలోను ట్రంప్ ప్రదర్శిస్తున్న ధోరణి దిగజారిపోతున్న అమెరికా ఆర్థికరంగ పరిస్థితికి దర్పణం పడుతున్నది. విదేశీ వలసదారులు ఒక్కొక్కరు 44 కోట్లు చెల్లిస్తే అమెరికా పౌరులుగా సభ్యత్వం కల్పిస్తామని



అగ్రదేశం ప్రకటించడం ఆశ్చర్యకరం. కోటి మంది లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రహసనం అమెరికా ఎదుర్కొంటున్న దారుణమైన ఆర్థికపతనానికి నిదర్శనం. ప్రపంచదేశాలపై ఆధిపత్యం చెలాయించాలనుకుంటున్న అన్ని అగ్రరాజ్యాల ఆర్థిక పరిస్థితి ఇలాగే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక మందగమనం వలన అనేక దేశాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత్ కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ప్రపంచ దేశాలు ఆర్థికసంక్షోభం చవిచూస్తున్నతరుణంలో భారత్ ఆర్థికంగా ఎదగడం ఎలా సాధ్యమయిందో, ఏయే రంగాలు అత్యధికంగా ప్రజలకు ఉపాధి కలిగిస్తున్నాయో, భవిష్యత్తులో భారత్‌ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో కూలంకషంగా చర్చించాలి. భారతదేశంలో అపారమైన సహజవనరులున్నాయి. ఖనిజ సంపదకు లోటు లేదు. అపారమైన జలసంపద ఉంది. ఎన్నో నదులకు భారతదేశం పుట్టినిల్లు. భారత దేశంలో ఎన్నోపర్యాటక ప్రాంతాలున్నాయి. ఆదాయ వనరులున్నాయి. మానవ వనరులకు కొదవ లేదు. విద్యావంతులకు కొరత లేదు. యువతరం భారత దేశానికి పెద్ద వరం. భిన్నమైన భౌగోళిక స్వరూపాలతో, పచ్చని వ్యవసాయక్షేత్రాలతో, దాదాపుగా ప్రపంచంలోపండే పంటలన్నీ మన దేశంలో పండుతాయి. అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూలాంశాలు భారత దేశంలో ఉన్నాయి. అణుశక్తిలోను, అంతరిక్షంలోను భారత్ ముందంజలోఉంది. మన ఆర్థికవ్యవస్థ విలక్షణమైన శైలిని, మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగిఉంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో కేంద్రప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ సంస్థల కన్నా, ప్రైవేటు సంస్థలే పటిష్ఠమైన చర్యలతో లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశం స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం, పరిశ్రమలు, తయారీ రంగం, వ్యవసాయం కీలక భూమిక పోషిస్తున్నాయి. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా తగ్గుతున్నప్పటికీ, నేటికీ భారత దేశంలోని సుమారు సగం మంది జనాభాకు వ్యవసాయమే ఆధారంగా నిలవడం గమనార్హం. సరళీకృత ఆర్థిక విధానాల వలన భారత్‌లో పారిశ్రామిక రంగం పురోగతి సాధిస్తున్నది. భారతదేశ ఆదాయంలో అత్యధిక వాటా సేవా రంగానిదే కావడం విశేషం. వ్యవసాయ రంగం నుండి ఆదాయం తగ్గుతున్నప్పటికీ, భారత్‌లో వ్యవసాయ రంగం పాత్రను మరవరాదు. భారత ఆర్థికవ్యవస్థలో 13 నుండి 14 శాతం వాటాతో తయారీ రంగం గణనీయమైన భూమిక పోషిస్తున్నది. వచ్చే పది సంవత్సరాల్లో భారత్ జి.డి.పిలో తయారీ రంగం భాగస్వామ్యం 21 శాతానికి చేరుకుంటుందని ఒక అంచనా. ప్రపంచ దేశాలన్నీ ఆర్థికంగా కుదేలైపోతున్న సందర్భంలో భారత్ ఆర్థికవ్యవస్థబలోపేతం కావడం విశేషం. స్థూల జాతీయోత్పత్తి గణనీయంగా పెరిగి, సమీప భవిష్యత్తులో భారత్ ఎకానమీ 5ట్రిలియన్ల డాలర్లకు చేరడం కష్టసాధ్యం కాదని ఆర్థిక పండితుల అంచనా. దశాబ్ద కాలం క్రితం వరకు 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠవంతమై, త్వరలో 5ట్రిలియన్ల డాలర్లమార్కును చేరుకుని మూడవ ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందుతుందని, 2030 నాటికి ఏడుట్రిలియన్ల డాలర్లతో అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు ధీటుగా మారుతుందనే అంచనాలున్నాయి. భారతదేశం ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ దేశాలతో పోటీ పడుతూ, ప్రపంచంలో బలమైన ఆర్థికవ్యవస్థగా ఏర్పడడం ముదావహం. జి.డి.పివృద్ధి రేటు దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నది. అమెరికా తలసరి ఆదాయం 89వేల డాలర్లు కాగా, భారత్ తలసరి ఆదాయం కేవలం2936 యు.స్ డాలర్లుగా అంచనా వేయబడింది. రూపాయి విలువలో క్షీణత ఆందోళనకలిగిస్తున్నది. బ్రిక్స్‌దేశాలన్నీ కలసి సొంతకరెన్సీ రూపకల్పన చేయాలనుకున్నా, ట్రంప్ ఈదేశాలపై టారిఫ్ పెంచుతూ, తన అక్కసును వెళ్ళగక్కడం ద్వారా బ్రిక్స్‌కూటమి ప్రస్తుతానికి తమ ప్రతిపాదనను విరమించుకున్నట్టే కనిపిస్తున్నది. భారత దేశం ఆర్థికంగా బలోపేతమోతున్నట్టు కనిపించినా, తలసరి ఆదాయం ఇప్పుడున్న స్థాయిని దాటి రెట్టింపు కాగలిగితేనే దేశం వాస్తవంగా అభివృద్ధి చెందినట్టుగా పరిగణించాలి. పేదరికాన్ని రూపుమాపలేని ఆర్థికగణాంకాల పెరుగుదల వలన ప్రయోజనం శూన్యం. కొంతమంది వ్యక్తులు ఆర్థికంగా బలపడినంత మాత్రాన అది అభివృద్ధికాబోదు. ఈ విషయంలో భారత్ ప్రపంచంలోని ధనిక దేశాల ఆర్థిక తీరుతెన్నులను సమీక్షించుకుని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రయత్నించాలి. ప్రజలపై భారం పడకుండా, దేశాభివృద్ధికి తోడ్పడేఆర్థిక విధానాలపై దృష్టి పెట్టాలి. ప్రపంచంలో జరిగే యుద్ధాల వలన భారతదేశానికి నష్టం జరిగే అవకాశం ఉన్నందున దేశాలతో శాంతి సంభాషణలు జరపడానికి చొరవతీసుకోవాలి. ●

ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు కష్టపడకపోవచ్చు. కానీ సంతోష పెట్టేటప్పుడు మాత్రం నువ్వు తప్పక సంతోషంగా ఉంటావు.



సిసిరో

ఉద్వేగం, ఆవేశం ప్రబలమైనప్పుడు వివేకం, విజ్ఞత మరుగునపడతాయి.



జార్జ్ వాషింగ్టన్

# అవయవదానాలపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

సమకాలీన వైద్యశాస్త్రం సాధించిన అద్భుతమైన ఆవిష్కరణ అవయవ మార్పిడి పద్ధతి. అవయవ మార్పిడి ద్వారా దాతల శరీరం నుంచి సేకరించిన అవయవాలను అవయవ లోపాలతో బాధపడుతున్న రోగులకు అమర్చి, వారికి స్వస్థత కలిగించే విధానం నానాటికీ పురోగతి సాధిస్తున్నది. అవయవ దాతల సంఖ్య కూడా అవసరాలకు తగినంతగా కాకపోయినా, నెమ్మదిగా అధికం అవుతున్నది. అన్ని దానాల కన్నా అవయవ దానం గొప్పదనే నగ్నసత్యాన్ని దాతలు అర్థం చేసుకుంటున్నారు. మానవుడు మృతి చెందాకే శరీరం నుంచి అవయవాలు సేకరిస్తారు కనుక, చనిపోయాక కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే సదావకాశాన్ని అవయవదానం కల్పిస్తున్నదన్న వాస్తవం గురించి అవగాహన దాతలకు ఏర్పడుతున్నది. దాతల మరణంతో వారివారి శరీరాలతో పాటే శరీర అవయవాలు కనుమరుగు కాకుండా, వారి అవయవాలు ఇతరులకు ఉపయోగపడడంలో, అంతకు మించిన తృప్తి మరొకటిఉండదు. ఈ పరమ సత్యాన్నిగ్రహించి, ప్రస్తుతం ఎందరో తమ అవయవాలను దానం చేయడానికి ముందుకొస్తున్నారు. ఈ అవగాహన పెంచేందుకే జూన్ 25న ప్రపంచ అవయవదాన మార్పిడి దినోత్సవం జరుపుకొంటారు. అవయవ మార్పిడితో ఎవ్వరైనా కొత్త జీవితాన్ని తిరిగిపొందే అవకాశం ఉంటుంది. మరణించిన వ్యక్తి జీవితం అక్కడితో ఆగకుండా, మరణించిన వ్యక్తి మరికొంత మందికి ప్రాణమిచ్చి జీవిస్తూనే ఉన్నాడు. ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తులకు అవయవ దానాలను అమర్చివారి ప్రాణాలను కాపాడుతున్నారు. అవయవ మార్పిడి వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడటం సాధ్యం అవుతుంది. కళ్లు, మూత్ర పిండాలు, ఊపిరితిత్తులు, చర్మం, ఎముక, గుండె కవాటాలు, కార్నియో, సిరలు ఇలా ఎన్నో అవయవ దానాల వల్ల మార్పిడి చేయవచ్చు. బ్రెయిన్‌డెడ్ అయ్యేవారి శరీరాలను వెంటనే దానం చేస్తే ఇతరులకు అమర్చవచ్చు. ఒక్కదాతతో 8మంది ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం 5 లక్షలకుపైగా ప్రజలు వారి ముఖ్య అవయవాల వైఫల్యం కారణంగా మరణిస్తున్నట్లు ఓ నివేదిక తెలుపుతున్నది.



కాలేయవ్యాధి కారణంగా 2లక్షల మంది మరణిస్తున్నారు. గుండె జబ్బుల కారణంగా 50,000 మంది గుండెలు ఆగిపోతున్నాయి. అంతేకాకుండా, 1.5లక్షల మంది కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు. కాని వారిలో 5,000 మందికి మాత్రమే దాతల సహకారం లభిస్తున్నది. బతికున్నప్పుడు కూడా కొన్నింటిని దానం చేయొచ్చు. కిడ్నీ, ఎముకమజ్జ, రక్తం, కాలేయంలో కొంత భాగం, ఊపిరితిత్తుల్లో కొంతభాగం, పాంక్రియాస్‌లో కొంతభాగం ఇవ్వొచ్చు. అయితే ఇందులో ఎవరెవరికి ఏవేవీ అమరుతాయో వాటిని మాత్రమే వైద్యులు అమర్చడానికి నిర్ణయిస్తారు. రక్తం గురించి అది వారి గ్రూపులను బట్టి ఏ వ్యక్తికి సరిపోతుందో వారికే దానం చేస్తారు. ఎముకమజ్జ, కాలేయం, ఊపిరితిత్తులు వంటివి కొన్ని రక్త సంబంధీకులకు చాలా పనికొస్తాయి. సహజ మరణం చెందిన వ్యక్తిలో పనికొచ్చే అవయవాలు కళ్లు, గుండె వాల్వ్‌లు, చర్మం, ఎముకలు, కార్టిలాజ్, నరాలు. అదే బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తిలో పనికొచ్చే అవయవాలు కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, చిన్నపేగు, స్వరపేటిక, చేతులు, యుటెరస్, అండాలు, కళ్లు, చర్మం, ఎముకలు, కార్టిలాజ్, నరాలు, కాలివేళ్లు, చేతివేళ్లు, మధ్య చెవి ఎముకలు. అవయవాలు అమర్చేందుకు ఎంత సమయం పడుతుందంటే ఊపిరితిత్తులు, గుండె 6 గంటల లోపు, మూత్రపిండాలు 48గంటల లోపు, నేత్రాలు 4 గంటలలోపు, కాలేయం 12 గంటల లోపు, క్లోమం 24 గంటల లోపల సమయం కావాలి. ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతిఒక్కరూ అవయవ దానాలు చేయొచ్చు. వయస్సు, ఆరోగ్యం, జాతితో సంబంధం లేకుండా అందరూ తమను తాము అవయవ కణజాల దాతలుగా భావించవచ్చు. దాతగా ఉండటానికి వయసు ఏదైనా కొత్తగా పుట్టినవారు, సీనియర్ సిటిజన్లు కూడా అవయవ దాతలు కావచ్చు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తి కూడా మరణం తరువాత అవయవాలను లేదా కణ జాలాలను దానం చేయగలుగుతారు. వైద్యులు అవయవాలను పరిశీలించి, దానం చేయడానికి తగినదా కాదా అని నిర్ణయిస్తారు. స్వచ్ఛంధ సంస్థలు, కొంత మంది అభ్యుదయ వాదులు మాత్రమే అవయవాలను దానంచేసేందుకు ముందుకు వస్తున్నారు. ప్రజల్లో ఇంకాచైతన్యం, అవగాహన పెరగాలి. అవయవమార్పిడిలపై ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు ఇంకా అవగాహన కల్పించాలి. ●

# ప్రజావాక్కు



## సత్వర చర్యలు చేపట్టాలి

ఇరాన్, ఇజ్రాయెల్‌మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, అక్కడఉన్న అనేకమంది భారతీయులు తీవ్రమైన అనిశ్చితి పరిస్థితుల్లో చిక్కుకుపోయారు. విద్యార్థులు, యాత్రికులు, కార్మికులు వంటివర్గాలు ప్రధానంగా ప్రభావితమవుతున్నాయి. ఈ పరిణామాలు జీవితాలకు ప్రత్యక్ష ప్రమాదాన్ని కలిగిస్తున్నాయి. ఆపదలో ఉన్న వారిని సురక్షితంగా తరలించేందుకు సమగ్ర చర్యలుఅవసరం. గతంలో విపత్కర పరిస్థితులలో చేపట్టినఉద్ధరణ చర్యల అనుభవాన్ని అనుసరించి, ప్రత్యేక విమానాలు, రాయబార కార్యాలయాల సహకారం, స్థానిక అధికారులతో సమన్వయం వంటి చర్యలు చేపట్టవచ్చు. 247 హెల్ప్‌లైన్‌లు, సమాచార కేంద్రాలు, వేగవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థలు ఏర్పా టు చేయడం ద్వారా పరిస్థితిని మరింత సమర్థవంతంగా సమాధానపరిచే వీలుంటుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సుహృద్భావ చర్చలు అవసరం

తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల రివర్ వాటర్ పాజెక్ట్ వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో ముఖాముఖి చర్చించి పరిష్కారమార్గాలను చేపట్టగలమని చేసిన ప్రకటన ఆహ్వానించదగ్గదే. సుహృద్భావ చర్చల ద్వారా పరిష్కరించలేని సమస్య అంటూ ఏదీ ఉండదు. చంద్రబాబు నాయుడు కూడా రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధినే కోరుకుంటున్నానని పదేపదే అనేక సభలలో చెబుతున్నారు. పోలవరం, బనకచర్ల ఆనకట్టల ద్వారా గోదావరి నదీ జలాలను సముద్రంలో వృధాగా పోకుండా కట్టడి చేసి కాలువల ద్వారా అవసరమైన ప్రదేశాలకు ప్రవహింపజేస్తే తాగునీటికి సాగునీటికి అన్ని కాలాలకు ఉపయోగపడుతుంది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మాదకద్రవ్యాలను నిషేధించాలి

మద్యం, మాదకద్రవ్యాలు ఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి. వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదం మోపాలి. మద్యం, మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘాఏర్పాటు చేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠిన శిక్షలు విధించాలి.

- పి.నాగేంద్ర, హైదరాబాద్

## అగ్రరాజ్యపు అ'శాంతిదూత'

నేనింత కష్టపడి భారత్ పాకిస్థాన్ నడుమ యుద్ధ విరమణ చేయిస్తే నాకుమాత్రంనోబెల్ శాంతిబహుమతి ఇవ్వరేం 'అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌సన్నాయినొక్కులు నొక్కడం, 'అసలు ట్రంప్ కన్నా ఆ బహుమతి కి అర్హులెవరు 'అంటూ పాకిస్తాన్ మిలిటరీ బాస్ భక్తిపూర్వకంగా మాట్లాడడం నిన్నా మొన్నా ప్రపంచం చూసిన కామెడీ షో. ఒక వైపు భారత ప్రధాని, ట్రంప్‌తో నేరుగానే' తమరి పాత్ర ఏంలేదు బాస్, యుద్ధం ఆపడం మా స్వంత నిర్ణయం' అని తెగేసి చెప్పినా ఆయనది అదే పాట. చివరకి ఆ స్టేట్మెంట్ వరకుతగ్గినా, నోబెల్ శాంతి బహుమతి విషయంలో తగ్గేదేలే అంటూనే ఉన్నారు. ఆయన భూగోళం మీద జరిగిన యుద్ధాలన్నీ ఆపేస్తాను అంటూ పదవిలోకి వచ్చినా, వచ్చాక ఏవో ప్రయత్నాలు చేసినా ఏ ఘర్షణనీ ఆపలేకపోయాడు. ఆపలేరు కూడా. కాకపోతే ఇప్పుడు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి యుద్ధాన్ని ఎగదోయడం తాజా విషయం.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## సైనిక్ స్కూల్‌లో సామాజిక శాస్త్రాలు!

సైనిక్ స్కూల్‌లు తెలంగాణ రాష్ట్రంలో 2 చోట్ల ఉన్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ సైనిక్ స్కూల్ వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్ నగర్‌లో ఉంది. రెండవది సోషల్ వెల్ఫేర్ సైనిక్ స్కూల్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలో రుక్మాపూర్‌లో ఉంది. ఈ రెండు చోట్ల ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కోసం సామాజిక శాస్త్రాలు అయిన ఆర్ట్స్ గ్రూపులు సబ్జెక్టులు ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్, హిస్టరీ, కోర్సులను ప్రవేశపెట్టాలి. ఈ పాఠశాలల చుట్టూ ప్రక్కల ప్రాంతాలు జిల్లాలలో అతి తక్కువ సంఖ్యలో విద్యార్థులు ప్రవేశం పొందిన విద్యార్థులకు ఈ పాఠశాలలో తగిన వసతి కల్పించాలి.

- రాపాక రవీందర్, జనగాం

## కనీస సదుపాయాలు కల్పించాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధి సైకిల్ ముందుకు వెళుతుంది. ఇసుక, సిమెంట్, ఐరన్ వంటి సామాగ్రికి డిమాండ్ పెరిగి ఉత్పత్తి పెరుగుతుంది. అంతమాత్రమే కాదు గ్రామాలలో కూలీలకు డిమాండ్ పెరుగుతుంది. ఇది చాలా గొప్ప ఆలోచన. మరోవైపు గ్రామీణ స్వయం సహాయక బృందాలు ద్వారా పెట్టుబడికి సాయంచేయడం ద్వారా కూడా అభివృద్ధి కుంటుపడదు. కనీస అవసరం అయిన ఇల్లును సమకూర్చవచ్చు.

-భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పన్నుల మోతతో సామాన్యులు బేజారు!

బుగ్గన మధుసూదనరెడ్డి

గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం దాదాపు ప్రతివస్తువుపై పన్నుల మోత మోగిస్తుండటంతో సామాన్య ప్రజలు బేజారెత్తిపోతున్నారు. ముఖ్యంగా ప్యాక్ చేయని వస్తువులను మినహాయిస్తే ప్యాకింగ్ అయిన ప్రతి వస్తువుపై కేంద్ర ప్రభుత్వం వారు ఎడాపెడా జిఎస్టీవిధిస్తూ సామాన్య ప్రజల అరకొర ఆదాయంపై చాలా తీవ్రస్థాయిలో కొరడా ఝుళిపిస్తుండటంతో వారు దిక్కుతోచని పరిస్థితులలోకి నెట్టివేయబడుతున్నారు. ఒక విడ్డురమైన, విచిత్రమైన విషయం ఏమంటే విదేశాలలో సంపన్నులు, ధనవంతులు చెల్లించే పన్నులతో సామాన్యులు అభివృద్ధి సాధిస్తుంటే, మనదేశంలో ఏమో సామాన్యుల నుంచి వసూలు అయిన పన్నులతో ధనికులు మరింత సంపన్నులుగా అభివృద్ధి చెందుతుండటం కడు శోచనీయం. అంటే మనదేశంలోని సామాన్యుల స్థితిగతులు ఇతర దేశాలతో పోలిస్తే చాలా అధ్వాన్నంగా, కడు దయనీయంగా ఉంటున్నాయి అన్న మాట. చివరకు మన దేశంలో బ్యాంక్ పాస్‌బుక్ తీసుకోవాలన్న 18శాతం జిఎస్టీ వడ్డన తప్పదు అన్నమాట. ఇక హాస్పిటల్‌లో రెంట్స్ రూములపై కూడా జిఎస్టీల దెబ్బ తప్పడం లేదు. ఇలా ఏవిధంగా చూసిన ఈ జిఎస్టీ పన్నులు సామాన్య ప్రజలకు ఒక గుదిబండలాగా పరిణమించి వారి ఆర్థిక పరిస్థితులను చిన్నాభిన్నం చేస్తున్నాయి. వారిని అధోగతి పాలు చేస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు. ఇది ఇలావుంటే మన ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వం మన దేశ ప్రజలకు జనరంజక పాలన అందిస్తున్నది అని, వారి హయాంలో మన దేశంలోని అన్ని మతాల, వర్గాలవారికి మేలు జరుగుతున్నది అని చెప్పుకోవడం వరకు బాగానే వుంది. వాస్తవానికి మన దేశంలో సామాన్యుల జీవన స్థితిగతులు కొన్ని జనాకర్షణ పథకాల మూలాన గతంకంటే కొంత మెరుగ్గా ఉన్నప్పటికి పూర్తిస్థాయిలో మాత్రం వారి జీవితాలు సంతృప్తికరంగా, ఏమంత ఆశాజనకంగా సాగిపోడం లేదని అనేక వాస్తవాలతో, నిజనిర్ధారణతో కూడిన రిపోర్టులు, సర్వేలు తెలియజేస్తున్నాయి అనే మాట ఎవరు




కాదనలేని వాస్తవం. ఎలా చూసినా మన దేశంలో ధనవంతుల జీవితాలు మూడు పువ్వులు, ఆరు కాయలతో వర్ధిల్లుతుంటే, సామాన్యుల జీవితాలు దిన, దిన గండంగా ఏరోజుకారోజు తమ కుటుంబాలు అభివృద్ధి చెందడం మాట దేవుడెరుగు పస్తులు ఉండకుండా తమ అరకొర సంపాదనతో తమకు ఇంత ఉండటానికి ఇల్లు, తినడానికి ఇంత తిండి, కట్టుకోవడానికి ఇంత బట్ట తమ కుటుంబాలకు లభిస్తేచాలు అదే పది వేలు అనే దుస్థితి వారికి సంప్రాప్తించింది. ధనవంతులకు, పారిశ్రామిక దిగ్గజాలకు జైకొట్టే నేటి పాలకుల పక్షపాత, నిరంకుశ, నియంత పాలన మూలాన అనే మాట అక్షర సత్యం. ఏదిఏమైన గత ఎన్నికల ముందు మన ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన హామీలు ప్రతి సామాన్యుని అకౌంట్‌లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పడం, విదేశాలలోని బ్యాంకులలో మన దేశానికి చెందిన అత్యంత గొప్ప సంపన్న వర్గాలు దాచిపెట్టిన సొమ్మును తిరిగి తెస్తామని, ఆ డబ్బును సామాన్య ప్రజల అభివృద్ధికి వినియోగిస్తానని ఇచ్చిన హామీలు బుట్ట దాఖలు కావడం, వాటితో పాటు మరికొన్ని ఆయన ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడానికి తోడు (డిమానిటైజేషన్ ఆఫ్‌నోట్స్)నోట్లమార్పిడి, కరోనా మహమ్మారి వంటి అత్యంత నిరాశాజనకమైన పరిస్థితులు మూలిగే నక్కపై తాటిపండు పడిన చందన సామాన్య ప్రజల నడ్డి విరిచాయి. వారిని ఏమాత్రం కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి అనే మాట అక్షరసత్యం. ఇప్పుడు కొత్తగా మళ్ళీ ఏర్పాటు అయిన నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటివరకు పన్నుల తగ్గింపు విషయంలో ఎలాంటి కసరత్తు చేసిన దాఖలాలైతే ప్రస్తుతానికి మనకు ఏమికనబడుట లేదు అనేమాట జగమెరిగిన సత్యం. ఏమైనా వీటన్నింటికి తోడు ఇతరదేశాలలో మరెక్కడాలేని విధంగా దాదాపు మనంవాడే ప్రతి వస్తువుపై జిఎస్టీ వీరబాదుడికి మనదేశంలో పట్టపగ్గాలు లేకపోవడంతోసామాన్యుల జీవన స్థితిగతులు రోజురోజుకు, నానాటికీ తీసికట్టుగా మారుతూ వారి జీవితాలు కడుదుర్భరంగామారే లా, వారు మూడు పూటలా కడుపు నిండా తిండికి కూడా నోచుకోలేని దారుణపరిస్థితులు మన భారతదేశంలో రాజ్యమేలుతున్నాయనేమాట అక్షరసత్యం. కనీసం రాబోయే కాలంలోనైనా సామాన్య ప్రజల జీవనస్థితిగతులు, వారిజీవన ప్రమాణాలు కాస్తంతా అయిన మెరుగుపడి వారు ఉన్నంతలోసుఖ, సంతోషాలతో జీవించే మంచి రోజులు రావాలని మనమంతా ఒక ఆశావాద దృక్పథంతో హృదయపూర్వకంగా కోరుకుందాం! ●

# అడగండి.. వివరణ ఇస్తాం



## రాహుల్ గాంధీ బహిరంగలేఖకు సిఇసి స్పందన

## మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు అవాస్తవం

### ఎన్నికల ప్రక్రియ అంతా నిబంధనలకు అనుగుణంగానే: ఇసి

**న్యూఢిల్లీ,జూన్ 24:** మహారాష్ట్రలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందన్న ఆరోపణలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఎన్నికల కమిషన్ అధికారికంగా లేఖ రాసింది. పార్లమెంట్ ఆమోదించిన చట్టాలు, రూల్స్‌కు అనుగుణంగానే అన్ని ఎన్నికలు ఖచ్చితంగా జరుగుతాయని పేర్కొంది. రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో సహా మొత్తం ఎన్నికల ప్రక్రియలో వేలాది మంది పాల్గొంటారని ఎన్నికల కమిషన్ గుర్తు చేసింది. ఓ ప్రముఖ దినపత్రికలో రాహుల్ గాంధీ రాసిన కథనానికి ప్రతిస్పందన ఎన్నికల కమిషన్ లేఖను కాంగ్రెస్ నేతకు పంపింది. మొత్తం ఎన్నికల ప్రక్రియ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో వికేంద్రీకృత పద్ధతిలో జరుగుతుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల్లో 1,00,186 మంది బూత్ స్థాయి అధికారులు, 288 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 139 మంది జనరల్ అబ్జర్వర్లు, 41 మంది పోలీస్ అబ్జర్వర్లు, 71 మంది ఎక్స్‌పెండేచర్ పరిశీలకులు, కమిషన్ నియమించిన 288 మంది రిటర్నింగ్ అధికారులు ఉన్నారని.. మహారాష్ట్రలోని 28,421 కాంగ్రెస్ పార్టీలతో సహా జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు 1,08,026 బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాయని తెలిపారు. ఎన్నికలకు నిర్వహణకు సంబంధించి అంశాలను కాంగ్రెస్ అభ్యర్థులు సమర్థ కోర్టు (హైకోర్టు)లో దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ల ద్వారా లేవనెత్తినట్లుగా విశ్వసిస్తున్నట్లు ఈసీ పేర్కొంది. 'మీకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే.. లేఖ మాకు రాయొచ్చని.. అన్ని అంశాలను చర్చించేందుకు వ్యక్తిగతంగా కలిసేందుకు కూడా కమిషన్ సిద్ధంగా ఉందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఓట్ల దొంగతనం జరిగిందని కాంగ్రెస్ నేత రాహుల్ ఆరోపించారు.

మెషిన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ రోల్స్, అలాగే సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య ఆరు నెలల్లోనే నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ బీజేపీ నేత దేవేంద్ర సింగ్ ఫడ్నవీస్ నియోజకవర్గంలో కొత్తగా 29,219 మంది కొత్త ఓటర్లు చేశారని ఆరోపించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఓటర్లు కేవలం ఐదు నెలల్లోనే 8శాతం పెరిగిందని కొన్ని బూత్‌లలో 2050శాతం పెరుగుదల కనిపించిందని మంగళవారం రాహుల్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

## రాజస్థాన్‌లో బయటపడిన ప్రాచీనకాలం నాటి నదీప్రవాహామార్గం!

**జైపూర్,జూన్ 24:** రాజస్థాన్‌లోని దీగ్ జిల్లా బహజ్ గ్రామంలో భారత పురావస్తు సర్వేక్షణ సంస్థ జరిపిన తవ్వకాల్లో భూమికి 23 మీటర్ల లోతున ఒక ప్రాచీన నదీ ప్రవాహ మార్గం బయటపడింది. ఇది వేదాల్లో ప్రస్తావించిన సరస్వతీ నది జాడలు కావచ్చని, భారత పురావస్తు చరిత్రలోనే ఇది అపూర్వమైన ఆవిష్కరణ అని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఏప్రిల్ 2024 నుంచి ఈ ఏడాది మే వరకు సాగిన ఈ తవ్వకాల్లో క్రీస్తుపూర్వం 3500 నుంచి 1000 మధ్య కాలంలో ఇక్కడ నాగరికత విలసిల్లినట్లు స్పష్టమైన ఆధారాలులభించాయి. "ఈ ప్రాచీన నదీ వ్యవస్థ ఆనాటి మానవ ఆవాసాలకు జీవనాధారంగా నిలిచి, బహజ్ గ్రామాన్ని విస్తృతమైన సరస్వతీ నదీ పరీవాహక సంస్కృతితో కలుపుతుందని ఏఎస్ఐ జైపూర్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ వినయ్ గుప్తా తెలిపారు. కుషానులు, మగధ, శుంగ వంశాల కాలంనాటి అవశేషాలు కూడా ఇక్కడ లభ్యమయ్యాయి. తవ్వకాల్లో మట్టి స్తంభాల నివాస గృహాలు, పొరలుపొరలుగా ఉన్న గోడల కందకాలు, కొలిమిలు, వివిధ ఇనుప, రాగి వస్తువులు బయల్పడ్డాయి. సూక్ష్మశిలా పరికరాలు హోలోసీన్ పూర్వ కాలం నుంచే ఇక్కడ మానవ ఉనికిని సూచిస్తున్నాయి. క్రీ.పూ. 1000 నాటి 15 యజ్ఞకుండాలు, శక్తి ఆరాధన మొక్కుబడి చెరువులు, శివపార్వతుల మట్టి విగ్రహాలు ఆధ్యాత్మిక జీవనానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా, బ్రాహ్మీ లిపి అక్షరాలున్న నాలుగు కాల్చని ముద్రికలు (సీలింగ్స్) లభించాయి. ఇవి భారత ఉపఖండంలో బ్రాహ్మీ లిపికి సంబంధించిన అత్యంత పురాతన, కాలాన్ని నిర్ధారించదగిన ఆధారాలు కావచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. మహాజనపదాల కాలంనాటి యజ్ఞకుండాలలో అక్షరాలు లేని రాగి నాణేలు దొరకడం, నాణేల ఆవిర్భావ చరిత్రపై కొత్త వెలుగునిచ్చే అవకాశముంది. ఈ తవ్వకాలు భారతదేశచరిత్రలోని కీలక అధ్యాయా లను తిరగరాయగలవని వినయ్‌గుప్తా పేర్కొన్నారు.

# టివికె విజయ్‌తో పొత్తుకు అనాడిఎంకె తహతహ



## డిప్యూటీ సిఎం ఆఫరిస్తున్న రెండాకుల పార్టీ

**చెన్నై:** డీఎంకే ప్రభుత్వాన్ని తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్న అన్నాడీఎంకే విజయ్ విషయంలో ఒక మెట్టు దిగిందని తెలుస్తోంది. కలిసివుంటేనే కలదు సుఖం' అన్న నానుడి చందాన ప్రతిపక్ష ఓట్లు చీలకుండా ఉండేందుకు టివికెతో పొత్తుకు అన్ని ప్రయత్నాలు మొదలు పెట్టిందనిపిస్తోంది, ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తే విజయ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసినట్లు ప్రచార దుమారం లేచింది. ప్రస్తుతం శాసనసభ ఎన్నికలకు పది నెలలే సమయం ఉండటంతో ప్రధాన పార్టీలు బలమైన కూటములను ఏర్పాటు చేసుకునే సన్నాహాల్లో తలమునకలైవున్నాయి. డీఎంకే కూటమిలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, డిపిఐ, ఎండిఎంకే ముస్లింలీగ్, కొంగు మక్కల్ దేశీయ కట్చి, మనిదనేయమక్కల్ కట్చి ఫార్వర్డ్ బ్లాక్, తమిళగ వాళ్వురిమై కట్చి, మక్కల్ విడుదలై కట్చి, ఆది తమిళర్‌పేరవై, ఎంఎన్ఎం పార్టీలున్నాయి. ఆకూటమిలో చేరేందుకు పిఎంకెలోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం బిజెపితో పొత్తు ఖరారు చేసుకున్న అన్నాడీఎంకే రాష్ట్రంలో ఎన్డీయేకు నాయకత్వం వహించబోతోంది. ఈ నేపథ్యంలో విజయ్ నేతృత్వంలోని టివికేను తమ కూటమిలోకి చేర్చుకునేందుకు అన్నాడిఎంకే అధినేత ఇపిఎస్ తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. అన్నాడీఎంకేకు, విజయ్‌కు గణనీయంగా ఓటు బ్యాంకు సమకూరే అవకాశముందని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అయితే రెండు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తే మాత్రం ప్రతిపక్ష ఓట్లు చీలిపోయే అవకాశముందని సూచిస్తున్నాయి. దీంతో ఆ ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు టివికెను తమ కూటమిలో చేర్చుకోవడమే మంచిదని అన్నాడీఎంకే, బిజెపి భావిస్తున్నాయి. నిజానికి ఆదిలోనే అన్నాడీఎంకేటీవీకే కలిసి సాగినట్లుగా కనిపించింది. ఆ తరువాత విజయ్ పార్టీ నుంచి వచ్చిన గొంతెమ్మ కోర్కెలతో బేజారెత్తిపోయిన అన్నాడీఎంకే దూరంగా జరిగింది. కానీ మళ్లీ అధికారం చేపట్టాలంటే ఆయనతో రాజీ చేసుకోవడమే మంచిదన్న కోణంలో ఈపీఎస్ భావిస్తున్నట్లు తెలిసింది.

బిజెపి నేతలుకూడా ఇదే ఆలోచనతో ఉండడంతో విజయ్‌ను తమ దరిచేర్చుకునే సన్నాహాలు ముమ్మరమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా తమకూటమి గెలిస్తే విజయ్‌కి ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు గణనీయ స్థాయిలో మంత్రి పదవులు కూడా ఇస్తామని ఆఫర్ చేసినట్లు సమాచారం. బలహీనవర్గాల ఓటు బ్యాంక్ ఉన్న డిపిఐనికూడా తమకూటమిలోకి లాగేందుకు ఈపీఎస్ బృందం గట్టిగా ప్రయత్నిస్తోంది. అయితే అటునుంచి అంతగా స్పందన వస్తున్నట్లు కనిపించడం లేదు.

# వీసా అభ్యర్థులు సోషల్‌సైట్ల ప్రైవసీ సెట్టింగ్‌లు పబ్లిక్ చేయాలి

## భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మార్గదర్శకాలు జారీ

**న్యూఢిల్లీ,జూన్ 24:** అమెరికాలో విద్య, వృత్తి విద్య లేదా సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాల్లో పాల్గొనాలని భావించే భారతీయ విద్యార్థులు, ఇతరులకు ఒక ముఖ్యమైన అప్‌డేట్. ఎఫ్, ఎం, జె నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు ఇకపై తమ సోషల్ మీడియా ఖాతాల ప్రైవసీ సెట్టింగ్‌లను పబ్లిక్‌కు మార్చాల్సి ఉంటుంది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నిబంధన తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అమెరికా వీసా దరఖాస్తుదారుల గుర్తింపు, అర్హతలను నిర్ధారించే భద్రతా తనిఖీ ప్రక్రియను సులభతరం చేయడమే ఈ కొత్త మార్పు ఉద్దేశమని అమెరికా ఎంబసీ తెలిపింది. ఎఫ్, ఎం, లేదా జె నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తులందరూ తమ గుర్తింపును మరియు అమెరికా చట్టం ప్రకారం దేశంలోకి ప్రవేశానికి వారి అర్హతను నిర్ధారించడానికి అవసరమైన పరిశీలనను సులభతరం చేయడానికి వీలుగా



తమ అన్ని సోషల్ మీడియా ఖాతాలలోని ప్రైవసీ సెట్టింగ్‌లను పబ్లిక్‌గా మార్చాలని స్పష్టంచేయడమైనదని ఎంబసీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. సాధారణంగా ఎఫ్ వీసా అకడమిక్ విద్యార్థులకు, ఎం వీసా వృత్తి విద్యా కోర్సులు చేసేవారికి, జె వీసా పరిశోధకులు, స్కాలర్లు, ఇంటర్న్‌లతో సహా ఎక్స్‌ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్‌లలో పాల్గొనేవారికి జారీ చేస్తారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం, అమెరికాలో చదువుకోవాలనుకునే లేదా ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రామ్‌లలో పాలుపంచుకోవాలనుకునే భారతీయ విద్యార్థులు తమ వీసాదరఖాస్తులను సమర్పించడానికి ముందే వారి సోషల్ మీడియా ప్రొఫైల్స్ ప్రజలకు కనిపించేలా చూసుకోవాలి. గతంలో వీసా దరఖాస్తు ప్రక్రియలో భాగంగా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను జాబితా చేయమని అమెరికా ప్రభుత్వం కోరినప్పటికీ, ఈ కొత్త చర్య మరింత ముందుకు వెళ్లింది. ఇప్పుడు దరఖాస్తుదారులు తమ ఆన్‌లైన్ కంటెంట్‌ను అధికారులు సులభంగా వీక్షించేందుకు వీలుగా ప్రైవసీ పరిమితులను తొలగించాలని కోరుతోంది.

అయితే, దరఖాస్తుదారులు తమ ప్రొఫైల్స్‌ను ఎంతకాలం పబ్లిక్‌గా ఉంచాలనే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు. కానీ, వీసా పరిశీలనలో భాగంగా ఆన్‌లైన్ ప్రవర్తనపై నిఘా పెరుగుతోందనడానికి ఈ చర్య ఒక సంకేతంగా పరిగణించవచ్చు. ఈ మార్పు వీసా ప్రక్రియపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, దరఖాస్తుదారులు అప్రమత్తంగా ఉండి, సంబంధిత మార్గదర్శకాలను జాగ్రత్తగా పాటించడం ముఖ్యం.

## ఫ్రెంచ్ పర్యాటకురాలిపై ఈవెంట్ మేనేజర్ లైంగికదాడి

**జైపూర్,జూన్ 24:** రాజస్థాన్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఉదయ్‌పూర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి, ఫ్రాన్స్‌కు చెందిన ఒక పర్యాటకురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నగరంచూపిస్తానని నమ్మబలికి, ఆమెను తన గదికి తీసుకెళ్లి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. బాధితురాలైన ఫ్రెంచ్ మహిళ, మరో ఇద్దరు మహిళా స్నేహితురాళ్లతో కలిసి ఉదయ్‌పూర్‌కు వచ్చారు. వీరు ఒక యాడ్ షూట్ నిమిత్తం ఇక్కడకు వచ్చినట్లు సమాచారం. ఈ యాడ్ షూట్‌ను ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ నిర్వహిస్తోంది. బాధితురాలు ఒక సంవత్సరం వీసాపై గత నవంబర్ నుంచి భారతదేశంలో ఉంటున్నారు. గత ఆదివారం సాయంత్రం, బాధితురాలు, ఆమె స్నేహితులు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థకు చెందిన కొందరు ఉద్యోగులు కలిసి ఉదయ్‌పూర్‌లోని బడ్‌గావ్ ప్రాంతంలోని టైగర్ హిల్స్‌లో ఉన్న గ్రీక్ ఫామ్ అనే రెస్టారెంట్‌కు వెళ్లారు. అక్కడ అందరూ కలిసి భోజనం చేసి, మద్యం కూడా సేవించినట్లు తెలిసింది. ఈ ఘటనపై ఉదయ్‌పూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) యోగేష్ గోయల్ మాట్లాడుతూ, కొంతమంది ఫ్రెంచ్ పర్యాటకులు, ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఉద్యోగులతో కలిసి గ్రీక్ ఫామ్ రెస్టారెంట్‌లో ఉన్నారు. అనంతరం, బాధితురాలు సిద్ధార్థ్ అనే వ్యక్తితో కారులో వెళ్లిందని, అతను ఆమెను తన హోటల్ గదికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆమె తెలిపిందని వివరించారు. ఘటన అనంతరం బాధితురాలికి వైద్యపరీక్షలు నిర్వహించి, ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్పీ యోగేష్ గోయల్ తెలిపారు.

## బాంబులు పెట్టామని బెదిరించిన

# మహిళను అరెస్టుచేసిన పోలీసులు

**చెన్నై,జూన్ 24:** నరేంద్రమోడీ స్టేడియంలో బాంబులు పెట్టాం, బిజె మెడికల్ కాలేజీలో బాంబులు పెట్టాం అంటూ గుజరాత్‌కు ఇలా వరుసగా 21 బాంబు బెదిరింపులకు పాల్పడి అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమేగాక, భద్రతా సిబ్బందిని ఉరుకులు పరుగులు పెట్టించిన మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. అహ్మదాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు తమిళనాడు రాజధాని చెన్నైలోని ఆమె నివాసంలోనే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. చెన్నైలోని ఓ మల్టీనేషనల్ కంపెనీలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న మహిళా ఇంజినీర్ రెనె జోషిడానే వరుస బాంబు బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించిన పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. ఎందుకు బాంబు బెదిరింపులకు పాల్పడ్డావని ప్రశ్నించిన పోలీసులకు జోషిడా చెప్పిన సమాధానం షాక్‌కు గురిచేసింది. తాను ప్రేమించిన విజయ్ ప్రభాకర్ అనే వ్యక్తి తనను కాకుండా మరో అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడని, అతడిపై కక్ష సాధించేందుకే అతడి పేరుతో మెయిల్ ఐడీలు సృష్టించి బాంబు బెదిరింపు మెయిల్స్ పంపానని జోషిడా తెలిపింది. బెదిరింపు మెయిల్స్ కేసులో అతడు ఇరుక్కుంటాడని భావించినట్లు చెప్పింది. అయితే తనను గుర్తించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్న జోషిడా ఒక చిన్న మిస్టేక్ చేసి దొరికిపోయిందని పోలీసులు వెల్లడించారు. సదరు మహిళ గుజరాత్‌తోపాటు మొత్తం 12 రాష్ట్రాలకు బెదిరింపు మెయిల్స్ చేసిందని తెలిపారు. ఆమె తాను పెళ్లి చేసుకోవాలనుకున్న వ్యక్తిపై కక్ష సాధిస్తున్నానని మాత్రమే అనుకుంది తప్ప, తనచర్యలవల్ల వేల మంది అమాయకులు భయభ్రాంతులకు గురవుతున్నా రనే విషయాన్ని మర్చిపోయిందని అన్నారు. ఆమెపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలి పారు. జోషిడా ఒక్క గుజరాత్‌కే 21 బెదిరింపు మెయిల్స్ పంపిందని, అందులో ఒక్క నరేంద్ర మోడీ స్టేడియానికే 13 మెయిల్స్ చేసిందని సైబర్ క్రైమ్ పోలీసులు వెల్లడించారు.

అదే విధంగా జెనీవా లిబరల్ స్కూల్‌కు నాలుగు మెయిల్స్, దివ్యజ్యోతిస్కూల్‌కు మూడు మెయిల్‌లు, బీజే మెడికల్ కాలేజీకి ఒక మెయిల్ చేసిందని తెలిపారు. గుజరాత్‌తోపాటు మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, ఢిల్లీ, కర్ణాటక, కేరళ, బీహార్, తెలంగాణ, పంజాబ్, మధ్యప్రదేశ్, హర్యానా రాష్ట్రాలు జోషిడా నుంచి బెదిరింపు మెయిల్స్ అందుకున్న రాష్ట్రాల జాబితాలో ఉన్నాయని పోలీసులు చెప్పారు.

## కుమారుడి మరణ వార్త విని బైక్‌పై వస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన తండ్రి

### యుపిలో విషాదం

**లక్నో, జూన్ 24:** ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో విషాదం చోటుచేసు కుంది. కరెంట్ షాక్‌తో చనిపోయిన మూడేళ్ల కుమారుడిని చూసేందుకు వస్తున్న తండ్రి రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. నిమిషాల వ్యవధిలో చోటుచేసుకున్న ఈ ఘటన ఒక కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. ఉన్నావ్ జిల్లాలోని రసూలాబాద్ గ్రామంలో విష్ణుకుమార్ జైస్వాల్ ఓ ప్రైవేటు ఉద్యోగి. అతని కుమారుడు మూడేళ్ల అయాన్ష్ జైస్వాల్ సోమవారం ఉదయం ఇంట్లో ఆడుకుంటూ వుండగా కరెంటు షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆ బాలుడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడు. అయితే ఈ దుర్ఘటన జరిగిన సమయంలో విష్ణుకుమార్ జైస్వాల్ వేరే చోట పనిచేస్తున్నాడు. కుమారుడి మరణ వార్త తెలిసి బైక్‌పై వేగంగా ఇంటికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ విష్ణుకుమార్ జైస్వాల్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. గంటల వ్యవధిలో తండ్రి, కొడుకులు మరణించడంతో విష్ణుకుమార్ జైస్వాల్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కాగా విష్ణుకుమార్ జైస్వాల్ బైక్‌ను ఢీకొన్న వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు యత్నిస్తున్నారు.



## కాల్పుల విరమణ

# గంటల్లోనే ఉల్లంఘన

### ఇజ్రాయెల్‌పై ఇరాన్ మళ్లీ బాలిస్టిక్ క్షిపణులతో దాడి

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఇరాన్‌ఇజ్రాయెల్ ఘర్షణలకు తెరదించుతూ కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గంటల్లోనే ఉల్లంఘనకు గురైంది. ఒప్పందం అమల్లోకి వచ్చిన రెండు గంటలకే ఇరాన్ తమపై బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసిందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ చర్యకు గట్టిగా బదులిస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ సైనిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్దిసేపటికే ఇరాన్ నుంచి రెండు బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్ గగనతలంలోకి దూసుకువచ్చాయి. ఈ నేపథ్యంలో ఉత్తర ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక సైరన్‌లు మోగించారు. తదుపరి ఆదేశాలు జారీచేసే వరకు ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని అధికారులు సూచనలు జారీచేశారు.

ఈ ఘటనపై ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లం ఘించిన ఇరాన్‌పై కఠినంగా స్పందించాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్)కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. టెహ్రాన్‌లోని అత్యంత కీలకమైన ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేయాలని స్పష్టం చేసినట్లు కాట్జ్ తెలిపారు.

కాల్పుల విరమణకు అంగీకరించినప్పటికీ, ఇరాన్ నుంచి సైనిక ముప్పు పొంచి ఉందని ఇజ్రాయెల్ రక్షణ శాఖ అధికారి ఒకరు ఈ దాడులకు ముందే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తమ వైమానిక దళాన్ని, సైన్యాన్ని పూర్తి అప్రమత్తంగా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరనుందని తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

ఆ తర్వాత ఇరాన్ దీనిపై స్పందిం చిన తీరు కొంత గందరగోళానికి దారితీసింది. తాము ఇంకా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోలేదని చెబుతూనే, సైనిక చర్యలు ముగిశాయనే సంకేతాలు ఇచ్చింది. వెనువెంటనే ఇరుదేశాల మధ్య దాడులు చోటుచేసుకున్నాయి. ఆ తర్వాత కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిం దని ఇరాన్ అధికారికంగా ప్రకటించగా, ట్రంప్ ప్రతిపాదించిన ఒప్పందాన్ని తాము కూడా అంగీకరించినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. అయితే, ఈ ఒప్పందం కొన్ని గంటలకే నీరుగారిపోవడం గమనార్హం.

# బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది.. పరిశీలన జరుగుతోంది

## కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ,జూన్ 24:** అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపారంటూ వస్తున్న వార్తలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఖండించారు. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఫిక్కీ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025 సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపారనేవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎఎఐబి విచారిస్తోందని ఆయన స్పష్టం చేశారు. జూన్ 12న లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ విమానం, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక ప్రయాణికుడు మాత్రమే అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారు.

ప్రమాదస్థలం నుంచి జూన్ 13న బ్లాక్ బాక్స్‌ను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. బ్లాక్ బాక్స్ నుంచి సమాచారాన్ని వెలికితీయడానికి ఎంత సమయం పడుతుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇది సాంకేతిక అంశమని, ఎఎఐబి సరైన పద్ధతులను అనుసరించి విచారణ జరుపుతోందని తెలిపారు. ఎఎఐబిని దర్యాప్తు చేయనివ్వండి, పూర్తి ప్రక్రియను అనుసరించ నివ్వండని ఆయన సూచించారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే, ప్రమాద కారణాలను దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసినట్లు ప్రకటించింది. ప్రమాదానికి ముందుక్షణాల్లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి బ్లాక్ బాక్స్ డీకోడింగ్ చాలా కీలకమని మంత్రి గతంలోనే పేర్కొన్నారు. ప్రస్తుతం ఎఎఐబీ నిపుణులు బ్లాక్ బాక్స్‌లోని డేటాను విశ్లేషించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

## చేతబడి నిషేధ చట్టాన్ని ఏదీ తీసుకురాలేదు

### కేరళ హైకోర్టుకు స్పష్టంచేసిన పినరయి సర్కార్

**తిరువనంతపురం, జూన్ 24:** చేతబడి, క్షుద్ర పూజలు వంటి అమానవీయ కార్యకలాపాలను నిషేధించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక చట్టాన్ని రూపొందించే ప్రతిపాదనపై కేరళలోని వామపక్ష ప్రభుత్వం వెనక్కితగ్గింది. ఈ తరహా కార్యకలాపాలను నిషేధిస్తూ చట్టాన్ని తీసుకురావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం కేరళ హైకోర్టుకు మంగళవారం స్పష్టం చేసింది. తమ విధానపరమైన నిర్ణయంలో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం ఈ మేరకు తీర్మానించినట్లు ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. బ్లాక్ మ్యాజిక్‌ను నిషేధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని రూపొందిస్తోందా లేదా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంగా ప్రభుత్వం ఈ వివరాలను వెల్లడించింది. చీఫ్ జస్టిస్ నితిన్ జామ్‌దార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిల్‌ను విచారించింది. బ్లాక్‌మ్యాజిక్ వంటి చర్యలను నిషేధించడానికి ఒక వ చట్టాన్ని రూపొందించినట్లు పిటిషనర్ తన పిల్‌లో ప్రస్తావించారు. అయితే, ఈ ముసాయిదాపై మంత్రివర్గంలో విస్తృతంగా చర్చించిన అనంతరం, 2023 జూలై 5వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో దీనికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. పిటిషనర్ లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ముసాయిదాను చట్టంగా మార్చాలని శాసనసభ సభ్యులపై ఒత్తిడి తీసుకురాలేమని వ్యాఖ్యానించింది. ఒకవేళ ప్రత్యేక చట్టం తీసుకురాని పక్షంలో, చేతబడి, క్షుద్రపూజల వంటి అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని ప్రభు త్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల తరహాలో చేతబడిని నిషేధిస్తూ కఠినమైన చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తూ కేరళ యుక్తివాది సంఘం ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలుచేసింది. రాష్ట్రంలో ఇలాంటి మూఢనమ్మకాలు, అమానవీయ చర్యలను అరికట్టాలని వారు కోరారు.

## రాహుల్ లండన్ ప్రయాణంపై దుమారం!

**న్యూఢిల్లీ,జూన్ 24:** కాంగ్రెస్ అగ్రనేత, రాయ్ బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ విదేశీ పర్యటన మరోసారి రాజకీయ దుమారానికి దారితీసింది. ఆయన ప్రస్తుతం లండన్‌లో ఉన్నారని, తన మేనకోడలి గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్లారని కాంగ్రెస్ పార్టీ మంగళవారం వెల్లడించింది. అయితే, రాహుల్ గాంధీ తరచూ విదేశాలకు వెళ్లడంపై, ఆ వివరాలు గోప్యంగా ఉంచడంపై బిజెపి తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ పరిణామంతో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. బిజెపి ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల తీరును తప్పుబడుతూ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. "రాహుల్ గాంధీ గత వారమే ఓ రహస్య విదేశీ పర్యటన ముగించుకువచ్చారు. ఇప్పుడు మళ్లీ మరో అజ్ఞాత ప్రదేశానికి విదేశాలకు వెళ్లారని మాలవీయ తన పోస్ట్‌లో ఆరోపించారు. ఈ తరచూ అదృశ్యమవ్వడాలు ఎందుకు? దేశానికి దూరంగా ఆయనను అంతగా ఆకర్షిస్తున్న విషయం ఏమిటి? లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా, భారత ప్రజలకు ఆయన ఈ విషయాలపై సమాధానం చెప్పితీరాలని అమిత్ మాలవీయ డిమాండ్ చేశారు. మాలవీయ చేసిన విమర్శలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా, బీజేపీ ఆరోపణలను ఖండిస్తూ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)పై ఎదురుదాడికి దిగారు. ప్రధానమంత్రి కార్యాలయం ఎప్పటిలాగే తన నీచమైన కుయుక్తులకు పాల్పడుతోంది. వారికి అంతకు మించి ఏమీ తెలియదని పవన్ ఖేరా ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

# మరో కొత్త తరహా సైబర్ నేరం

## - ఆస్తి పన్ను చెల్లించాలని కమిషనర్ పేరిట ఫేక్ కాల్స్

## - స్కానర్ పంపి డబ్బు వసూలుకు ప్రయత్నం

**చిత్తూరు, జూన్ 24 ప్రభాతవార్త:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరో కొత్త సైబర్ నేరం పురుడు పోసుకుంది. ఇప్పటికే సైబర్ నేరగాళ్ళు ప్రజలను ఎలాగోలా బుట్టలో వేసుకుని వారి నుండి డబ్బులు దండుకుంటుండగా చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపల్ కమిషనర్ పేరిట ప్రజలకు ఫోన్ చేసి ఆస్తి పన్ను చెల్లించాలని సైబర్ నేరగాళ్ళు పరిషాన్ లో వడేస్తున్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు, ట్రేడ్ వర్తకులు ఆస్తి, ట్రేడ్ లైసెన్స్ పన్నులను చెల్లించాల్సి వుంటుంది. అయితే ఈ మధ్య నేరుగా ప్రజలు, ట్రేడ్ లైసెన్స్ దారులకు సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి ఎందుకు ఇంకా మీరు ఆస్తి, ట్రేడ్ లైసెన్స్ పన్ను చెల్లించలేదు. ఇప్పటికిప్పుడు చెల్లిస్తే మీకు అపరాధ రుసుం వుండదు. ఆలస్యం చేస్తే పెద్ద మొత్తంలో అపరాధ రుసుం చెల్లించాల్సి వుంటుందని ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. మీ ఫోన్ కు ఒక స్కానర్ పంపుతున్నాము. ఆ స్కానర్ ద్వారా డబ్బులు చెల్లించాలని ట్రేడ్ లైసెన్స్ దారులు, ఆస్తి పన్ను చెల్లింపు దారులను బెదిరిస్తున్నారు. ఇలా అనునిత్యం ఆస్తి, ట్రేడ్ లైసెన్స్ పన్నులు చెల్లించాలని ఎవరికో ఫోన్ చేసి వాట్సాప్ లో స్కానర్ ద్వారా పన్ను చెల్లించి ఆపరేటర్ ను కలవాల్సిందిగా చెప్పడంతో కొంతమంది ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ తాను పన్నులు చెల్లించాలని ఎందుకు ఫోన్ చేస్తాను, ఇదంతా సైబర్ నేరగాళ్ళ పనులని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పన్ను చెల్లింపు దారులు అప్రమత్తంగా వుండాలి: కమిషనర్ నరసింహప్రసాద్ చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి, ట్రేడ్ లైసెన్స్ పన్నులు చెల్లించే వారు సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా వుండాలని మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్ అన్నారు. తన పేరుతో ఫేక్ ఫోన్ కాల్స్ చేసి కొంతమంది స్కానర్ ద్వారా డబ్బులు చెల్లించాలని మెసేజ్ లు పంపుతున్నారన్నారు. పన్నులు చెల్లించాలని కమిషనర్ నేరుగా ఎవరికి ఫోన్ చేయరని, అలాగే స్కానర్ కు డబ్బులు పంపమని చెప్పే అవకాశం లేదన్నారు. అయితే నగర పాలక సంస్థ పరిధిలోని పలువురు ఆస్తి, ట్రేడ్ లైసెన్స్ దారులకు సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి కమిషనర్ మాట్లాడుతున్నా! పన్నులు ఎందుకు చెల్లించలేదు! టాక్స్ కట్టాలని మీకు తెలియదా! స్కానర్ లో డబ్బులు చెల్లించి ఆపరేటర్ ను కలవండి! అంటూ హడావుడి చేస్తూ స్కానర్ కోడ్ ను వాట్సాప్ ద్వారా పంపుతున్నారన్నారు. పలు రకాల నెంబర్ల నుండి ఈ ఫోన్ కాల్స్ వస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.



# బిజెపిని ప్రశ్నించే దమ్ము ధైర్యం ఎవరికీ లేదా : వైఎస్ షర్మిల

**నెల్లూరు రూరల్, జూన్ 24, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అప్పులు ఇస్తుంది గాని విభజన హామీలను అందించడం లేదని వైఎస్ షర్మిల చెప్పారు. నెల్లూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అభివృద్ధి మొత్తం కేంద్రం ప్రభుత్వం అయినా వివిధ సంస్థల ద్వారా అప్పులు ఇస్తున్నారే గాని ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్క మేలు చేసింది ఏమీ లేదని ఆమె అన్నారు. ఢిల్లీని తలపించి రాజధానిని నిర్మిస్తామని చెప్పిన కేంద్రం మాటలు నీటి మీద బుడగల్ల మారాయి అన్నారు. విశాఖ స్టీల్ విషయంలో కూడా కేంద్రం ఎప్పుడు ప్రైవేటీకరణ చేస్తుందో అని భయంతో కార్మికులు ఉన్నారని ఆమె అన్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారితో స్నేహం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఏడాది పాలన పూర్తయిన వారి సొంత డబ్బు కొట్టుకునేందుకు మీటింగులు పెడుతున్నారే కానీ ప్రజలకు ఈ ఏడాది పాలనలో ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది డబల్ ఇంజన్ అన్నారు కానీ ఇప్పుడు ట్రబుల్ ఇంజన్ మారిందని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏదాది కాలంలో నెరవేర్చిన పరిస్థితి లేదన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఎలా నెరవేరుస్తారో ప్రజలకు బదులు ఇవ్వాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఆ ఊసే లేదన్నారు. తల్లికి వందనం ఎప్పటికీ ఎవరికీ అంత లేదని ఆమె చెప్పారు. నిరుద్యోగ భృతి గత ప్రభుత్వంలో చంద్రబాబు హామీ ఇచ్చి ఎగ్గొట్టారని ఇప్పుడు కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా అని ఆమె ప్రశ్నించారు. మరోవైపు కరెంటు బిల్లులు పెంచి ప్రజల నెత్తిపై మరో భారం మోపారని చెప్పారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏ విధంగా మేలు చేస్తుందో చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని కాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు.

# కావలి రైల్వేస్టేషన్‌లో గంజాయి స్వాధీనం : ఇద్దరు అరెస్ట్



**కావలిరూరల్, జూన్24 ప్రభాతవార్త** కావలి రైల్వేస్టేషన్‌లో గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులనునుండి 15.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగిందని జిఆర్‌పి గుంతకల్ జిల్లా ఎన్‌డిపిఎస్ కేసుల నూడల్ అధికారి, నెల్లూరు డిఎస్‌ఆర్‌పి జి.మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా కావలి జిఆర్‌పి స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌ఆర్‌పి గుంతకల్, విజయవాడ రైల్వే డిఐజి సత్యఏసుబాబు ఆదేశాల మేరకు నెల్లూరు రైల్వే సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎ.సుధాకర్ ఆధ్వర్యంలో నెల్లూరు, కావలి, గూడూరు రైల్వేస్టేషన్‌లలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో జూన్ 23వ తేది మధ్యాహ్నం 12:30 గంటలకు నెల్లూరు, కావలి, గూడూరు రైల్వేస్టేషన్‌లలో ఒకేసారి తనిఖీలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఒరిస్సా వైపు నుండి వచ్చే రైళ్లలో, ప్లాట్‌ఫామ్‌లపై తనిఖీలు ముమ్మరం చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కావలి రైల్వేస్టేషన్ ఉత్తరదిశలో తనిఖీలు చేస్తుండగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. తమిళనాడు రాష్ట్ర తిరుచ్చిరాపల్లి, రామ్‌జినగర్, మిల్ కాలనీలో నివాసముంటున్న తవా మణిని, బీహార్ రాష్ట్రానికి చెందిన పాట్నా, బైకట్‌పూర్, గోవిందపూర్ టోలాలో నివాసముంటున్న సూరజ్‌కుమార్‌ల నుండి నెల్లూరు రైల్వే సి.ఐ ఎ.సుధాకర్ 15.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్‌చేసి కేసు నమోదు చేయునిమిత్తం కావలి ఆర్‌పిఎస్‌ఐకి ఇవ్వగా కావలి జిఆర్‌పిఎస్ సబ్‌ఇన్స్‌పెక్టర్ రమాదేవి కేసు నమోదు చేయడం జరిగింది. నెల్లూరు రైల్వే సి.ఐ ఎ.సుధాకర్ తదుపరి దర్యాప్తు చేపడుతున్నారని తెలిపారు. ప్రయాణికుల భద్రత, అక్రమ రవాణాలు నిరోధించుటకు రైల్వేపరిధిలో నిరంతరం తనిఖీలలో డాగ్‌స్క్వాడ్, బాంబ్ డిస్పోజర్ టీమ్‌లను వినియోగిస్తుండడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్‌ల సహాయంతో నిఘా కొనసాగిస్తుండడం, స్థానిక పోలీసుబలగాలను నిరవధికంగా వినియోగిస్తుండడం జరుగుతుందని తెలిపారు. అక్రమ రవాణా, నిషిద్ధ వస్తువులు తరలింపును నిరోధించేందుకు రైల్వే పోలీసుశాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ప్రయాణికుల ప్రాపర్టీ, భద్రత అవేర్‌నెస్ క్యాంపులు నిర్వహిస్తుండడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో నెల్లూరు రైల్వే సి.ఐ ఎ.సుధాకర్, నెల్లూరు ఆర్‌పిఎస్‌ఐ హరిచందన, ఆర్‌పిసి-606 రవి, ఆర్‌పిసి-67 వెంకటేశ్వర్లు, ఎఆర్‌పిసి-1413 మణికంఠ, ఆర్‌పిసి-992 మనోహర్‌లను ఎస్‌ఆర్‌పి గుంతకల్, నెల్లూరు డిఎస్‌ఆర్‌పి జి.మురళీధర్ అభినందించడం జరిగింది.

# దుర్గమ్మ ఆలయంలో ఇఒ చర్యలతో మారిన పనితీరు

**ఇంద్రకీలాద్రి, జూన్ 24, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ప్రతిరోజూ ఉదయాన్నే విధులు ప్రారంభించే ముందు, ముగిసేటప్పుడు గూగుల్‌జిపిఎస్ కెమేరా లోకేషన్, టైంతో కలిసి వున్న ఫోటో నిర్ధారణ పంపాలని ఇఒ వికె శీనా నాయక్ ఇచ్చిన ఆదేశాల మేరకు పనితీరు మెరుగు పడింది. సెక్యూరిటీ, శానిటేషన్ కోసం నియమించిన సిబ్బంది అంటెండెన్స్ కోసం ప్రయోగాత్మకంగా పదిరోజుల నుండి తాము చేపట్టిన విధానాలతో మంచి ఫలితాలు వచ్చాయని ఇకపై ఇదేవిధానం కొనసాగిస్తామని ఇఒ తెలిపారు. 300 మంది పారిశుద్ధ్య, దేవస్థానంభద్రత సిబ్బంది ని కాంట్రాక్టర్ ద్వారా పనిచేయిస్తున్నామన్నారు . అలాగే దుర్గాఘాట్లో కూడా పరిశుభ్రతమెరుగుపడిందన్నారు.

# ఊటూరు వద్ద ట్రాక్టర్ బోల్తా : 10మందికి గాయాలు - ఇద్దరి పరిస్థితి విషమం



**చౌడేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త** ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడి 10మందికిగా గాయాలు కాగా వారిలో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. చిత్తూరు జిల్లా సోమల మండలం బోనమందకు చెందిన 11మంది శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ దర్శనానికి ట్రాక్టర్‌పై వచ్చారు. దర్శనాంతరం ఇంటికి తిరుగుముఖం పట్టారు. చౌడేపల్లి-బోయకొండ ప్రధాన రహదారిలో ఊటూరు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే వున్న పొలాల్లోకి వెళ్ళింది. దీంతో ట్రాలీ బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న గంగాదేవి(44), నందిని(35), భవానీ(30), కీర్తన(4), ఖుషీ(5) మరో 5గురికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారందరినీ స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడ గంగాదేవి, నందినిల ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చిన్నారులతో సహా క్షతగాత్రులను 108సేవల ద్వారా మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న వెంటనే ఎస్ఐ నాగేశ్వరరావు సిబ్బందితో తరలివెళ్ళి సహాయక చర్యలు చేపట్టారు.

# అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 24, ప్రభాతవార్త** మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆమె ఇటీవల ఇందుకూరుపేట మండలం, కుడితిపాలెం కాకర్ల దిబ్బలో పది సంవత్సరాల బాలిక చెంచమ్మ పై అమానుషంగా వాతలు పెట్టడం జరిగింది. అలాగే కనుపర్తిపాడు వద్ద ఎనిమిది సంవత్సరాల బాలికపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిమిత్తం స్థానిక అపోలో హాస్పిటల్, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉన్న వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 10 సంవత్సరంలో చంచమ్మను వారి తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తమై దూర ప్రదేశానికి వెళుతూ తెలిసిన వారి దగ్గర ఉంచడం జరిగిందని, అయితే వారి పక్కింట్లో సెల్ ఫోన్ దొంగతనం జరిగిందనే నేపథ్యంలో మూఢనమ్మకాలకు పోయి జ్యోతిష్యులు (అంజనం వంటి వాటిని) మాట విని పక్కింట్లోని చిన్న పాప దొంగిలించిందని అభూత కల్పనని సృష్టించి ఆ అమ్మాయిని చిత్రహింసలు గురి చేయడం జరిగిందన్నారు. దీనిపై ఐదుగురు నిందితుల్లో నలుగురిని గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా కనుపర్తిపాడులో జరిగిన అగాయిత్యానికి సంబంధించి నిందితుడిని తక్షణమే పోలీసులు అరెస్టు జరిగిందని, ఈ విషయంలో చిన్నారి బాలిక చూపిన తెగువ అభినందనీయమని తెలిపారు. చిన్నప్పటినుండే చిన్నపిల్లలకు బాడ్ టచ్, గుడ్ టచ్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తండ్రి ,తాత వయసున్న వాళ్లు కూడా నేరుగా మాట్లాడక చిన్నపిల్లలతో కిందకి చూసి మాట్లాడడం ఆనవాయితీ అయిపోయిందని ఇటువంటి పరిస్థితులు మారాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఫోక్సో చట్టం చాలా కఠినమైనదని ఆమె అన్నారు. నిందితులను శిక్షించే విషయంలో రాజకీయాలకతీతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ మరియు అవగాహన ఇప్పించడం జరుగుతుందన్నారు.

# ప్రచార ఆర్భాటం తప్ప డబుల్ ఇంజన్ ప్రభుత్వం సాధించిందేమీ లేదు - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**విజయవాడ,జూన్24,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలపై భారాలు, కార్పొరేట్లకు వరాలు ఇస్తూ ఏడాది కూటమి పాలన తలకిందులుగా నడుస్తోందని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. సూపర్ సిక్స్ సహా హామీల వైఫల్యం, ప్రజలపై విద్యుత్, పన్నుల భారాలు, గిట్టుబాటు ధరలు, కనీస వేతనాలు అమలు చేయకపోవడవంతో ప్రజలు అసంతృప్తి పెరుగుతుందని చెప్పారు. మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా చంద్రబాబు ప్రజెంటేషన్‌పై ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ గత మూడు మాసాల్లో మూడు సార్లు రాష్ట్రాన్ని సందర్శించారని ఏ ఒక్క సభలో కూడా రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునేలా ఒక్క మాట కూడా చెప్పలేదని ఎత్తి చూపారు. ఈ సభల్లో ఒకరినొకరు పోటీలుపడి పొగుడుకోడానికే సరిపోయిందన్నారు. ప్రచార ఆర్భాటం తప్ప డబుల్ ఇంజన్ సర్కారు సాధించిందేమీ లేదని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజలను ఒప్పించాల్సింది పోయి వారిని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి మహానాడులో కార్యకర్తలే ముఖ్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలనపై జరిగిన సమావేశంలో అధికారులే ముఖ్యమంటూ ప్రకటించారని, ఇలాంటి గందరగోళ ప్రకటనలతో ప్రజలను భ్రమింపజేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. తొలి అడుగు 4.1 అని ప్రచారం చేస్తున్నారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడికి ఇది 15వ సంవత్సరమని, 2014 తరువాత సంవత్సరంలోనే, అనుభవం ఉన్న చంద్రబాబులో కాలానుగుణ మార్పు ఆగిపోయిందని తెలిపారు. 2015లో ఐక్యరాజ్యసమితి రూపొందించిన సుస్థిరాభివృద్ధి సూచికలను (ఎస్‌డిజి) ఆయన పరిగణలోకి తీసుకోకుండా జిడిపి అంటూ పాత పాటే పాడుతున్నారన్నారు. అభివృద్ధి అంటే జిడిపిలు కాదని, ఎస్‌డిజి(సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు)లని ఐక్యరాజ్యసమితి 17 అంశాలను ప్రస్తావించిందని సుదూరంలో ఉన్నామని పేర్కొన్నారు.

అభివృద్ధికి సుస్థిర అభివృద్ధికి చాలా తేడా ఉందని వివరించారు.

ఎస్‌డిజిలో దేశం 109వ స్థానంలో ఉండగా రాష్ట్రం 10వ స్థానంలో ఉందన్నారు. అలాగే డీప్‌టెక్, క్వాంటమ్‌వ్యాలీ, ఎఐ అంటున్నారని, ఈ విషయంలోనూ చైనా, అమెరికాతోపాటు ప్రపంచంలో చాలా దేశాలను అందుకోలేనంత దూరంలో ఉన్నామని పేర్కొన్నారు.

# నేడు లాసెట్ ఫలితాలు విడుదల

## పరీక్షకు79శాతం మంది హాజరు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో యుజి, పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2025, పిజి లాసెట్-2025 పరీక్ష ఫలితాలను నేడు(బుధవారం) విడుదల చేయనున్నారు. నేడు మధ్యాహ్నం 3,30 గంటలకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. ప్రశాంతంగా జరిగింది. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఉస్మానియా విసి ప్రొఫెసర్ ఎం కుమార్ ఫలితాలను విడుదల చేయనున్నారు. పరీక్షకి 79.02 శాతం మంది హాజరయ్యారు. పరీక్షకి 57,715 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 45,609 మంది హాజరయ్యారు.మూడు సెషన్‌లలో పరీక్షను నిర్వ హించారు. ఈ నెల 6న ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు మూడు సంవత్సరాల లా కోర్సులో ప్రవేశ పరీక్షను నిర్వహించగా.. దరఖాస్తు చేసుకున్న 20,719 మందిలో 16,109 మంది(77.75శాతం) పరీక్షలకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు 5 వరకు నిర్వహించిన పరీక్షకు 20,491 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 16,009 మంది(78.13 శాతం) మంది హాజరయ్యారు. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సుతోపాటు పిజిలా కోర్సులో ప్రవేశాల పరీక్షను సాయంత్రం 4నుంచి 5.30గంటల వరకు నిర్వహించగా ఇందుకు 16,505 మంది దరఖాస్తుచేసుకోగా వారిలో 13,491మంది(81.74శాతం) హాజరయ్యారు.

# డ్రగ్స్ అమ్మకాలతో ఊడిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగం

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** బిటెక్ పూర్తి చేసికుని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ జీవితాన్ని సార్థకత చేసుకుని ఎదగాల్సిన ఒక సాఫ్ట్‌వేర్‌ఉద్యోగి డ్రగ్స్‌కు అలవాటుపడి అమ్మకాలకుదిగి కటకటాల పాలయ్యాడు. ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశంజిల్లా దర్శి ప్రాంతానికి చెందిన వి.వెంకట జగదీశ్వర్‌రెడ్డి (25)సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాజేంద్రనగర్ మండలం మైలార్‌దేవులపల్లి ప్రాంతం మైఫిల్ హోటల్ సమీపంలో డ్రగ్స్‌ను తీసుకు వెళ్తుండగా డిటిఎఫ్ సీఐ ప్రవీణ్‌కుమార్ ఆయన సిబ్బంది కలిసి మంగళవారం పట్టుకున్నారు. నిందితుడి వద్ద 23.3 ఎండిఎంఏ డ్రగ్స్,సెల్ ఫోను, నిందితుడు వద్ద ఉన్న టువంటి బైకును కూడా స్వాధీనం చేసుకున్నారు.బీటెక్ చదివి బెంగళూరులో కాట్నీవెల్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ బెంగళూరులో డ్రగ్స్‌కి అలవాటు పడ్డాడు. బెంగళూరుకు చెందిన సైఫ్ షరీఫ్ అనే వ్యక్తి వద్ద రూ.1500 ఒక గ్రాము చొప్పున ఎండిఎంఏ డ్రగ్స్‌ను కొనుగోలు చేసి హైద రాబాదులో రూ.5వేల నుంచి8 వేలవరకు గ్రామ చొప్పున అమ్మకాలు జరుపు కుంటున్నాడు.ఈ మధ్యనే ఎండిఎం డ్రగ్స్‌అమ్మకాలు జరుపుతూ ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చి కండిషన్ మెయిల్ పై జీవి స్తున్నాడు.మళ్లీ ఎండిఎం డ్రగ్స్‌తో మంగళవారం డిటిఎఫ్ శంషాబాద్ టీంకు పట్టుబడి మరో మారు కటకటాలకు వెళ్లాల్సి వచ్చింది.డ్రగ్స్ అమ్మకాలతో మొదటగా ఉప్పల్లో పట్టుబడడంతో చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పోయింది.జైలుకు వెళ్లి వచ్చి కండిషన్ బెయిల్‌పై జీవితంలో పరివర్తనతో జీవించాల్సి ఉండగా తిరిగి మళ్లీ అదే డ్రగ్స్‌ను తీసుకొని వచ్చి హైదరాబాదులో అమ్మకాలు జరుపుతున్న జగదీశ్వర్‌రెడ్డిని డిటిఎఫ్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బంది కలిసి పట్టుకున్నారు.కేసు పూర్వపరాలను శంషాబాద్ ఎస్సై శ్రీనివాసరెడ్డి, శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో పోలీస్ వివరించారు.డ్రగ్స్‌ను పట్టుకున్న ప్రవీణ్ కుమార్ బృందాన్ని ఎక్సైజ్ ఎఫ్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్,శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణప్రియలను అభినందించారు.

# కోలీవుడ్ నటుడు శ్రీరాంకు రిమాండ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** డ్రగ్స్ కేసులో అరెస్టయిన కోలీవుడ్ నటుడు శ్రీకాంత్ అలియాస్ శ్రీరాంకు చెన్నైలోని ఎగ్మోర్ 14వ మెట్రోపాలిటన్ కోర్టు రెండు వారాల రిమాండు విధించింది. సోమవారం శ్రీరాంను డ్రగ్స్ కేసులో చెన్నై నార్కోటిక్ విభాగం పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. ఎఐడిఎంకె నేత ప్రసాద్ నుంచి శ్రీరాం పలుమార్లు కొకైన్ ఖరీదు చేయడంతో పాటు తరచూ వాడేవాడని పోలీసులకు అందిన సమాచారం మేరకు నార్కోటిక్ విభాగం అధి కారులు దాడి చేయడం విదితమే. ఈ కేసులో నటుడు శ్రీరాంతో పాటు ప్రసాద్, మరో ముగ్గురు రౌడీషీటర్లను నార్కోటిక్ విభాగం పోలీసులు అరెస్టు చేశారు. శ్రీరాంను వైద్య పరీక్షలకు తరలించి అతను డ్రగ్స్ వాడినట్లు తేలిన తరువాత అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రసాద్‌తో పాటు రౌడీల అరెస్టు కంటే నటుడు శ్రీరాం అరెస్టు సంచలనం రేపింది. కోలీవుడ్‌తో పాటు దక్షిణాది చిత్రాల్లో నటుడుగా పేరుగాంచిన శ్రీరాం పలు విజయవంతమైన చిత్రాల్లో నటించాడు. వీరిని సోమవారం రాత్రి ఎగ్మోర్ 14వ మెట్రోపాలిటన్ కోర్టులో హాజరు పరచగా వీరికి రెండు వారాల రిమాండు విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. అనంతరం వీరిని చైన్నై సెంట్రల్ జైలుకు తరలించారు.

**నేడు డ్రగ్స్ అమ్మలేదు,వాడాను తప్పే: శ్రీరాం వెల్లడి:** ఇదిలావుండగా డ్రగ్స్ కేసులో అరెస్టయిన కోలీవుడ్ నటుడు శ్రీరాం మీడియాతో మాట్లాడుతూ ఒక సెల బ్రటీగా తాను మాదకద్రవ్యాలను వాడడం తప్పేనని అంగీకరించారు.

అయితే తాను డ్రగ్స్ స్మగ్లర్‌ను కాదని, ఎవరికీ అమ్మలేదని, కేవలం కొందరి వద్ద కొని వాడానని, ఇలా చేయడం కూడా తప్పేనని అతను తెలిపాడు.

# శంకరయ్య కుటుంబానికి రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

## రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**హైదరాబాద్ జూన్ 24 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి పెండింగ్ బిల్లులు అందక మాజీసర్పంచులు పడుతున్న బాధలు వర్ణనాతీతమని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని వాపోయారు.జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలం, బి బి రాజు పల్లి మాజీ సర్పంచ్ తన గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి సుమారు 10 లక్షల వరకు అప్పుల పాలయ్యాడన్నారు.పెండింగ్ బిల్లుల విడుదలకు అధికారుల,ప్రభుత్వ పెద్దలచుట్టూ ఎన్నిప్రదక్షిణలు చేసిన ఫలితం దక్కకపోవడంతో తీవ్రమనస్థాపానికి గురై పురుగులమందు తాగిఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సర్పంచులు చేసిన పనులకు మాత్రమే బిల్లులు అడుగుతున్నారని, ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా నేటికీ బిల్లులు అందక ఎందరో సర్పంచులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.దాసరి శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మృతుడి కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి :మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్:** దాసరి శంకరయ్య సర్పంచ్ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమై వారి ఆత్మహత్యలకు పరోక్షంగా కారణమైందని ఆయన ఆరోపించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బీబీరాజ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య(55),రూ.10లక్షలు అప్పు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేశాడని, దాదాపు రెండేళ్లు గడుస్తున్నా అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు విడుదల చేయక పోవడంతోఅప్పు ఇచ్చిన వారి ఒత్తిడి తట్టుకోలేక, తన మామిడి తోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్యచేసుకున్నాడని ఆయన ఆరోపించారు.

# రాష్ట్రంలో పెరిగిన వ్యవసాయ రుణాలు

## కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ లో వ్యవసాయ రుణాలు భారీగా పెరిగాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. 2014లో వ్యవసాయ రుణాల మొత్తం రూ.27,676 కోట్లు కాగా, ఇప్పుడది 2024-25 నాటికి రూ.1,37,346 కోట్లకు పెరిగిందన్నారు. ఈ మేరకు బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ 11 ఏళ్లలో వ్యవసాయ రుణాలు 5 రెట్లు పెరిగాయన్నారు. రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ ప్రక్రియ ఇప్పటికీ ఇంకా పూర్తిగా అమలుకాలేదని చెప్పారు. ఈవిధంగానే తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సుమారు 15 వేల మంది అర్హులైన రైతులు ఉన్నప్పటికీ, వారి ఖాతాల్లో నిధులు జమచేయలేదని వివరించారు. రూ.లక్ష లోపు వ్యవసాయ రుణాలు తీసుకున్న లక్షలాది మందికి ఇప్పటికీ రుణమాఫీ అమలు కాలేదని చెప్పారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆయా బ్యాంకుల నుండి స్పష్టమైన సమాచారం సేకరించి, రైతులందరికీ రుణమాఫీ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రుణమాఫీ అమలు అంశాన్ని వేగవంతం చేయాలని బ్యాంకర్లకు దిశానిర్దేశం చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో బ్యాంకింగ్ సేవల విస్తరణ వేగంగా జరిగిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

# పాస్‌పోర్టు దరఖాస్తుల పరిశీలనలో తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానం

## ఢిల్లీలో అవార్డు అందుకున్న శివధర్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** పాస్‌పోర్టుల దరఖాస్తుల పోలీసు ధృవీకరణ ప్రక్రియలో 2024-2025 ఏడాదికిగానూ అగ్రస్థానంలో నిలిచిన తెలంగా ణ పోలీసుశాఖ తరపున నిఘా విభాగం బాస్ శివధర్ రెడ్డి మంగళవారం కేంద్రం నుంచి సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్ అవార్డును అందుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాస్‌పోర్టు సేవా దివస్ పురస్కరించుకుని విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరెటా నుంచి ఈ అవార్డును అందుకున్నారు. 2024-2025 ఏడాదికిగానూ తెలంగాణలో ఎనిమిది లక్షల ఆరు వేల 684పాస్‌పోర్టు దరఖాస్తుల ధృవీకరణను పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. సగటున పాస్‌పోర్టు దరఖాస్తుల పరిశీలనకు వారం రోజుల తక్కువ సమయం తీసుకోవడం ద్వారా తెలంగాణ పోలీసుశాఖ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. ఇందుకోసం పోలీసుశాఖ రూపొందించిన సత్యాపన్, వెరిఫాస్ట్ సాఫ్ట్‌వేర్‌లు కీలకపాత్ర వహించాయి.

ఈ సాఫ్ట్‌వేర్ వల్ల దరఖాసు ్తదారుల్లో ఎవరైనా నేరగాళ్లు వుంటే గుర్తించేందుకు వీలుంటుంది. 2014 నుంచి ఇప్పటివరకు పాస్‌పోర్టుల దరఖాస్తుల పరిశీలన విషయంలో ఆరుసార్లు ఉత్తమ అవార్డులను అందుకుంది. కాగా పాస్‌పోర్టుల దరఖాస్తుల పరిశీలన విషయంలో రాష్ట్ర పోలీసు శాఖ ఉత్తమ అవార్డుడు అందుకోవడం పట్ల డిజిపి జితేందర్ సంతోషం వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా నిఘా విభాగం సిబ్బందితో పాటు ఆయా జిల్లాల స్పెషల్ బ్రాంచి సిబ్బందిని ఆయన అభినందించారు.

## మీ సేవతో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి ఇసుక

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఈగవర్నెన్స్ వేదికైన మీసేవా, ఇసుక బుకింగ్ సేవలను ఆన్‌లైన్‌లో ప్రారంభించింది. ఈ కొత్త సేవ వినియోగదారులకు సౌలభ్యమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన ఇసుక సరఫరా విధానాన్ని అందిస్తుంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సేవ, పౌరులు ఇంటి నుంచి లేదా కార్యాలయం నుంచి ఇసుకను బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తుంది. ఈ విధానం వ్యక్తిగత వినియోగదారులతో పాటు నిర్మాణ రంగానికి సరఫరా గొలుసును సులభతరం చేస్తుంది. మీసేవా ఇటీవల 20 కోట్ల సఫల లావాదేవీల మైలురాయిని అధిగమించిన సందర్భంలో ఈ కొత్త సేవ ప్రవేశపెట్టింది. ఈ కొత్తఆన్‌లైన్ విధానం ఇసుక బుకింగ్‌ను పూర్తిగా డిజిటలైజ్ చేసి, అక్రమాలు, జాప్యాన్నితగ్గిస్తుంది. ఈ సేవ ద్వారా పౌరులు వాహనం రకం, ఇసుక పరిమాణం, స్టాక్‌యార్డ్ (ఇసుక రీచ్)వినియోగ ప్రయోజనం, డెలివరీ తేదీని ఎంచుకోవచ్చు. ఆన్‌లైన్ చెల్లింపు ద్వారా బుకింగ్ పూర్తి చేసుకోవచ్చు, ఇసుక సరఫరా నేరుగా పేర్కొన్న చిరునామాకు చేరుతుంది. ఈసేవలను సద్వినియోగం చేసుకునేందుకు వినియోగదారులు సమీపంలోని మీసేవా కేంద్రాన్ని సంప్రదించాలి.

అక్కడ గ్రామీణ స్థాయి వ్యాపారి(విఎల్ఈ) వినియోగదారుని మొబైల్ నంబర్‌తో అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేస్తా రు. నమోదు పూర్తయిన తర్వాత, వినియోగ దారుని డెలివరీ వివరాలు (చిరునామా, ల్యాండ్ మార్క్, జిల్లా, మండలం, గ్రామం లేదా సమీప కాలనీ, పిన్ కోడ్)అందించాలి. అనంతరం వాహనం రకం, ఇసుక పరిమాణం, స్టాక్‌యార్డ్, వినియోగ ప్రయోజనం, డెలివరీ తేదీని ఎంచుకుని, ఆన్‌లైన్ చెల్లింపుతో బుకింగ్‌పూర్తి చేయవచ్చు. వివిధ ప్రభుత్వ, యుటిలిటీ సేవలను అందిస్తూ ప్రజలకు సులభతరమైన సేవలను అందించే మీసేవా, ఇసుక బుకింగ్‌ను చేర్చడంతో తన పరిధిని మరింత విస్తరించింది. ఈ సేవ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్మాణ కార్యకలా పాల్లో నిమగ్నమైన వారికి ప్రత్యేకంగా ఈ ఆన్‌లైన్ సేవ ఉపయోగపడుతుంది.

# లక్షపైగా ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్

### చురుకుగా సాగుతున్న నిర్మాణాలు

### ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం

### రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు దాదాపు3 లక్షలఇండ్లు మంజూరు చేయగా ఇందులో 2.37లక్షల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందచేశామని, 1.03 లక్షల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని వివిధ దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. మంగళవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ నెల 23వతేదీ వరకు గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ఎంసి) మినహా రాష్ట్రంలోని95 నియోజకవర్గాలకు గాను 88 నియోజకవర్గాలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ పూర్తైందని, వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని గ్రౌండింగైన ఇండ్లను వీలైనంత త్వరగా బేస్మెంట్ పనులు పూర్తి చేసుకునేలా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్‌లో సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, హనుమకొండ, వికారాబాద్, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మరింత మెరుగు పడాలని, తక్షణమే ఆయా జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని, అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఒక్కో ఇంటి కోసం 40మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తోందని, దీన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులు పొందే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నామన్నారు. బేస్‌మెంట్ పూర్తైయిన తర్వాత లక్షరూపాయలు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామన్నారు. ఇంటి స్థలాలులేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2బిహెచ్‌కె ఇండ్లను కేటాయించాలని, మొండిగోడలతో ఉన్న 2బిహెచ్‌కె ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రానిపక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకోవడానికి రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే అందిస్తుం దన్నారు. ప్రధానంగా 2బిహెచ్‌కె అసంపూర్తిగా ఉన్న జీహెచ్ఎంసి, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.

## నేటి నుంచి 29 వరకు

## చేతి వృత్తుల వస్తు ప్రదర్శన, అమ్మకం

### బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల ఉత్సవాల సందర్భంగా చేతివృత్తుల ప్రదర్శనను చేపట్టాలని బిసి సంక్షేమ శాఖ నిర్ణయించింది. నేటి(బుధవారం) నుంచి చేతివృత్తుల వస్తు ప్రదర్శన శాలను ఏర్పాటు చేయనున్నట్టు బిసి సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బోనాల ఉత్సవాల సంధర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి 29 వరకు చేతివృత్తుల కళాకారులచే తయారుచేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, విక్రయాన్ని టాంక్ బండ్‌పై గల అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఉన్న గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టిపాత్రలు, గౌడన్నలచే నీరా స్టాల్, మేదరివారు తయారు చేసిన వెదురు వస్తువులు, హ్యాండ్ లూమ్స్ (పోచంపల్లి ఇక్కత్, గద్వాల్, నారాయణపేట్) పూసలవారి సామగ్రితోపాటు ఇతర బిసి వర్గాలచే తయారుచేసిన వస్తువులు దాంతోపాటు తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులచే చేప వంటకాలు, ఇతర భోజన స్టాల్స్ ప్రదర్శించబడనున్నాయి. ప్రదర్శనతోపాటు కొనుగోలుకు అందుబాటులో పెట్టనున్నారు. ప్రదర్శన, అమ్మకం ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు ఉంటుంది. ఇట్టి ప్రదర్శనకు ప్రజలకు ఉచిత ప్రవేశము కల్పించబడింది. రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ హితమైన చేతి వృత్తుల వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ చేయనున్నట్టు తెలిపారు. ఈ ప్రదర్శన విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# ఎమర్జెన్సీ విధించి 50యేళ్లు

### నేటి నుంచి రాజ్యాంగ హత్యా దివస్ అభియాన్: బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహార్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో మాయని మచ్చగా నిలిచిన ఎమర్జెన్సీ విధించి జూన్ 25వ తేదీకి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు జూన్ 25, 26, 27 తేదీల్లో రాజ్యాంగ హత్యా దివస్ అభియాన్‌ను ఘనంగా నిర్వహించనుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, పర్యావరణం ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమ కన్వీనర్ గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యార్థులు, యువతతో సమావేశాలు, ఎమర్జెన్సీ కాలంలో మీసా చట్టం, డిఐఆర్ కింద జైలు జీవితాన్ని గడిపిన పోరాటయోధులకు బిజెపి నాయకులు సన్మానం చేయనున్నారు. అదే విధంగా, ఎమర్జెన్సీ చీకటి రోజులను గుర్తుచేస్తూ చిత్రమాలిక (ఫోటో ఎగ్జిబిషన్), ప్రదర్శనల ఏర్పాటు జరగనుందని, అదేవిధంగా బిజెవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 మండలాల్లో విద్యార్థి, యువజన సమ్మేళనాలు నిర్వహించనున్నారని తెలిపారు. 1975 జూన్ 25 దేశ చరిత్రలో మరిచిపోలేని చీకటి రోజు అన్నారు. అలహాబాద్ హైకోర్టు ఒక న్యాయపూర్వక తీర్పు ద్వారా ఇందిరాగాంధీ ఎంపిగా అర్హత లేదని తేల్చగా, ఆ తీర్పును జీర్ణించుకోలేక తన పదవిని కాపాడుకోవడానికే, నాటి ప్రధాని ఇందిరాగాంధీ అత్యంత దారుణంగా దేశమంతటా ఎమర్జెన్సీని విధించారని తెలిపారు. ఈ నిర్ణయం ఒకవైపు వారి పదవిని కాపాడుకునేందుకు తీసుకున్న స్వార్థపూరిత రాజకీయ ఎత్తుగడగా నిలిచిందని, మరోవైపు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో అతి చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందన్నారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం జూన్ 25న రాజ్యాంగ హత్యా దినంగా పాటిస్తూ, చరిత్రను ప్రజలకు గుర్తుచేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా, అలాగే తెలంగాణలోనూ వివిధ కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా తెలంగాణలో బిజెపి ఆధ్వర్యంలో జరిగే సదస్సుల్లో నేతలు పాల్గొననున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ - హైదరాబాద్ జిల్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ - రంగారెడ్డి రూరల్ జిల్లా, బిజెపి మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ - హన్మకొండ, మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు - కరీంనగర్ జిల్లా, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ - నల్లగొండ జిల్లా, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ - రంగారెడ్డి అర్బన్ జిల్లా, ఎంపి ఈటల రాజేందర్ - ఖమ్మం జిల్లా, ఎంపి ధర్మ పురి అర్వింద్ - మహబూబ్ నగర్ జిల్లా, ఎంపి రఘునందన్ రావు - వికారాబాద్ జిల్లా, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి -మేడ్చల్ అర్బన్ జిల్లా, ఎంపి గోడెం నగేశ్ - పెద్దపల్లి జిల్లా, బిజెఎల్‌పి నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి - యాదాద్రి భువనగిరి జిల్లా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ - సిద్దిపేట జిల్లా, ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి - సికింద్రాబాద్, ఎమ్మెల్యే రామారావు పాటిల్ - ఆసిఫాబాద్ జిల్లా, శాసనమండలి సభ్యులు మల్కకొమురయ్య - నిర్మల్ జిల్లా శాసనమండలి సభ్యులు ఏవిఎన్ రెడ్డి - నారాయణపేట్ జిల్లా, బిజెపి తమిళనాడు జాతీయ కో ఇంచార్జ్ పొం గులేటి సుధాకర్ రెడ్డి - రంగారెడ్డి రూరల్ జిల్లా, ఈ సందర్భంగా వివిధ జిల్లాల్లో ఈ నాయకులు పాల్గొని ఎగ్జిబిషన్ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. అదేవిధంగా ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధులను సన్మానించనున్నారు. భార తీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25, 26, 27 తేదీల్లో మూడు రోజుల పాటు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం కార్యక్రమాలను

## డిప్యూటీ ఇఎన్‌సి శ్రీనివాస్‌కు టెక్నికల్ జాయింట్ సెక్రెటరీగా అదనపు బాధ్యతలు

### నీటిపారుదలశాఖలో పలువురు ఇంజనీర్లకు అదనపు బాధ్యతలు

**హైదరాబాద్,జూన్24,ప్రభాతవార్త:** నీటిపారదలశాఖలో డిప్యూటీ ఇఎన్‌సిగా పనిచేస్తున్న కె.శ్రీనివాస్‌కు రాష్ట్రసచివాలయంలో టెక్నికల్ జాయింట్ సెక్రటరీగా అదనపు బాధ్యతలో పోస్టింగ్ ఇస్తూ నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు. నిజామాబాద్ సిఇగా పనిచేస్తున్న ఆర్ మధుసుధన్ రావుకు కరీంనగర్ నీటిపారుదలశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా, మహబూబ్‌నగర్ ఇరిగేషన్ సర్కిల్ సూపరిటెండెంట్ ఎల్ చక్రధర్‌కు మహబూబ్ నగర్ సిఇగా, భువనగిరి ఎస్ఇ విశ్రీనివాస్‌క గజ్వేల్ సిఇగా, ఇఎన్‌సి ఒ అండ్ ఎం కార్యాలయంలో పనిచేసేఆర్ వెంకటరమణకు గజ్వేల్ ఎస్ఇగా, సిద్దిపేట సర్కిల్ ఇఇ రవీందర్‌రెడ్డి, అక్కడే ఎస్ఇగా, వరంగల్ ఎస్ఇ మహబూబ్‌బాద్ ఎస్ఇగా, సంగారెడ్డి బివి రాజేంద్రప్రసద్ మెదక్ సర్కిల్ ఇంజనీర్‌గా భువగిరి డివిజన్9 ఇఇ గజ్వేల్ ఎస్ఇగా గజ్వేల్ డిప్యూటీ ఇఇ ఉమా మహేశ్వరావుకుడిప్యూటిసూపరిటెండెంట్ గజ్వేల్‌లో అదనపు బాధ్యతలుఇచ్చారు. విద్యా సుమన్(గజ్వేల్), చాకూర్(జగిత్యాల)నవికాంత్ (సూర్యపేట్)ఇఇలుగా అదనపు బాధ్యతలు ఇచ్చారు.

## 'కాళేశ్వరం'అతిపెద్ద కుంభకోణం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు



**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలోనే కాళేశ్వరం ప్రాజెక్టు అతిపెద్ద కుంభకోణమని కాగ్ రిపోర్టు చెబుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ కేబినెట్ మీటింగ్ అట్టహాసంగా జరిగింది, కానీ వారం రోజుల పాటు సుదీర్ఘ ప్రిపరేషన్ తర్వాత జరిగిన ఆ సమావేశంలో తేల్చింది ఏమీలేదన్నారు. నిర్ణయాలు ఏవీ లేవని, అసలు ఆ కేబినెట్ మీటింగ్ ఎందుకు పెట్టారన్నదే సందేహంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దశదిశ కరువైందన్నారు. రైతుభరోసా పేరిట రైతుల ఖాతాల్లో మొత్తం డబ్బులు జమ చేశామని చెప్పుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుని సమావేశాన్ని ముగించారని మండిపడ్డారు. అసలు ఆరు గంటల పాటు చర్చించిన అంశాలు ఏమిటో ప్రజలకు చెప్పడం లేదని, రైతు భరోసా పైసలు గత మూడు విడతలు ఎగ్గొట్టారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కోర్టు మొట్టికాయలు వేస్తుందేమోననే భయంతో, పోటీకి అభ్యర్థులు దొరకరన్న ఆందోళనతో రైతు భరోసా పేరిట హడావుడిగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేశారని అన్నారు. గతంలో కెసిఆర్ రూ.10 లక్షల కోట్ల అప్పు చేశారని విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు సిఎం పదవిలోకి వచ్చాక అదే దారిలో కొనసాగుతూ, కెసిఆర్‌ను మించిపోయే స్థాయిలో ప్రజలపై అప్పుల భారం పెడతారేమోనన్న అనుమానం కనపడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి విషయంలో సిఎం రేవంత్ రెడ్డి సిబిఐ విచారణ ఎందుకు కోరడం లేదు? అని ప్రశ్నించారు. ఒకవైపు అవినీతి విచారణ కోసం ఘోష్ కమిషన్‌ను నియమించినట్టుగా పబ్లిక్‌కి చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, 18 నెలలు గడిచినా, ఆ కమిషన్‌కి ఆధారాలు ఇవ్వలేకపోయిన దురదృష్టకరమైన స్థితిలో ఉందన్నారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వ అధికారుల ఇళ్లలో ఎలాంటి అక్రమాస్తులు దొరికాయో ప్రజలందరికీ తెలిసిన విషయమే. ఒక అధికారి నూనె శ్రీధర్ వద్ద రూ.200 కోట్లు.. హరిరామ్ అనే ప్రాజెక్టు ఈఎన్‌సి వద్ద రూ.500 కోట్ల అక్రమాస్తులు బయటపడినప్పుడు, అధికారులే ఈ స్థాయిలో దోచుకున్నారంటే అటు అధికారుల నియామకానికి, ముఖ్యమైన నిర్ణయాలకు బాధ్యత వహించినవారు ఎంత దోచుకున్నారో ప్రజలు ఊహించుకోవచ్చు. బిఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు కాళేశ్వరంలో అవినీతి లేదు అని నిస్సిగ్గుగా తేల్చేస్తే, కాగ్ రిపోర్ట్ మాత్రం వారిని బొక్కబోర్లా పడేసిందన్నారు.

# కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలి

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టండి

### ఇకపై ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తా

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** ప్రజల జీవితాల్లో శాశ్వత ప్రభావం చూపేలా కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు కలెక్టర్‌లను కోరారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కలెక్టర్లు తమ జిల్లాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇకపై ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వన మహోత్సవం, ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ విస్తరణ, భూ భారతి, సీజనల్ వ్యాధులు , టిబి ముక్త్ భారత్, వైద్య కళాశాలల అవసరాలు మొదలైన వాటి పురోగతిని సమీక్షి ంచారు. రెవెన్యూ, గృహనిర్మాణం, ఆరోగ్యం, వ్యవసాయం, అటవీ శాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షి ంచి, మంజూరు ప్రక్రియను జారీ చేయాలని కలెక్టర్లను ప్రధాన కార్యదర్శి కోరారు. మంజూరు చేయబడిన అన్ని ఇళ్ల పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా, జిల్లా పర్యవేక్షణ సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని, సంబంధిత విభాగాలతో జిల్లాలో సమర్థవంతంగా సమీక్షి ంచా లని కలెక్టర్లకు సూచించారు. వనమహోత్సవంలో మంచి నాణ్యత గల మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉన్నాయా లేదా అనే విషయాలను నిర్ధారించుకోవాల్సిన అవసరాన్ని ఆయన తెలిపారు, ముఖ్యంగా పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని, మొక్కల మనుగడను పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్ని విభాగాలను కలుపుకుని మొక్కల పెంపకం చేపట్టడానికి లక్ష్య విధానాన్ని సూచించారని, జిల్లాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతూ, తగినంత పరిమాణంలో ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రత్యేక అధికారులు తమ జిల్లాల్లోని ఎరువుల షాపులను సందర్శించి పరిస్థితిని సమీక్షి ంచాలని ఆయన అన్నారు. ఆయిల్ పామ్ విషయంలో, ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని చేపట్టడానికి వారి జిల్లాల్లో పెద్ద ప్రాంతాలను గుర్తించాలని అలాగే రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్లను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన రెవెన్యూ సదస్సులో 8 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. దరఖాస్తులను వ్యక్తిగతంగా పర్యవేక్షి ంచి, మానవీయ దృక్పథంతో వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన సూచించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో వ్యాపించే వ్యాధులపై కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సిఎస్ కోరారు. టిబి ముక్త్ భారత్ అభియాన్‌పై, జిల్లా కలెక్టర్లు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, డిఎంహెచ్ఓలు, హాస్పిటల్ సూపరింటెండెంట్లు, రెడ్ క్రాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్లతో కూడిన కన్వర్జెన్స్ సమావేశాన్ని కూడా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సూచించారు. ముఖ్యంగా వైద్య కళాశాలల అవసరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి నదీమ్ అహ్మద్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జె చోంగ్తు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, పిసిసిఎఫ్, ఇతర ఉన్నతాధికారులు

## సిఒఇల్లో తాత్కాలిక పద్ధతిలో అధ్యాపకుల నియామకం

### 27, 28న ఇంటర్వ్యూలు: గురుకుల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న సీవోఈ బ్రాంచ్‌ల్లో ఐఐటీ-జెఇఇ, నీట్, సిఎంఏ-క్లాట్‌లో శిక్షణ ఇవ్వడానికి అర్హత, అనుభవం కలిగిన నిష్ణాతులైన అధ్యాపకుల నుండి తాత్కాలిక పద్ధతిలో పని చేయుటకు దరఖాస్తు లను స్వీకరించనున్నట్టు ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ వివిఎస్ అలగు వర్షిణి మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. తగిన అర్హతలగల అభ్యర్థులు ఈ నెల 27, 28తేదీల్లో ఆయా కాలేజీల యందు రాత పరీక్ష, డెమో, ఇంటర్వ్యూలకు తమ అర్హత పత్రాలతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సొసైటీ సెక్రటరీ సూచించారు. ఈ నెల 27న గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు గౌలిదొడ్డి, హైదరాబాద్ నందు 28న బాటనీ, జువాలజీ, సిఎంఏ, క్లాట్ సబ్జెక్టుల వారికి నార్సింగి, హైదరాబాద్ నందు రాత పరీక్ష డెమో, ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని తెలిపారు. ఎంపిక కాబడిన వారికి, వారి అను భవం ఆధారంగా గంటకు గరిష్టంగా రూ:650/వరకు గౌరవ వేతనం ఇవ్వబడుతుందని, ఎంపిక కాబడిన కాలేజీల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పని చేయవలసిఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు హెల్ప్‌లైన్ నంబర్ 040-23391598 లో సంప్రదించాలని సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి ప్రకటనలో పేర్కొన్నారు.

### చెరువులు.. నాలాలు కబ్జాకు గురైతే..

## 8712406899కు సమాచారమివ్వండి

### నగర ప్రజలకు హైడ్రా విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 24,ప్రభాతవార్త:** నగరంలో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెంట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) చర్యలు తీసుకుంటోంది. ఈక్రమంలో మొదటి విడతగా నగరంలోని 6చెరువుల పునరుద్ధరిస్తోంది. నగరానికి వరద ముప్పు తప్పించాలంటే గొలుసుకట్టు చెరువులు కీలక పాత్ర పోషిస్తాయి. మీ పరిధిలో చెరువులు, నాలాలు కబ్జాకు గురవుతుంటే ఆ సమాచారాన్ని హైడ్రా వాట్సాప్ నంబరు 8712406899కు పంపాలని విజ్ఞప్తి చేస్తోంది. ఫొటోలతో పాటు.. ప్రాం తాలను తెలియజేసే లొకేషన్ను షేర్ చేయమంటోంది. అలాగే కమిషనర్ హైడ్రా పేరిట ఉండే ట్విట్టర్(ఎక్స్), ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్లలో కూడా సమాచారం అం దజేయాలని కోరుతోంది. 7207923085 నంబరు ద్వారా నేరుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి కూడా సమాచారం పంపాలని విజ్ఞప్తి చేస్తోంది.



## నిర్మల్ జిల్లాలో ఎసిబికి చిక్కిన పంచాయితీ కార్యదర్శి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా గొడిశిరియాల గ్రామ పంచాయితి కార్యదర్శి మార్తి శివకృష్ణ మంగళవారం నాడు స్థానికంగా ఒక వ్యక్తి నుం చి 12 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కాడు. గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు, కొత్తగా కట్టిన ఇంటికి నంబర్ ఇచ్చేందుకు ఒక వ్యక్తిని శివకృష్ణ 12 వేల రూపాయలు లంచం అడగగా బాధితుడు దీనిపై ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన ఎసిబి అ ధికారులు మంగళవారం ఉదయం పక్కాగా వ్యవహరించి శివకృష్ణను పంచాయితీ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అ నంతరం నిందితుడిని అరెస్టు చేసి లంచం సొమ్మును జప్తు చేశారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.

## రాష్ట్రంలో అద్భుతమైన ప్రజాపాలన సాగుతోంది: మహేష్‌కుమార్ గౌడ్



మంగళవారం మహేష్‌కుమార్ గౌడ్ రచించిన వ్యాసాల సంకలాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం రేవంత్,డి.సిఎం భట్టి తదితరులు

**హైదరాబాద్, జూన్ 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అద్భుతమైన ప్రజా పాలన సాగుతోందని ఎఐసిసి మనకు ఇస్తున్న సూచనల మేరకు అనుజున్ లక్ష్యాల మేరకు పని చేస్తున్నామని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మహేష్‌కుమార్ వ్యాసాల సంకలనం విధ్వంసం నుంచి వికాసంవైపు పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఉపమ్యుమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. టిపిసిసిచీఫ్ మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా ఉండే విదంగా పాలన సాగుతుందని అన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా చేస్తున్నాని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి వర్గం అబ్బుతమైన ఆలోచనలతో చేస్తున్నారని కొనియాడారు. ఎఐసిసి ఇచ్చిన జైబాపు జై భీమ్ సంవిధాన్, సంస్థాగత నిర్మాణం తదితర కార్యక్రమాలను రాష్ట్రంలో చాలా బాగా అవుతున్నాయని ఎఐసిసి నేతలు అభినందించారని గుర్తుచేశారు. మనం కూడా రాష్ట్రంలో సంస్థాగత నిర్మాణం పకడ్బందీగా చేపట్టాలని కోఆరు. అందుకు అందరూ పని చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేపట్టాలని అన్నారు రైతు భరోసా ఒక మంచి కార్యక్రమం ఇది గతంలో ఎన్నడూ లేని విదంగా 9 రోజులలో 9 వేల కోట్లు రైతులకు ఇవ్వ డం జరిగింది. ఈ రోజు అన్ని ప్రాంతాలలో పెద్దఎత్తున ఉత్సవాలు ఘనంగా చేయాలని అన్నారు,

## కాంగ్రెస్ పాలన భేష్: జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూన్24,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పాలన భేషుగ్గా ఉందంటూనే పాలనపై పలు సంచలనవ్యాఖ్యలు చేశారు పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ భేటీలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లా డారు. తెలంగాణలోకాంగ్రెస్ ప్రభుత్వ పాలన బీఆర్ఎస్‌పాలన కంటే గొప్పగాఉందనికొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలుసంతోషంగా ఉన్నారని, అయితే కార్యకర్తలు మాత్రం అసంతృప్తితో ఉన్నారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత ఏది?

### బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. ఎస్. ప్రకాష్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రాజకీయ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలపై ఏదైనా స్పష్టమైన ప్రకటన వస్తుందేమనని ఎదురు చూశారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కీలక అంశంపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరం అని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.ఎస్. ప్రకాష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో పాలనను నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం అని మరో సారి రుజువు చేసుకుందన్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల అంశం హైకోర్టు పరిధిలో విచారణలో ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం మరో నెల రోజుల గడువుకోరడం, ఎన్నికల కమిషన్ మాత్రం రెండు నెలలు కావాలని అభిప్రాయపడటం జరిగిందన్నారు. కానీ ఈ గడువులన్నింటి పట్ల ప్రజల్లో నమ్మకం పూర్తిగా పోయిందన్నారు. ఒక్క నెలైనా, రెండు నెలలైనా ఎంత గడువు ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ఎన్నికలు నిర్వహిస్తుందనే విశ్వాసం ప్రజల్లో లేదన్నది స్పష్టమైందని అన్నారు.

# 'కన్నప్ప'గా విష్ణు న్యాయం చేశారు

**విష్ణు మంచు** డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప జూన్ 27న రిలీజ్ కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో కన్నప్ప రూపొందింది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్లు, ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో చిత్రయూనిట్ ప్రమోషన్స్‌ను కూడా ఉవ్వెత్తున నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ మీడియాతో ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు. మహాభారతం సీరియల్ చాలా పెద్దది. అన్ని ఎపిసోడ్స్‌కి నేను దర్శకత్వం వహించలేదు. మరి కొంత మంది దర్శకులు కూడాఉన్నారు. విష్ణు టీం నుంచి నాకు ఓసారి కాల్ వచ్చింది. నాతో పాటు ఇంకా కొంత మంది కూడా ఆ సీరియల్‌కు డైరెక్ట్ చేశారు అని చెప్పాను. ఆ తరువాత చాలా రోజుల వరకు కాల్స్ ఏమీ రాలేదు. అనూప్ సింగ్ ఠాకూర్ ఆచారి అమెరికా యాత్ర సినిమాను చేశారు. ఆ టైంలో నా గురించి అనూప్, విష్ణుకి చర్చ జరిగింది. అలా నన్ను మళ్లీ అప్రోచ్ అయ్యారు. విష్ణు నన్ను హైదరాబాద్‌కు రమ్మన్నారు. ఇక్కడకు వచ్చినప్పుడు ఓ మూడు, నాలుగు గంటలు చర్చించుకున్నాం. అప్పటి వరకు నాకు కన్నప్ప గురించి అంత పెద్దగా తెలీదు. విష్ణు ఈ కథ గురించి చెప్పిన తరువాత చాలా రీసెర్చ్ చేశాను. మళ్లీ మోహన్ బాబు మరోసారి పిలిచారు. మహాభారతం సీరియల్ గురించి నాతోగంట మాట్లాడారు. అప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చించుకున్నాం. అలా నన్ను ఈ చిత్రానికి ఫైనల్ చేశారు. నేను ఇంత వరకు బుల్లితెరపై చేసినవన్నీ హై బడ్జెట్ ప్రాజెక్టులే. మహాభారతం సీరియల్‌ను రూ.200 కోట్లతో తీశాం. నాకు సినిమాలేమీ కొత్త కాదు. ఇది వరకు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఇంగ్లీష్‌చిత్రాల్ని నిర్మించాను. నేను బుల్లితెరకు పని చేసినా, వెండి తెరకు పని చేసినా ఒకే మైండ్ సెట్‌తో పని చేస్తాను.


ముఖేష్ కుమార్ సింగ్

# 'సయరా' నుంచి నాలుగో సింగిల్

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి దర్శకత్వంలో సయారా చిత్రం రూపు దిద్దుకుంటున్న సంగతి తెలిసిందే. అహాన్ పాండే, అనీత్ పద్దా జంటగా తెరకెక్కిన ఈ చిత్రం నుంచి ఇప్పటికే మోస్ట్ రొమాంటిక్ సాంగ్స్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. సయారా ఆల్బమ్‌లోని నాల్గవ పాట హమ్‌సఫర్‌ను తాజాగా విడుదల చేశారు. ఇప్పటివరకు ఈ చిత్రంలోని మూడు పాటలు విడుదల చేయగా అవన్నీ చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. సయారా టైటిల్ ట్రాక్, జుబిన్ నౌటియాల్ పాడిన బర్బాద్ సాంగ్, విశాల్ మిశ్రా ఆలపించిన తుమ్ హో తో పాటలు యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. ఇప్పుడు సంగీత ద్వయం సచెట్‌పరంపర పాడిన మరో రొమాంటిక్ పాటను రిలీజ్ చేశారు. మోహిత్ సూరి మొదటి సారిగా ఈ సంగీత ద్వయంతో కలిసి పని చేశారు. దీంతో ఈ పాట మీద సహజంగానే అంచనాలు పెరిగాయి. అహాన్, అనీత్‌ల కెమిస్ట్రీని చాటేలా సాచెట్‌పరంపర జంట అద్భుతంగా ఈ పాటను ఆలపించారు. ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు ఎలా ప్రేరేపించుకుని సంగీతం ఎలా తయారు చేసుకోవచ్చో చూడటానికి సాచెట్, పరంపర నిదర్శనంగా ఉంటారు. ఈ జంట పాడిన పాటతో అహాన్, అనీత్ కెమిస్ట్రీ కూడా మరింతగా ప్రొజెక్ట్ అయింది. సాచెట్, పరంపర మ్యూజిక్‌ను నిశితంగా పరిశీలించడానికి అహాన్, అనీత్ చాలా సమయం గడిపారు. సృజనాత్మక మనసులు ఎలా సహకరిస్తాయో, విభేదిస్తాయో, కలిసి అందమైన సంగీతాన్ని ఎలా సృష్టిస్తాయో నేర్చుకున్నారు. కాబట్టి ఈ చిత్రంలో అహాన్, అనీత్ గురించి మీరు చూసేది చాలా వరకు అది సాచెట్, పరంపర రిఫరెన్స్‌లానే ఉంటాయి. హమ్ సఫర్ మా ఆల్బమ్‌లో చాలా ప్రత్యేకమైన పాట. సరైన సహచరుడు ఎదురైనప్పుడు జీవితం ఎంతో గొప్పగా ఉంటుందని చెప్పే సందర్భంలో ఈ పాట వస్తుంది. హమ్‌సఫర్ అనేది మీరు మీ జీవితంలోని ప్రేమతో ఉన్నప్పుడు మీరు పొందే చాలా సంతృప్తికరమైన అనుభూతి గురించి చెబుతుంది. అక్కడ సమస్యలు ఉండవు.. ఒకరితో ఒకరు పూర్తిగా ఉన్నట్లు భావిస్తారు. సాచెట్, పరంపర ఇండియాలో టాప్ మోస్ట్ సింగర్లు, మ్యూజిక్ డైరెక్టర్లుగాదూసుకుపోతోన్నారు.



# 'పోలీస్ పవర్ 3' టైటిల్ లాంచ్

శివ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై శివ జొన్నలగడ్డ స్వీయ నిర్మాణంలో గొర్రె విక్రమ్ సహ నిర్మాతగా పోలీస్ పవర్ 3 చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. జులై 10 గురుపౌర్ణమి రోజున మా ఆనవాయితీ ప్రకారం సోమశీల సోమేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమంల జరుపుకుని అదే నెలలో ఫిలిం ఛాంబర్‌లో షూటింగ్ ప్రారంభం జరుగుతుంది. చిత్రమూలకథ గురించి చెపుతూ భూ కబ్జా




గాళ్లపై పోలీస్ పవర్ చూపించడం. ఈ చిత్రంలో 10 మాస్ ఫైట్స్ ఉంటాయి. టైటిల్ రోల్‌లో శివ జొన్నలగడ్డ, ముఖ్యమంత్రిపాత్రలో గూడ రామకృష్ణ, లేబర్ లీడర్‌గాతమటం రామచంద్ర గౌడ్ మిగతా పాత్రలు త్వరలో తెలియచేస్తాం.

# '8 వసంతాలు' సక్సెస్ మీట్

పాన్ ఇండియా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్ లేటెస్ట్ హార్ట్ వార్మింగ్ బ్లాక్ బస్టర్ 8 వసంతాలు. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదలైన ఈ సినిమా అందరినీ ఆకట్టుకొని హార్ట్ వార్మింగ్ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. సక్సెస్ మీట్‌లో హీరోయిన్ అనంతిక సనీల్‌కుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాకి ఆడియన్స్ చాలా ప్రేమ ఇచ్చినందుకు ధన్యవాదాలు. సినిమాకి



అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. థియేటర్స్‌లో సినిమా చూస్తున్నప్పుడు చాలా గ్రేట్ ఫుల్‌గా అనిపించింది. ఇలాంటి మంచి టీంతో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు ఫణి గారికి, మైత్రీ మూవీ మేకర్స్‌కి థాంక్ యూ. ఈ సినిమాలో నా క్యారెక్టర్‌కి ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. చాలా కాంప్లిమెంట్స్ వస్తున్నాయి. ముఖ్యంగా ఫైట్ సీక్వెన్స్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. ఫైట్ సీక్వెన్స్ కోసం చాలా రిహార్సల్ చేశాం. ఈ పాత్ర నా పర్సనల్ లైఫ్ కూడా చాలా చోట్ల కనెక్ట్ అయ్యింది. సినిమాకి అందరూ చాలా అద్భుతంగా కనెక్ట్ అవుతున్నారు. సినిమాని తప్పకుండా థియేటర్స్‌లో చూడండి. మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. యాక్టర్ హను రెడ్డి మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇలాంటి మంచి టీంతో కలిసి పని చేయడం ఒక బ్లెస్సింగ్‌గా భావిస్తున్నాను. సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇది ఎప్పటికీ గర్వపడే సినిమా. ఇలాంటి సినిమాతో డెబ్యు చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. యాక్టర్ రవి మాట్లాడుతూ, అందరికినమస్కారం. ప్రీమియర్స్ నుంచి ఇప్పటిదాకా 6 షోస్ చూశాను. ఆడియన్స్ నుంచి ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మా డైరెక్టర్ ఈ సినిమాకి ప్రేక్షకుడిలా వెళ్లి ప్రేమికుల బయటకి వస్తారని చెప్పారు. అది ఈ రోజు జరిగింది. చాలా స్వచ్ఛమైన తెలుగు సినిమా చూసామని ఆడియన్స్ చెప్తుంటే చాలా హ్యాపీగా అనిపించింది. చూసినవాళ్ళు అందరూ చాలా బాగుందని చెప్తున్నారు. ఇంకా చూడాల్సిన వాళ్లు తప్పకుండా సినిమా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది. డైరెక్షన్, విజువల్. మ్యూజిక్, ప్రొడక్షన్ పరంగా ఇది చాలా పెద్ద సినిమా. ఈ సినిమా జర్నీ ఇప్పుడే మొదలైంది. ఈ సినిమా చాలా ఏళ్లు పాటు గుర్తుండిపోతుంది. ఒక స్త్రీ పాత్రను ఎంత అద్భుతంగా చూపించవచ్చో చెప్పడానికి ఈ సినిమా ఒక రిఫరెన్స్‌గా నిలుస్తుంది అన్నారు. డిఓపి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. గత రెండు రోజులుగా చాలా థియేటర్స్ తిరిగాను. అన్ని హౌస్ ఫుల్ ఉన్నాయి. దాదాపు 20 సంవత్సరాలు అయింది ఎలాంటి సినిమా చూసి అని ఆడియన్స్ చెప్పారు. అది చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. ఈ సినిమాకి వచ్చిన ప్రతి కాంప్లిమెంట్ చాలా ఆనందాన్నిచ్చింది. సినిమాని హై ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో తీశాము. మైత్రి మూవీ మేకర్స్ చాలా సపోర్ట్ చేశారు.


నిధి అగర్వాల్ నయా లుక్

# 'పరమపద సోపానం' టీజర్

అర్ధనారి, తెప్పసముద్రం, వెడ్డింగ్ డైరీస్ వంటి వైద్యమైన సినిమాలతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ అంబటి.. అటు తర్వాత బిగ్ బాస్ రియాలిటీ షో ఫ్యామిలీ ఆడియన్స్‌కి మరింత దగ్గరయ్యారు. అతను హీరోగా రూపొందిన లేటెస్ట్ మూవీ పరమపద సోపానం. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ కథానాయికగా నటించిన ఈ సినిమాని ఎస్.ఎస్.మీడియా సంస్థపై గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో గుడిమిట్ల శివ ప్రసాద్ నిర్మించారు. గుడిమిట్ల ఈశ్వర్ సహ నిర్మాత. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన నాగ శివ పరమపద సోపానం చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. మాస్ మహారాజ్ రవితేజ ఈగల్ వంటి భారీ బడ్జెట్ సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ప్రపంచవ్యాప్తంగా జూలై 11న గ్రాండ్ గా విడుదల కాబోతోంది పరమపద సోపానం. దీంతో ప్రమోషన్లను వేగవంతం చేసింది చిత్ర బృందం. ఇందులో భాగంగా విడుదల చేసిన చిన్ని చిన్ని తప్పులేవో భూమ్ భూమ్ వంటి లిరికల్ సాంగ్స్‌కి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా టీజర్ లాంచ్ వేడుకను కూడా గ్రాండ్‌గా నిర్వహించింది చిత్ర బృందం. అగ్ర నిర్మాత సి.కళ్యాణ్ ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేసి చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇందులో భాగంగా...

హీరో అర్జున్ అంబటి మాట్లాడుతూ, నేను ఒక ఫోటో షూట్లో ఉన్నప్పుడు శివ నాకు ఈ కథ చెప్పాడు. అతను చెబుతున్నప్పుడు.. హీరో ఎలివేషన్స్ ఏవైతే ఉన్నాయో.. అవి నాకు పూరి స్టైల్లో అనిపించేవి. అందుకే చాలా ఎక్సైట్ అయ్యాను. వెంటనే ఈ సినిమా చేయడానికి ఒప్పుకున్నాను. శివ చాలా కష్టపడి ఈ సినిమాని కంప్లీట్ చేసి మీ ముందుకు తీసుకొస్తున్నాడు. నిర్మాత శివ ప్రసాద్ కూడా అతనివిజన్‌కి సహకరించడం వల్లే ఔట్పుట్ బాగా వచ్చింది. కచ్చితంగా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అంటూ తెలిపారు. హీరోయిన్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నేను నేహా అనే పోలీస్ ఆఫీసర్ రోల్ పోషించాను. రెగ్యులర్ హీరోయిన్ ట్రైపు రోల్ కాదిది. కచ్చితంగా అందరినీ ఆకట్టుకుంటుంది అనే నమ్మకంఉంది అంటూ తెలిపారు. దర్శకుడు నాగ శివ మాట్లాడుతూ, ఈ సినిమా ప్రయాణం ఒక కాఫీతో మొదలైంది. నేను నిర్మాత శివ ప్రసాద్ కాఫీ కోసం వెళ్లి చర్చించుకుంటున్న టైంలో పరమపద సోపానం ఐడియా చెప్పాను. అది ఆయనకి బాగా నచ్చింది.



# 'షోటైం' మూవీ ట్రైలర్ విడుదల

అనిల్ సుంకర ప్రొడ్యూస్/ప్రెజెంట్స్..

స్కై లైన్ మూవీస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కిషోర్ గరికిపాటి నిర్మాతగా మదన్ దక్షిణామూర్తి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం షో టైం. ట్రయిలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరుపుకుంది. నవీన్ చంద్ర హీరోగా కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తున్న వినూత్నమైన థ్రిల్లర్ చిత్రం జూలై 4న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు రంగంసిద్ధమైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర ప్రజెంట్ చేస్తున్నారు. ట్రయిలర్ చాలా ఆసక్తికరంగా సాగుతోంది. ముఖ్యంగా ఒక మర్డర్ చుట్టు అల్లుకున్న కథ అని ట్రయిలర్ చూస్తే అర్థం అవుతుంది. ఈ చిత్రం థ్రిల్ ను పంచడంతో పాటు ఆద్యంతం కామెడీతో అలరించబోతుందని అర్థం అవుతుంది. ఇక కోర్ట్ రూమ్ డ్రామా, పోలీస్ ఇన్విస్టిగేషన్ సీన్లతో ఊపిరి బిగపట్టి చూసే ఆసక్తికరమైన సన్నివేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రయిలర్ విడుదల కార్యక్రమంలో అతిథులు పాల్గొని మాట్లాడారు. శ్రీనివాస్ గవిరెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమాకు పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. షో టైం చాలా బాగా వచ్చింది. ప్రతీ యాక్టర్ అద్భుతంగా చేశారు అన్నారు. చాలా కొత్త పాయింట్‌తో చాలా ఫ్రెష్‌గా వచ్చింది అని, ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని చెప్పారు. రాజరవీంద్ర మాట్లాడుతూ, చిన్న సినిమా, పెద్ద సినిమా అని కాదు కాన్సెప్ట్ బాగుంటే సినిమా చాలా బాగా ఆడుతుంది అన్నారు. ఈ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ మదన్ దక్షిణామూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. దర్శకుడు మదన్ దక్షిణామూర్తి మాట్లాడుతూ, ఈ సినిమా నిర్మాత కిషోర్ గరికిపాటికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ సినిమాలో యాక్ట్ చేసిన అందరికి థాంక్స్ చెప్పారు. పరిశ్రమలో ఒక పెద్ద వ్యక్తి సినిమా చూసి ఇది రియల్ షో టైం అని చెప్పారు అని చెప్పారు. దాంతో సినిమా ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని నమ్మకం వచ్చిందని చెప్పారు. సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు. దాము మాట్లాడుతూ, మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర అద్భుతమైన టెక్నిషన్ అన్నారు. ఈ సినిమాకు కచ్చితంగా ప్రాణం పెట్టి పనిచేశారు అని చెప్పారు. నవీన్ చంద్ర గొప్ప నటుడు అని చెప్పారు. షో టైం తో ఇంకా మంచి పేరు రావాలని కోరారు. సినిమా జులై4న విడుదల అవుతుంది అందరూ ఆదరించాలని కోరారు. ఎవరు పైరసీని ప్రోత్సహించవద్దు అని కోరారు.



# 'మార్గన్' నుంచి లిరికల్ వీడియో సాంగ్

హీరోగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, పాటల రచయితగా, ఎడిటర్‌గా ఇలా మల్టీ టాలెంటెడ్ అయిన విజయ్ ఆంటోని మార్గన్ అంటూ జూన్ 27న ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. విజయ్ ఆంటోని నటిస్తూ, నిర్మించిన మార్గన్ చిత్రానికి లియో జాన్ పాల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్ పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. జూన్ 27న ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏసియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా సోల్ ఆఫ్ మార్గన్ అంటూ ఓ పాటను రిలీజ్ చేశారు. చెప్పలేని ద్వేష ముందే జగతిపై అంటూ సాగే ఈ సోల్ ఆఫ్ మార్గన్‌ను చూస్తే సినిమాకు సంబంధించిన ఎన్నో హింట్స్‌ను ఇచ్చినట్టుగా కనిపిస్తోంది. భాష్య శ్రీ రచించిన ఈ పాటను అక్షర ఆలపించారు. విజయ్ ఆంటోనీ బాణీ వెంటాడేలా, సినిమా థీమ్‌ను చాటేలా ఉంది. ఈ చిత్రంలో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి యువ.ఎస్ సినిమాటోగ్రఫర్‌గా, విజయ్ ఆంటోని స్వయంగా సంగీతం సమకూర్చగా.. రాజా.ఎ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. తారాగణం: విజయ్ ఆంటోని, అజయ్ ధీషన్, సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి మరియు అంతగారం నటరాజన్ సాంకేతిక సిబ్బంది రచయిత, దర్శకుడు: లియో జాన్ పాల్, నిర్మాత: విజయ్ ఆంటోని ఫిల్మ్స్ కార్పొరేషన్, ప్రెజెంట్స్: సర్వాంత్ రామ్ క్రియేషన్స్, జె.రామాంజనేయులు.



# '3బిహెచ్‌కె' సెకండ్ సింగిల్ రిలీజ్

సిద్ధార్థ్ హీరోగా శ్రీ గణేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 3 బిహెచ్‌కె. బ్లాక్ బస్టర్ హిట్ మావీరన్ నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు తమిళ్‌లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ కలలన్నీ సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. తాజాగా సెకండ్ సింగిల్ ఆగిపోను నేను రిలీజ్ చేశారు. అమృత్ రామ్‌నాథ్ సాంగ్‌ని ఇన్స్పైరింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. దేవా ఈ సాంగ్‌కు భావోద్వేగభరితమైన లిరిక్స్‌కు అందించడంతో పాటు డైనమిక్ ర్యాప్ పాడి అదరగొట్టారు. ఈ సాంగ్ పాత్రల పట్టుదల, ధైర్యానికి అద్దం పట్టినట్లుంది. డాన్సింగ్ నింజాస్ రూపొందించిన కొరియోగ్రఫీ ఆకట్టుకుంటుంది. వీడియోల్లో ఒక మధ్య తరగతి కుటుంబం ఎదుర్కొనే ప్రతిరోజూ కష్టాలు ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశారు. శరత్ కుమార్ ధైర్యవంతమైన తండ్రిగా, సిద్ధార్థ్ కుటుంబ ఆశల బరువును మోస్తూ మంచి భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న కొడుకుగా కనిపిస్తారు. ఇల్లు కొనాలన్న అతని కల ఈ పాటకు ప్రాణంగా నిలుస్తుంది. ఆగిపోను నేను సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి దినేష్ కృష్ణన్ బి, జితిన్ స్టానిస్లాస్ సినిమాటోగ్రఫీ అందించగా, స్క్రీన్‌ప్లేను గణేష్ శివ రాసస్రారు. డైలాగ్స్ రకేందు మోళి వినోత్ రాజ్‌కుమార్ ఎన్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆర్.సిబి మారప్పన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. తారాగణం: సిద్ధార్థ్, శరత్ కుమార్, దేవయాని, యోగి బాబు, మీటా రఘునాథ్, చైత్ర, సాంకేతిక సిబ్బంది: రచన దర్శకత్వం: శ్రీ గణేష్, నిర్మాత: అరుణ్ విశ్వ. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: దినేష్ కృష్ణన్ బి జితిన్ స్టానిస్లాస్, సంగీతం: అమృత్ రామ్‌నాథ్, ఎడిటర్: గణేష్ శివ, డైలాగ్స్: రాకేందు మోళి, ఆర్ట్ డైరెక్టర్: వినోద్ రాజ్ కుమార్ ఎన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్.సిబి మారప్పన్, పీఆర్వో: వంశీ శేఖర్.



# చక్కెరతో ఎన్నో రకాల ఉపయోగాలు



నిత్య జీవితంలో చక్కెర పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే కేవలం ఆహార పదార్థాల్లోనే కాకుండా ఇతరత్రా వివిధ సందర్భాలలో చక్కెరను ఎన్నో రకాలుగా ఉపయోగించవచ్చు. తెలుసుకుందాం..

**మరకలు మాయం..** చేతులకు గ్రీజు అంటుకున్నప్పుడు ఒక్కోసారి ఎంత కడిగినా వదలదు. అలాంటప్పుడు లిక్విడ్ హ్యాండ్‌వాష్‌లో కాస్త చక్కెర వేసి ఆ మిశ్రమంతో చేతుల్ని శుభ్రం చేసుకుంటే నగ్రీజు మరకలు పోతాయి. ఇక మనం గార్డెన్‌లో పని చేస్తున్నప్పుడు దుస్తులకు మట్టిఅంటుకోవడం సహజం. దీన్ని సులభంగా వదిలించుకోవాలంటే గోరువెచ్చటి నీటిలో కాస్త చక్కెర వేసి పేస్ట్‌గా కలుపుకోవాలి. దీన్ని మరక ఉన్న చోట పూసి గంట పాటు పక్కన పెట్టాలి. ఆ తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుంది,



**వెండి వస్తువులు మెరవాలంటే....** ఉప్పు గాలి, నీరు కారణంగా వెండి వస్తువులు కొన్ని రోజులకు మెరుపును కోల్పోతాయి. మరి, అలాంటి వాటిని తిరిగి మెరిపించడానికి చక్కెర ఉపయోగపడుతుంది. ఇందుకోసం.. ఒక పాత్రలో మూడు టేబుల్ స్పూన్ల చక్కెర తీసుకొని అందులో టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ వేసి చక్కెర కరిగేంత వరకు బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని వెండి వస్తువులు కడగడానికి ఉపయోగిస్తే సరి. అవి తళతళా మెరిసిపోవడం ఖాయం.



**దుర్వాసనను పోగొట్టడానికి.....** మిక్సీ జార్లు, కాఫీ గ్రైండర్స్, ఇతర డబ్బాలు.. వంటివన్నీ ఎక్కువ రోజులు వాడకుండా మూతపెట్టె అలాగే ఉంచడం వల్ల కొన్ని రోజులకు వాటి నుంచి అదో రకమైన వాసన వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు ఆ వాసనను తొలగించడానికి చక్కెర బాగా ఉపయోగపడుతుంది. ఇందుకోసం కాఫీ గ్రైండర్స్, మిక్సీ .జార్ల.. వంటి వాటిలో పావు కప్పు చక్కెర వేసి కాసేపు గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల అందులోని వాసనను చక్కెర గ్రహిస్తుంది. ఇక ఇతర డబ్బాల విషయంలో అయితే ఒక టీస్పూన్ చక్కెరను వాటిలో వేసి మూత పెట్టాలి, తిరిగి ఆ బాక్సులను ఉపయోగించుకునే ముందు శుభ్రంగా కడిగితే వాటి నుంచి ఎలాంటి వాసన రాకుండా ఉంటుంది.

**తుప్పు వదలగొట్టండిల..** సామాన్లకు పట్టిన తుప్పును వదలగొట్టే శక్తి చక్కెరకు ఉంది. ఒక నిమ్మకాయ రసాన్ని తీసుకొని అందులో మూడు టేబుల్‌స్పూన్ల చక్కెర వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తుప్పు పట్టిన వస్తువులపై వేసి కడిగితే అవి సులభంగా శుభ్రపడతాయి.

**ఫ్లోర్‌పై మరకలు పడ్డాయా?...** టైల్స్ పై ఏదైనా మరక పడితే అంత సులభంగా వదలదు. అలాంటప్పుడు ఆ మరకను చక్కెరతో శుభ్రపరిస్తే సరి. ఇందుకోసం ఒక గిన్నెలో నాలుగు టేబుల్‌స్పూన్ల వెనిగర్, కొద్దిగా చక్కెర తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమంలో దూదిని ముంచి, మరక ఉన్న చోట రుద్దాలి. అంతే మరక ఇట్టే వదిలిపోతుంది.

**మరిన్నీ ...**
- ఉల్లిపాయలు కట్ చేసిన తర్వాత చేతులకు అంటుకున్న వాసన పోవాలంటే.. టేబుల్‌స్పూన్ చక్కెరకు టీస్పూన్ లిక్విడ్ హ్యాండ్‌వాష్ కలిపి ఆ మిశ్రమంతో చేతుల్ని రుద్దుకోవాలి. ఫలితంగా చేతుల నుంచి వాసన రాకుండా జాగ్రత్తపడచ్చు.
- మూడు టేబుల్ స్పూన్ల చక్కెరకు టేబుల్ స్పూన్ బేకింగ్ పౌడర్ కలిపి కొన్ని నీళ్లు పోసి చిక్కగా చేసుకోవలి. ఈ మిశ్రమంతో పాత్రలను శుభ్రం చేస్తే అవి మరింతగా శుభ్రపడతాయి. ఇది సహజసిద్ధమైన డిటర్జెంట్‌లా పనిచేసి వాటిని మెరిపిస్తుంది. ◻

# ఆమె టాటూలు దేశ, విదేశాల్లో ..

టాటూ.. ఇది మనకు ట్రెండ్ కావచ్చు. కానీ మధ్యప్రదేశ్ లాల్పూర్ ప్రాంతంలో నివసించే బైగా ఆదివాసీ తెగలో ఇదొక సంప్రదాయం. అక్కడ ఎనిమిదేళ్ల దాటిన ప్రతి అమ్మాయి ఈ పచ్చబొట్టు పొడిపించుకోవడం అనవాయితీ! అంతేకాదు.. దీన్ని తమ అందానికి ప్రతీకగా, విలువైన ఆభరణంగా భావిస్తుంటారు అక్కడి మహిళలు. అయితే ఇది ఒకప్పటి మాట.. ఇప్పుడు అదే గిరిజన గ్రామానికి వెళ్తే ఈ టాటూ వేయించుకునే అమ్మాయిలు చాలా అరుదుగా కనిపిస్తారు. అక్కడ ఈ సంప్రదాయ కళ క్రమంగా అంతరించిపోయింది. అయితే ఈ కార్యక్రమాన్ని జీర్ణించుకోలేకపోయింది టాటూ ఆర్టిస్ట్ మంగళ బాయ్. ఈ విధంగానే ఈ కళకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కంకణం కట్టుకున్న ఆమె.. తన టాటూ జాతీయ, అంతర్జాతీయ ఎగ్జిబిషన్లలో ప్రదర్శిస్తోంది. అలా ఇటీవలే 'సిడ్నీ యూనివర్సిటీ" లో జరిగిన ఓ గ్లోబల్ ఎగ్జిబిషన్‌లో వీటిని ప్రదర్శించి అంతర్జాతీయంగా పాపులారిటీ సంపాదించుకుంది మంగళ.



ఒకప్పుడు మధ్యప్రదేశ్‌లోని మారుమూల గిరిజన గ్రామమైన లాల్‌పూర్‌కు వెళ్తే.. 'బైగా టాటూ' వేయించుకున్న మహిళలు, బాలికలే కనిపించేవారు. అక్కడి మహిళలకు మాత్రమే అబ్బిన ఈ కళను తర్వాత తరాల వారు స్వీకరించేవారు. 'గోద్నా'గా పిలిచే ఈ టాటూ ఆర్ట్ వేయించుకోవడాన్ని అక్కడి వారు ఓ ఆచారంగా భావించే వారు. కానీ ప్రస్తుత పరిస్థితులు. అక్కడ కనిపించడం లేదు.

**అమ్మ స్ఫూర్తితో...** సాధారణంగా టాటూ అంటే మనకు తెలిసింది మోడ్రన్ ఆర్టే. పేర్లు అక్షరాలు, గుర్తులు, వివిధ తన ఇష్టాయిష్టాలు, అభిరుచుల్ని ఇది ప్రతిబింబిస్తుంది. అయితే బైగా టాటూ ఆర్ట్ ఇందుకు భిన్నం ఈ సంప్రదాయ పచ్చబొట్టులో ఆధునికతకు చోటు లేదు. అక్కడి సంప్రదాయాల్ని ప్రకృతిని ప్రతిబింబించేలా ఈ టాటూలు సంప్రదాయం ఈ క్రమంలో 10 ఏళ్ల మధ్య వయసున్న అమ్మాయిల నుదుటిపై వి-ఆకృతిలో తొలి పచ్చబొట్టు పచ్చిబొట్లు పొడిపించుకుంటారు. ఇది తాను బైగా తెగకు చెందిన అమ్మాయినన్న గుర్తుంపు తెచ్చిపెడుతుంది ఆపై వయసు పెరుగుతున్న కొద్దీ మెడ, చేతులు, కాళ్లు, వీపు, ఛాతీ.. ఇలా ఆయా శరీర భాగాల్ని ఈ టాటూ ఆర్ట్‌తో నింపేస్తుంటారు. అది కూడా పశుపక్ష్యాదులు జలచరాలు, చెట్లు ఇలా వాళ్ల వేయించు కునే డిజూన్లన్నీ ప్రకృతిని ప్రతిబింబించేలా ఉంటాయి ఇలా చిన్న వయసులోనే తన తల్లి శాంతి బాయ్ ఇక్కడి అమ్మాయిల మహిళల శరీరాలపై బైగా టాటూలు తీర్చదిద్దడం ఆసక్తిగా గమనించేది మంగళ కొన్నిసార్లు ఈ కల తన తల్లికి సహాయపడేదికూడా. తల్లి స్ఫూర్తితో ఏడేళ్ల వయసులోనే ఈ కథతో ప్రేమలో పడిపోయిన ఆమె తాను కూడా బైగా టాటూల్ని వేయడం ప్రారంభించింది.




**పేపర్లు, కాన్వాస్లపైనా..!** సాధారణంగా బైగా టాటూలంటే శరీరం పైనే వేసుకుంటారు. కానీ వీటిని పేపర్లు పెద్ద పెద్ద కాన్వాస్‌లకూ విస్తరించింది మంగళ. 'అమ్మ మా గ్రామంలోని మహిళలు, బాలికలకు బైగా టాటూలు వేస్తుంటే ఆసక్తిగా గమనించేదాన్ని ఈ క్రమంలోనే నేనూ ఈ కళను నేర్చుకున్నా. ఏడేళ్లకే నేనూ నీడిల్ పట్టుకొని పచ్చబొట్టు పొడవడం ప్రారంభించా. నాకు పదకొండేళ్లున్నప్పుడు అమ్మ ఈ కళలో మరింత బిజీగా మారిపోయింది. స్థానికంగా జరిగే వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో ఈ కళను ప్రదర్శించాలంటూ అమ్మకు ఆహ్వానాలు అందేవి. అంతేకాదు. దేశవ్యాప్తంగా ఆయా మ్యూజియంలలోనూ తన ఆర్ట్‌ను ప్రదర్శించేది అమ్మ. ఈ క్రమంలో నేను అమ్మకు సహాయపడేదాన్ని. తను శరీరంపై వేసే టాటూ డిజైన్లను నేను పేపర్లు, కాన్వాస్‌లు, గోడలపై తీరినచదిద్దేదాన్ని. అలా ఓ సారి పదిహేను అడుగుల పెద్ద కాన్వాస్‌పై నేను వేసిన టాటూ ఆర్ట్‌ని సిడ్నీ విశ్వవిద్యాయలంలో ప్రదర్శించా. దేశం దాటి వెళ్లడం అదే తొలిసారి కావడంతో కాస్త నెర్వస్‌గా ఫీలయ్యా. కానీ అక్కడ నా కళకు మంచి గుర్తింపొచ్చింది. దాంతో నాలో ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. అంటోన్న మంగళ. తాను టాటూల్ని దేశ, విదేశాల్లో జరిగే ఎగ్జిబిషన్లు, మ్యూజియంలలో ప్రదర్శిస్తూ ఈ కళ గొప్పతనాన్ని, బైగా తెగ సంస్కృతీ సంప్రదాయాల్ని విశ్వవ్యాప్తం చేస్తోంది. అంతేకాదు ఆమెతో బైగా టాటూ వేయించు కోవడానికి ఎంతోమంది విదేశీ మహిళలు ముచ్చటపడుతుంటారు. వాటికి సంబంధించిన ఫొటోలు, వీడియోల్ని ఇన్‌స్టాలో పోస్తుంటుంది మంగళ. ఇటీవలే సిడ్నీ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన ఓ ఎగ్జిబిషన్‌లో తన బైగా టాటూ ఆర్ట్‌ని ప్రదర్శించి మరోసారి అందరి దృష్టినీ ఈ కళనే ఊపిరిగా భావించి తిరిగి దీనికి గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తోన్న ఈ టాటూ ఆర్టిస్ట్ ఈ ఏడాది 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా యంగ్ విమెన్ అఛీవర్ అవార్డును గెలుచుకుంది. ◻

# వర్షాకాలంలో వ్యాధులు రాకుండా !

తొలకరితో వాతావరణం కాస్త చల్లబడింది. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఈ కాలంలో గాలిలోని అధిక తేమ వల్ల హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఇది మన రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపి వివిధ రకాల వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.



**విటమిన్-డి' లోపం ..** ఎముకల దృఢత్వానికి విటమిన్ 'డి' చాలా అవసరం. మరి, ఈ విటమిన్ పొందాలంటే ఉదయాన్నే లేలేత ఎండలో కాసేపు నిలబడాలి. అయితే ఈ కాలంలో ఆకాశం మబ్బులు పట్టడం వల్ల ఉదయాన్నే ఎండ వచ్చే రోజులు తక్కువ. ఫలితంగా శరీరానికి సరిపడా విటమిన్ 'డి' అందకపోవడం వల్ల కూడా వివిధ రకాల వ్యాధులు దాడిచేయచ్చు. అందుకే ఈ కాలంలో సూర్యరశ్మి లేకపోయినా విటమిన్-డి కోసం ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకోవాలి. ఈ విటమిన్ అధికంగా లభించే చేపలు, గుడ్లలోని పచ్చసొన, పుట్టగొడుగులు, ఛీజ్, కమలాఫలం..వంటి ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. మరీ అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్స్ కూడా వాడచ్చు.





**దోమల నుంచి రక్షణకు ...** వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువ! వీటి కారణంగా మలేరియా, డెంగ్యూ, చికన్‌గునియా.. వంటి వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో వీటి బారిన పడకూడదంటే ఇంట్లో దోమల బెడద లేకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో ఇంట్లోని చెత్తను ఎప్పటిప్పుడు తొలగించడం, ఆరుబయట నీళ్ల నిలవకుండా జాగ్రత్తపడడం, ఇంటి చుట్టూ క్రిమిసంహారకాలను స్ప్రే చేయడం, తులసి-బంతి-లావెండర్.. వంటి మొక్కలను ఇంటి చుట్టూ కుండీల్లో పెంచుకోవడం, ఇంట్లో అక్కడక్కడా కొన్ని అత్యవసర నూనెలు, కర్పూరం, వంటివి ఏర్పాటుచేయడం వల్ల దోమల బెడదను తగ్గించుకోవచ్చు.



**ఆహారం విషయంలోనూ.!,,,,,,,** బయట వర్షం పడుతుంటే. వేడివేడి స్నాక్స్‌పైకి మనసు లాగడం సహజమే. అయితే వీటిని మరీ ఎక్కువగా తినడం, బయటతయారుచేసే వాటికి ప్రాధాన్యమివ్వడం.. వల్ల అజీర్తి, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటివి ఇంట్లోనే పరిశుభ్రంగా తయారుచేసుకొని తినడం మంచిది. అది కూడా మితంగానే! పైగా ఈ కాలంలో జీర్ణక్రియ నెమ్మదిగా సాగుతుంది కాబట్టి తేలిగ్గా జీర్ణమయ్యే కాయగూరలు, సూప్స్, బ్రెడ్, పెరుగన్నం.. వంటివి తీసుకోవడం మంచిది. వీటితో పాటు మరిగించి చల్లార్చిన నీళ్ల తాగడం, తాజా కాయగూరలు-పండ్లు, ఆకుకూరల్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. తద్వారా ఆరోగ్యంగా ఉండచ్చు.

**సీజనల్ అలర్జీలకు దూరంగా..!** వాతావరణంలోని మార్పుల వల్ల జలుబు, దగ్గు..వంటి సీజనల్ సమస్యలు తలెత్తడం సహజం. అయితే ఆస్తమా వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలున్న వారిలో ఇవి మరింత ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఒక్కోసారి ఇంట్లో ఉండే కంటికి కనిపించని క్రిమికీటకాలు కూడా ఇలాంటి సీజనల్ అలర్జీలకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. కాబట్టి వీటి బారిన పడకుండా ఉండేందుకు..ఇంట్లోని గాలిని శుద్ధి చేసే మొక్కల్ని పెంచుకోవాలి. మనీ ప్లాంట్, స్నేక్ ప్లాంట్, పీస్ లిల్లీ, స్పైడర్ ప్లాంట్.. వంటివి మేలు చేస్తాయి. అలాగే డాక్టర్ సలహా మేరకు ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవడం, రోగనిరోధక శక్తిని పెంచే డ్రైఫ్రూట్స్ 'సి' విటమిన్ ఎక్కువగా ఉండే పదార్థాలు, పెరుగు, ఆకుకూరలు, మొదలైనవి తీసుకోవడం, ఆవిరి పట్టడం..వంటివి క్రమం తప్పకుండా పాటించడం వల్ల ఇలాంటి సీజనల్ అలర్జీలకు దూరంగా ఉండచ్చు. వర్షా కాలంలో అంటేనే వ్యాధుల కాలం. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అప్పుడప్పుడూ పలు అనారోగ్యాలు తలెత్తుతూనే ఉంటాయి. అలాగని వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదిస్తే తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే ఆయా అనారోగ్యాల్ని నయం చేసుకోవచ్చు. ◻

# నేర్చుకుంటేనే గెలవగలం !

తమ కలల్ని నెరవేర్చుకుంటూ కోరుకున్న ఉద్యోగంలో కుదురుకున్నా.. పదోన్నతులు అందుకోవడంలో కొందరు వెనకబడుతుంటారు. ఇలాంటప్పుడు పనితీరుని సమీక్షించుకోవడం చాలా అవసరం అదెలాగంటే..

**లక్ష్యాలకు తగ్గ ప్రణాళిక:** ప్రతి ఒక్కరికీ కొన్నిన లక్ష్యాలు ఉండాలన్నది నిజమే అయినా.. వాటిని సాధించడానికి మీ దగ్గర సరైన ప్రణాళిక ఉందో లేదో చూసుకోండి. ఎందుకంటే విజయ తీరాలకు చేరిన వారందరికీ స్పష్టమైన ఆలోచన, ప్లాన్ తప్పనిసరిగా ఉంటాయి మరి. అదీ డాక్యుమెంటేషన్ అయి ఉండాలి. లేదంటే మీ ఆలోచనలన్నీ నీటి మీద రాతలే అవుతాయి.



కాలంతో పోటీపడాలి:. ప్రణాళిక వేసుకోగానే విజయం మీ చెంతకి వచ్చేయదు. కాలంపై పట్టు, పనిపై అవగహన కూడా ఉండాలి. ఎంత కష్టమైనా సరే, అనుకున్న గడువు కంటే ముందు చేయగలగాలి. ఇది ఒక్కసారిగా అలవడకపోవచ్చు. కానీ, ప్రయత్నిస్తే సాధ్యమే. ఎందుకంటే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ కాలం కంటే వేగంగా పరుగెడితేనే గమ్యాన్ని చేరుకునేది.

**నేర్చుకోండి:** ఉద్యోగంలో చేరాం హమ్మయ్య అనకుని సరిపెట్టేసుకోకండి. ఎప్పటికప్పుడు మార్కెట్ పోకడల్ని తెలుసుకుంటూ నైపుణ్యాలను ఒంట పట్టించుకోవాలి. ప్రముఖ సంస్థలు అప్పుడప్పుడూ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంటాయి. అలాంటి వాటిని వినియోగించుకుని నైపుణ్యాలతో పాటు జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి.

**విశ్లేషించుకోండి..** చిన్న విజయానికే పొంగిపోవడం, వెనకబడినప్పుడు కుంగిపోవడం సరికాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. పొరపాటు జరిగితే కారణాలను నిశితంగా పరిశీలించుకోవాలి. విశ్లేషించుకుని.. మరోసారి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే పనిలో నైపుణ్యం సాధించడంతో పాటు

# చిన్న వయసులోనే వార్ధక్యపు ఛాయలా?

మనం రోజూ తీసుకునే ఆహారంలో కొన్ని పదార్థాలు చర్మానికి చక్కని ప్రయోజనాలు చేకూరిస్తే.. మరికొన్ని మాత్రం హాని కలిగిస్తుంటాయి. ఫలితంగా చర్మం మీద సన్నని గీతలు ముడతలు ఏర్పడడం, పొడిబారిపోవడం, నిర్జీవంగా తయారవడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ క్రమంలో చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలంటే మనం తీసుకునే ఆహారం విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..




**చక్కెరలు తగ్గించాలి..** బయట దొరికే జ్యూస్‌లు, మిల్క్‌షేక్స్.. వంటి చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోవడం వల్ల హార్మోన్ల అసమతుల్యత, చర్మం ముడతలు పడటం వంటి సమస్యలు ఎదురవుతాయి. యవవ్వనంలోనే వయసు పైబడిన ఛాయలు కనిపిస్తాయి. కాబట్టి బయట దొరికే వాటికి బదులు ఇంట్లోనే వీటిని ఆరోగ్యకరమైన రీతిలో తయారు చేసుకోవడం మంచిది.

**పాల సంబంధిత ఉత్పత్తులు...** పాలు, పాల సంబంధిత ఉత్పత్తుల నుంచి ప్రొటీన్లు బాగా అందుతాయి. కాబట్టి అవి ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ చీజ్, ఐస్‌క్రీమ్, మొదలైనవి కొందరిలో మొటిమలు రావడానికి కారణమవుతాయని అంటున్నారు నిపుణులు

- డీప్ ఫ్రై చేసిన పదార్థాలు, చిప్స్, జంక్‌ఫుడ్.. మొదలైన వాటికి పూర్తిగా దూరంగా ఉండడమే శ్రేయస్కరం.
- క్యాన్డ్ లేదా ప్యాకేజ్డ్ ఫుడ్స్ జోలికి అస్సలు పోకూడదు. ఒకవేళ తప్పనిసరిగా అటు వంటి పదార్థాలు తీసుకోవాల్సి వస్తే అందులో సోడియం స్థాయిలు తక్కువగా ఉండేలా చూసుకోవాలి. ◻

# నిద్రలేమికి వాల్‌నట్స్

వాల్ నట్స్ మనదేశంలో పండే పంట కాదు కనుక. ఇంగ్లీష్ పేరుతోనే ప్రసిద్ధం. మన నిఘంటువుల్లో కొండగోగు, ఊలచెట్టు.. అన్నారు కానీ అలా చెబితే ఎవరికీ అర్థం కాదు. పేరు ఏదైతేనేం. ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. బాదం పప్పుల్లా వీటిలో పోషకాలు అధికం. వాల్ నట్స్‌లో సోడియం, పీచు, క్యాల్షియం, ఐరన్ పొటాషియం, విటమిన్లు, గుడ్ కొలెస్ట్రాల్..ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రక్తపోటు తగ్గుతుంది. టైప్-2 డయాబెటిస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. జీర్ణప్రక్రియ బాగుంటుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మతిమరుపు రాదు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. కురులు ఆరోగ్యంగా ఉంటాయి. అధిక బరువుతో బాధపడేవారికి ఇవి మంచి ఆహారం ఊబకాయం రాకుండా, తగినంత బరువు ఉండేలా సాయపడతాయి. శరీరంలో చేరిన హాని కలిగించే బ్యాక్టీరియాను నశింపచేసి, నారోగ్యాల పాలు కాకుండా కాపాడతాయి.క్యాన్సర్‌ను నిరోధిస్తాయి. చర్మం ముడతలు పడదు, నిగారిస్తుంది. వీటిలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె జబ్బులను నిరోధిస్తాయి. నిద్రలేమితో



# కర్మ ఫలం

కౌండిన్య మహర్షి ఓసారి వైకుంఠానికి వెళ్లాడు. మార్గమధ్యంలో తాను చూపిన కొన్ని విచిత్ర దృశ్యాల గురించి శ్రీమహావిష్ణువు వద్ద ప్రస్తావించాడు. 'స్వామీ! ఒక మామిడిచెట్టు విరగ కాసింది. సమృద్ధిగా ఆకులు, ఫలాలున్నా దాని మీద ఒక్క పక్షీ లేదు. కొంత దూరం వచ్చాక ఓ ఆవు కనిపించింది. పచ్చని పొలంలో తిరుగాడుతూ కూడా.. అది గడ్డిని తినలేకపోతోంది. ఆ ఆశ్చర్యం నుంచి తేరుకోకముందే గంతులేస్తున్న ఏనుగు, నేలపై దొర్లుతున్న గాడిద కనిపించాయి. వీటి అంతరార్థమేంటో బోధపడలేదు! మీరైనా చెప్పండి అన్నాడు. అప్పుడు ఆ వైకుంఠధాముడు మందహాసంతో మునివర్యా తమరు చూసిన మామిడిచెట్టు గత జన్మలో వేదవిద్వాంసుడు. అతడు పాండిత్యాన్ని తన వరకూ పరిమితం చేసుకున్నాడు. తన జ్ఞానాన్ని ఎవరితోనూ పంచుకోలేదు. అందుకే ఈ జన్మలో పక్షులు వాలని చెట్టుగా మిగిలాడు. ఆ ఆవు పూర్వజన్మలో బీడుభూమి ఎవరికీ ఉపయోగపడని కారణంగా, ఈజన్మలో ఆకుపచ్చని గడ్డి కళ్లెదురుగా ఉన్నా తినలేని దైన్యస్థితిలో ఉంది. ఏనుగు, గాడిదలు గతించిన జన్మలో విశృంఖల జీవనాన్ని గడిపిన ఉద్వేగ స్వభావులు. వారి తుంటరితనం, దుడుకు ప్రవర్తనల వల్ల ఈ జన్మలో ఇలా గంతులేస్తూ, రంకెలేస్తూ బతికాల్సి వచ్చింది. పరులకు ఉపయోగపడని జీవమైనా, జడపదార్థమైనా కర్మఫలాల్ని అనుభవించాల్సిందే అని వివరించాడు. ◻



ఆధ్యాత్మికం

# వాటిని ఫ్రిజ్‌లోపెట్టేటప్పుడు..



ఫ్రిజ్‌లో పండ్లు, అన్నీ ఒకే చోట కూరగాయలు, మాంసం... అయితే అలా చేయడం ఆరోగ్యానికి చేటు చేస్తుందంటున్నారు నిపుణులు. అందుకే ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు. కూరగాయలను ఫ్రిజ్‌లో భద్రపరుస్తున్నప్పుడు ఒక్కో రకాన్ని ఒక్కో కాగితపు సంచిలో ప్యాక్ చేస్తే త్వరగా వదలిపోతుంది. పండ్లను ఓ అరలో, కూరగాయల్ని మరో దాంట్లో పెట్టడం మంచిది. పచ్చి మాంసాన్ని ఫ్రీజ్‌లో పెట్టాలనుకున్నప్పుడు మూత ఉన్న డబ్బాలో ఉంచాలి. వండని మాంసం, చేపలు వంటి వాటిని కూరగాయలు, పండ్లకు దూరంగా ఉండాలి. లేదంటే వాటిపై ఉండే పండ్లు, కూరగాయలు వ్యాపించి పలు అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉంది. పండ్లు, కూరగాయలు, మాంసాన్ని.. కట్ చేయడానికి, వండటానికి ఉపయోగించే చాకులు, పాత్రలు మంచివి. అలాగే వంట మొదలు పెట్టడా నికి ముందు చేతుల్ని సబ్బుతో కడుక్కోవడం అల వాటు చేసుకోవాలి. కూరగాయలు, ఆకుకూరలను ఉప్పు కలిపిన గోరువెచ్చని నీటిలో కడగడం మంచిది. ◻

# సీల్ చేయడం సులువిక !

**కూరగాయలు** లేదా తినుబండారాలను ఫ్రిజ్‌లో ఉంచినంతలో సరిపోదు. వాటిని గాలి చొరబడని కవర్‌లో భద్రం చేస్తేనే తాజాగా ఉంటాయి. అందుకు తగినట్లుగా కవరును సీల్ చేసేందుకు స్టేప్లర్‌లా కనిపించే మినీ సీలింగ్ మెషిన్ అందుబాటులోకి వచ్చింది. కూరగాయ ముక్కలు లేదా స్నాక్స్‌ను కవర్‌లో ఉంచిన తర్వాత ఈ చిన్న సాధనంతో సీల్ చేయొచ్చు. తర్వాత కవరు తెరిచేందుకు బ్లేడు కూడా ఇందులో ఉంది. రీచార్జబుల్ బ్యాటరీతో పనిచేస్తుంది. కానుక పర్యావరణం కూడా కలుషితం కాదు. ◻



## ఆట

## వింబుల్డన్‌లో.. సుమిత్ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక వింబుల్డన్-2025 క్వాలిఫయర్స్‌లో అగ్రస్థానంలో ఉన్న భారత్‌సింగిల్స్ స్టార్ సుమిత్ నాగల్ టోర్నమెంట్ ప్రారంభ రౌండ లోనే ఓడిపోయాడు. లండన్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఇటలీకి చెందిన గియులియో జెప్పియేరి చేతిలో మూడు సెట్ల తేడాతో ఓడిపోవడంతో భారత సింగిల్స్ ప్రచారం ముందుగానే ముగిసింది. చివరి స్కోరు 2-6, 6-4, 2-6 తో ఎడమచేతి వాటం ఇటాలియన్ గెలిచి, ప్రపంచ ర్యాంక్‌లో ప్రస్తుతం 353వ స్థానం చేరుకున్నాడు. ప్రపంచ ర్యాంక్‌లో 294వ స్థానంలో ఉన్న నాగల్, పురుషుల సింగిల్స్ డ్రాలో భారతదేశానికి చివరి ఆశాకిరణంగా నిలిచాడు. అయితే అతని నిష్క్రమణతో ఈ సంవత్సరం గ్రాస్‌కోర్ట్ గ్రాండ్‌స్లామ్‌లో భారత్ యొక్క సింగిల్స్ సవాలు అర్హత సాధించిన మొదటి రోజే ముగిసింది. ఈ మ్యాచ్‌లో నాగల్ ప్రదర్శన నిరాశపరిచింది. జెప్పియేరి దూకుడుగా షాట్ మేకింగ్, బలమైన సర్వీస్ గేమ్‌లతో ముందుకు సాగి మొదటి సెట్‌ను 6-2తో కైవసం చేసుకున్నాడు. తన చురుకైన బేస్‌లైన్ ఆటకు పేరుగాంచిన నాగల్,రెండవ సెట్‌లో బాగా స్పందించాడు, జెప్పియేరిని ఒకసారి బ్రేక్ చేసి తన సొంతసర్వీస్‌ను నిలుపుకుని 6-4తో మ్యాచ్‌ను సమం చేశాడు. అయితే, నిర్ణయాత్మకమైన మూడవ సెట్‌లో,జోరుతిరిగి జెప్పియరీకి అనుకూలంగా మారింది. ఇటాలియన్ ఆటగాడు నాగల్‌ను ప్రారంభంలోనే బ్రేక్ చేసి, ఆధిక్యాన్ని కొనసాగించాడు, చివరికి సెట్‌ను 6-2తో ముగించి, క్వాలిఫైయింగ్‌లో రెండవ రౌండ్‌లోస్థానం సంపాదించాడు.నాగల్ సర్వ్‌లో స్థిరత్వ లోపంతో మొదటి సర్వ్‌లలో 61% మాత్రమే సాధించాడు. మరియు 10 బ్రేక్ పాయింట్లను ఎదుర్కొన్నాడు, వాటిలో అతను 5 బ్రేక్‌లను అంగీకరించాడు. జెప్పియరీ యొక్క అధిక ఫస్ట్‌సర్వ్ శాతం, కీలక పాయింట్లపై మెరుగైన నియంత్రణ కారణంగా నాగల్ ఓటమి చెంది 2025 వింబుల్డన్‌లో భారత సింగిల్స్ ప్రాతినిధ్యం అధికారికంగా ముగిసినట్లయింది.

## రిషబ్ పంత్‌కు షాక్

### ఐసిసి డిమెరిట్ పాయింట్



**న్యూఢిల్లీ:** అంపైర్ల పట్ల నిరక్ష్య ధోరణి ప్రదర్శించిన కారణంగా రిషబ్ పంత్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి అతన్ని మందలించింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు ఐసీసీ పేర్కొన్నది. శిక్షలో భాగంగా అతని ఖాతాలో ఓ డీమెరిట్ పాయింట్ జోడించారు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మూడవ రోజు రిషబ్ పంత్ అంపైర్లతో అనుచితంగా ప్రవర్తించారు. ఈ నేపథ్యంలో ఐసీసీ అతనిపై చర్యలు తీసుకున్నది. అంపైర్ల పట్ల నిరక్ష్య ధోరణి ప్రదర్శించిన కారణంగా అంతర్జాతీయ క్రికెట్ మండలి అతన్ని మందలించింది. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలతో చెలరేగిన పంత్ ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో సరైన రీతిలో ప్రవర్తించలేదని ఐసీసీ తెలిపింది. అంతర్జాతీయ మ్యాచుల్లో అంపైర్ల పట్ల సరైన ప్రవర్తన కలిగి ఉండకపోవడాన్ని లెవల్ 1 అఫెన్స్‌గా చూస్తారు. ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.8 ఉల్లంఘించినట్లు ఐసీసీ చెప్పింది. క్రమశిక్షణా చర్యల కింద పంత్‌కు ఓ డీమెరిట్ పాయింట్ జోడించారు. కాగా గడిచిన 24 నెలల్లో అతను తొలిసారి క్రమశిక్షణా కోడ్‌ను ఉల్లంఘించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 61వ ఓవర్‌లో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. బంతి కండీషన్‌పై ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో పంత్ చర్చించాడు. బాల్‌ను మార్చేందుకు అంపైర్లు నిరాకరించడంతో రిషబ్ పంత్ ఆగ్రహంతో తన చేతుల్లో ఉన్న బంతిని నేలకు కొట్టేశాడు. తప్పును ఒప్పుకొన్ని పంత్ ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రచర్డ్‌సన్ విధించిన ఆంక్షలను ఆమోదించాడు.



## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో.. రెండో రోజు భారత్ పతకాల జోరు

**న్యూఢిల్లీ:** 23వ జాతీయ జూనియర్ (అండర్20) ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 2వ రోజు రికార్డు స్థాయిలో అద్భుతమైన ప్రదర్శనలు జరిగాయి. మహిళల ఈవెంట్లలో రెండు సహా ఏడు కొత్త రికార్డులు నమోదయ్యాయి. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్, ఇందులో ముగ్గురు పోడియం ఫినిషర్లు 2021లో తేజస్ అశోక్ షిర్సే నెలకొల్పిన 13.74 సెకన్ల జాతీయ రికార్డును అధిగమించారు. తమిళనాడుకు చెందిన యువరాజ్ ఎస్ 13.69 సెకన్ల అద్భుతమైన సమయంతో స్వర్ణం సాధించగా, సందీప్ వి (రిలయన్స్) మరియు కిరణ్ కె (కేరళ) ఇద్దరూ 13.70 సెకన్ల సమయంతో స్వర్ణం సాధించారు. పురుషుల డిస్కస్ త్రోలో, ఉజ్వల్ చౌదరి 59.51 మీటర్లు విసిరి స్వర్ణం గెలుచుకున్న తన సొంత జాతీయ రికార్డును పెంచుకున్నాడు. ఒడిశాకు చెందిన ఆస్తిక్ ప్రధాన్ పురుషుల 400 మీటర్ల పరుగులో కొత్త మీట్ రికార్డును నెలకొల్పాడు, 46.58 సెకన్లలో మొదటిస్థానంలో నిలిచాడు, 2024లో బాపిహన్నా నెలకొల్పిన 46.90 సెకన్ల రికార్డునుఅధిగమించాడు. లాంగ్‌జంప్‌లో, యుపికిచెందిన షానవాజ్ ఖాన్ 7.90 మీటర్లకు దూకి, 2019 నుండి కొనసాగుతున్న 7.70 మీటర్ల మీట్ రికార్డును బద్దలు కొట్టాడు. తమిళనాడుకు చెందిన జితిన్ ఆర్ కూడా 7.83 మీటర్ల జంప్‌తో పాత రికార్డును అధిగమించి రజతం సాధించాడు. అంతకుముందు రోజు, నితిన్ గుప్తా (ఉత్తరప్రదేశ్) 10 కి.మీ రేస్ వాక్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు, 2021లో అమిత్ ఖత్రి 40:40.97 జాతీయ రికార్డును 39:46.78 సమయంలో సాధించి అధిగమించాడు. మహిళల విభాగంలో, రెండు మీట్ రికార్డులు కూడా తిరిగి లిఖించబడ్డాయి. వంశిక ఘంఘాస్ (బెంగళూరు) పోల్ వాల్ట్‌లో 3.90 మీటర్లు క్లియర్ చేసి, మునుపటి 3.70 మీటర్ల రికార్డును అధిగమించగా, రీట్ రాథోర్ (ఉత్తరప్రదేశ్) హైజంప్‌లో 1.81 మీటర్లు దూకి, మునుపటి మీట్ బెస్ట్ 1.78 మీటర్లను అధిగమించింది.

## ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో.. వికెట్ల హీరోలు

### అత్యధిక వికెట్లు తీసిన టాప్ 4 భారత్ బౌలర్లు



**న్యూఢిల్లీ:** బౌలర్లకు అత్యంత ప్రతిష్టాత్మకమైన మరియు ముఖ్యమైన ఫార్మాట్లలో ఇంగ్లండ్ సిరీస్ ఒకటిగా ఉంది. అసమాన బౌలింగ్ మరియు బ్యాటింగ్ స్పెల్‌ల దృష్టిని ఆకర్షించడంలో ఇది ముందుంది. టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ మ్యాచ్‌ల్లో టీమిండియాలో అనేకమంది బ్యాట్స్‌మెన్లు తమ సత్తా చూపించారు. అయితే కొంతమంది బౌలర్లు కూడా తమ అద్భుతమైన బౌలింగ్ స్పెల్‌కు అపారమైన ఖ్యాతినిసంపాదించారు. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 4 భారత బౌలర్లు రికార్డుకెక్కారు. క్రికెట్ చరిత్రలో గొప్ప లెగ్ స్పిన్నర్లలో ఒకరిగా భారత మాజీ క్రికెటర్ భగవత్ చంద్రశేఖర్ ఒకరు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 4భారత బౌలర్లజాబితాలో మొదటి స్థానంలో భగవత్ ఉన్నారు. 16 సంవత్సరాల పాటు సాగిన తన అద్భుతమైన టెస్ట్ క్రికెట్ కెరీర్‌లో, చంద్రశేఖర్ మొత్తం 58 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 29.74 సగటుతో రికార్డు స్థాయిలో 242 వికెట్లు పడగొట్టాడు. అంతేకాకుండా ఇంగ్లాండ్ జాతీయ క్రికెట్ జట్టుకు మొత్తం 35 వికెట్లు పడగొట్టి అత్యంత ప్రాణాంతకమైన బౌలర్లలో ఒకరిగా కూడా నిరూపించుకున్నాడు. ఇది ఇప్పటికీ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత్ క్రికెటర్‌గా నమోదైంది. ఇక ఇంగ్లాండ్ టెస్ట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండవ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నాడు. భారత్ జట్టుకు ప్లేయింగ్ ఎలెవెన్‌లో అత్యంత కీలకమైన సభ్యులలో ఒకరిగా ఉన్నాడు. తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో, బుమ్రా ఇంగ్లాండ్‌పై మొత్తం ఏడు టెస్టులు ఆడగా, వాటిల్లో 33 వికెట్లు పడగొట్టాడు. ఈ జాబితాలో మూడవ స్థానంలో, దిగ్గజ మాజీ భారత ప్రొఫెషనల్ క్రికెటర్ బిషన్ సింగ్ బేడి ఉన్నాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత బలీయమైన భారత బౌలర్లలో ఒకరిగా పేరుంది. అతను స్లో లెఫ్ట్‌ఆర్మ్ ఆర్థోడాక్స్ బౌలర్‌గా ఆడాడు. అంతేకాకుండా 1966 నుండి 1979 వరకు టెస్ట్ ఫార్మాట్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 67 టెస్ట్‌లు ఆడి వాటిల్లో 266 వికెట్లు తీసుకున్నాడు. తన కెరీర్‌లో బేడి ఇంగ్లాండ్‌తో 5 టెస్ట్ సిరీస్‌లు ఆడగా,25 వికెట్లుతీశాడు. ఇక నాల్గవస్థానంలో 38ఏళ్ల భారత ప్రొఫెషనల్ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఉన్నాడు. అతను అన్ని కాలాలలో అత్యంత ఫలవంతమైన స్పిన్నర్లలో ఒకరిగా ఉన్నాడు. 2011 క్రికెట్ ప్రపంచ కప్ మరియు 2013 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న భారత జాతీయ క్రికెట్ జట్టులో కీలక సభ్యుడు. ఇంగ్లాండ్‌పై రవిచంద్రన్ మొత్తం 24 వికెట్లు పడగొట్టాడు.



## సీషెల్స్ బాక్సింగ్‌లో అగ్రస్థానంలో భారత్

### 3 స్వర్ణాలు సహా 7 పతకాలతో బాక్సర్లు

**న్యూఢిల్లీ:** సీషెల్స్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఉత్కంఠ పోరులో ఏడుగురు భారతీయ బాక్సర్లు పతకాలను కైవసం చేసుకున్నారు. భారత బాక్సర్లు మూడు స్వర్ణాలు, మూడు రజతాలు, ఒక కాంస్య పతకాన్ని సాధించారు. దీంతో మారిషస్ కంటే ఒక స్వర్ణం ఎక్కువగా గెలుచుకుని పతకాల పట్టికలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. పారడైజ్ అరీనా, రోచె కేమాన్‌లో మంగళవారం జరిగిన బంగారు పతక పోటీలలో, హిమాన్షు శర్మ (50 కిలోలు) కు అద్భుత ప్రదర్శనతో వాకోవర్ లభించింది, ఆశిష్ ముద్వానియా (55 కిలోలు) అత్యుత్తమ ప్రతిభ చూపి 4:1 స్ప్లిట్ డెసిషన్‌ను సాధించాడు. గౌరవ్ చౌహాన్ (90+ కిలోలు) ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో తన ప్రత్యర్థిని ఓడించి, ఉత్కంఠ పోరులో 3:2 స్కోరుతో స్వర్ణాన్ని సాధించాడు. ఇక రజత పతక విజేతలు అన్మోల్ (60 కిలోలు), ఆదిత్య యాదవ్ (65 కిలోలు), మరియు నీరజ్ (75 కిలోలు) అందరూ తమ ఫైనల్స్‌లో ధైర్యంగా పోరాడి, 2:3 విభజనతో ఫైనల్స్‌లో ఓడి రెండో స్థానంలో ఉన్నారు. మరో బాక్సర్ కార్తీక్ దలాల్ (70 కిలోలు) కాంస్య పతకంతో భారతదేశం ఖాతాలో చేరింది. ఈ నెల ప్రారంభంలోనే, థాయిలాండ్ ఓపెన్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఎనిమిది పతకాల విజయాలతో భారత బాక్సర్లు రెండు బంగారు పతకాలను గెలుచుకున్నారు. కఠినమైన అంతర్జాతీయ ప్రత్యర్థులతో పోటీ పడుతున్నప్పటికీ, పరిమిత అనుభవం లేదా అనుభవం ఉన్నప్పటికీ, భారత బాక్సర్లు అద్భుతమైన ప్రదర్శన కనపరిచారు. పురుషుల 75 కిలోల విభాగంలో దీపక్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దురఖిమోవ్ జావోఖిర్‌పై 5:0 తేడాతో విజయం సాధించి స్వర్ణం సాధించగా, 90 కిలోల ఫైనల్‌లో నమన్ తన్వర్ చైనాకు చెందిన హాన్ జుయెజెన్‌పై 4:1 తేడాతో విజయం సాధించాడు. అలాగే ఏప్రిల్‌లో బ్రెజిల్‌లో జరిగిన ప్రపంచ బాక్సింగ్ కప్‌లో భారత బాక్సర్లు ఒక స్వర్ణంతో సహా ఆరు పతకాలు గెలుచుకున్నారు.

# వాణిజ్యం

## భారత్ ఆర్థికవృద్ధి 6.5 శాతమే

### ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ అంచనా

**న్యూఢిల్లీ, జూన్ 24:** భారత్ 2026 ఆర్థిక సంవత్సరంలో0.2శాతం పెరిగి 6.5శాతంగా ఉంటుందని స్టాండర్డ్ అండ్‌పూర్ గ్లోబల్ రేటింగ్స్ అంచనాలు వేసింది. సాధారణ రుతుపవనాలు, తక్కువ ముడిచమురు ధరలు, ఆదాయపు పన్ను రాయితీలు, ద్రవ్య సడలింపులు వంటి వాటితో ఆర్థిక లావాదేవీలు, వాణిజ్య కార్యకలాపాలు పెరగడం ద్వారా ఆర్థికవృద్ధికి దోహదం చేస్తుందని అంచనా వేసింది. 2026 ఆర్థిక సంవత్సరంలో ఖచ్చితంగా భారత్ ఆర్థికవృద్ధి అంటే జిడిపి వృద్ధిరేటు 6.5శాతంగా ఉంటుందని ఎస్అండ్‌పి ప్రకటించింది. ద్రవ్యోల్బణం ఆశించిన స్థాయిలోనే ఉంది. భౌగోళిక పరిస్థితులు దేశంలోని ద్రవ్యవిధానాన్ని నిరోధించే అవకాశాలు కూడా లేవు. ఆసియా పసిఫిక్ కేంద్ర బ్యాంకులు విధాన రేట్లను కూడా కొంతమేర తగ్గించే సూచనలున్నట్లు ఎస్అండ్‌పి అంచనా వేసింది. 2025లో జిడిపి వృద్ధిలో కొంతమందగమనం ఉంది. దేశీయమైన డిమాండ్ క్రమేపీ పెరుగుతుండటంతో ఎగుమతి ఆధారిత ఆర్థికవ్యవస్థల్లో నామమాత్రంగానే ఉంటుందని ఎస్అండ్‌పి గ్లోబల్‌రేటింగ్ విశ్లేషించింది. ఇక భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, భారత కరెన్సీ రూపాయి, ద్రవ్యోల్బణంపై ఎంతమాత్రం ఒత్తిడిని తీసుకురాలేవని రేటింగ్స్ వెల్లడించింది. రక్షణాత్మక కార్యాచరణతో భారత వాణిజ్యం సుంకాలు కూడా కొంతమేర సానుకూలస్థితిలోనే ఉంటాయని అంచనా. 2026 అమెరికా చమురు ఉత్పత్తి తగ్గుతుందని, తద్వారా భారత్‌కు అమెరికానుంచి వచ్చే దిగుమతిప్రణాళికలు కూడా కొంతమేర క్షీణిస్తాయని వెల్లడించింది. మార్కెట్లు, స్టాక్ మార్కెట్లు, ఆర్థిక రంగాలు, మ్యూచువల్ ఫండ్‌రంగాలు వృద్ధిలోకి రాగలవని అంచనా. ఇక మార్నింగ్‌స్టార్ డిబిఆర్ఎస్ భారత్ రేటింగ్స్‌ను స్థిరంగానే కొనసాగించాయి. ట్రిపుల్‌బి'కి అప్‌గ్రేడ్‌చేసాయి. భారత్ పాకిస్థాన్ శతృత్వం రెండు దేశాల పరపతి ప్రమాదాలను కొంతమేర పెంచుతుందని కూడా ఎస్అండ్‌పి వెల్లడించింది.



ఇక 2025లో మాత్రం 0.2శాతం పాయింట్లు తగ్గి ఆర్థికవృద్ధి 6.3శాతంగా ఉంటుందని వెల్లడించింది. మధ్యప్రాచ్యదేశాల్లో రాజకీయ వివాదాలు, ఉద్రిక్తతలు కూడా చమురు ధరలు పెరిగేందుకు దోహదం చేస్తున్నట్లు ఎస్అండ్‌పి వివరించింది. కాగా ఈనెల 10వ తేదీనే ప్రపంచ బ్యాంకు తన ప్రపంచ ఆర్థిక ముఖచిత్ర నివేదిక 2025-26 సంవత్సరానికిగాను భారత జిడిపి వృద్ధి అంచనాను 6.3శాతంగా వెల్లడించింది. పెరుగుతున్న వాణిజ్యపరమైన అవరోధాలు, బయటిమార్కెట్లనుంచి వచ్చే డిమాండ్‌ను బలహీనపరుస్తున్నట్లు తేల్చింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి కూడా భారత ఆర్థికవృద్ధి అంచనాను 30 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.2శాతంగా వెల్లడించింది. పెరుగుతున్న వాణిజ్య, భౌగోళిక ఉద్రిక్తతలే ఇందుకు కీలకమని ఐఎంఎఫ్ నివేదించింది.

## రూ.5లక్షలకు ఇపిఎఫ్ఓ సెటిల్‌మెంట్ లిమిట్ పెంపు



**న్యూఢిల్లీ, జూన్ 24:** ఉద్యోగ భవిష్య నిధి సంస్థ చందాదారులకు గుడ్‌న్యూస్ చెప్పింది. ముందస్తు ఉపసంహారణలకు సంబంధించి ఆటో సెటిల్‌మెంట్ పరిధిని ఇపిఎఫ్ఓ సవరించింది. ప్రస్తుతం రూ.లక్షగా ఉన్న మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచింది. అంటే రూ.5 లక్షల వరకు క్లెయిమ్‌లు త్వరితగతిన సెటిల్ కానున్నాయన్నమాట. అత్యవసర సమయాల్లో క్లెయిమ్స్ చేసే ఈపీఎఫ్ఓ సభ్యులకు దీనివల్ల లబ్ధి చేకూరనుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ప్రకటించారు. కొవిడ్ సమయంలో ఆటోసెటిల్‌మెంట్ విధానాన్ని తొలిసారి ఇపిఎఫ్ఓ తీసుకొచ్చింది. సాధారణ క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ను వేగవంతం చేసేందుకు ఆటో ప్రాసెసింగ్‌ను ఇపిఎఫ్ఓ తీసుకొచ్చింది. మానవ ప్రమేయం లేకుండా క్లెయిమ్‌లను పరిష్కరించడమే ఈ ఆటో సెటిల్‌మెంట్ ముఖ్య ఉద్దేశం. వివాహం, ఉన్నత విద్య, ఇంటి కొనుగోలు చేయడం కోసం ఈపీఎఫ్ ఆటో సెటిల్‌మెంట్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. దీని సాయంతో ఇకపై రూ.5 లక్షల వరకు మానవ ప్రమేయం లేకుండా వేగంగా క్లెయిమ్ పొందొచ్చు. ఆటో సెటిల్‌మెంట్ అనేది ఐటీ వ్యవస్థతో పని చేస్తుంది. అర్హత ఉండి.. కేవైసీ, బ్యాంక్ వ్యాలిడేషన్ పూర్తయినట్లయితే ఐటీ టూల్స్ పేమెంట్‌ను ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేస్తాయి. దీనివల్ల క్లెయిమ్ సెటిల్‌మెంట్ సమయం అనేది 10 రోజుల నుంచి 34 రోజులకు తగ్గతుంది. ఆటో సెటిల్‌మెంట్ల కారణంగా క్లెయిమ్ సెటిల్‌మెంట్లలో వేగం పుంజుకుంటుంది. ఇపిఎఫ్ చందాదారులు తమ వ్యక్తిగత లేదా కుటుంబసభ్యుల వైద్య ఖర్చుల నిమిత్తం రూల్68జె కింద ఇపిఎఫ్ఒలో కొంతభాగాన్నివిత్‌డ్రా చేసుకునే వెసులుబాటు ఉంది. ఇందుకోసం అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. రూల్ 68జె కింద కచ్చితంగా ఇన్ని సంవత్సరాల తర్వాతనే నగదు ఉపసంహరించుకోవాలనే నియమేమీ లేదు. ఉద్యోగి ఆరు నెలల బేసిక్ ప్లస్ డీఏ లేదా జమ అయిన మొత్తంలో ఉద్యోగి వాటా (వడ్డీ సహా).. ఈ రెండింటిలో ఏది తక్కువైతే అంతవరకు మాత్రమే విత్‌డ్రా చేసుకోవడానికి వీలుంటుంది.

## కాల్పుల విరమణతో సూచీలకు లాభాలు

**ముంబై, జూన్ 24:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంతో ఉదయం భారీ లాభాల్లో దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్ సూచీలు.. చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మిస్సైల్స్‌తో దాడులు చేస్తోందంటూ ఇజ్రాయెల్ ఆరోపించడంతో ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర పతనమైంది. దీంతో నిఫ్టీ 25,050 దిగువకు చేరింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 82,534.61 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,896.79) భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,018.16 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత లాభాల స్వీకరణ కనిపించింది. దీంతో ఓ దశలో 81,900.12 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 158.32 పాయింట్ల లాభంతో 82,055.11 వద్ద ముగిసింది. నిఫ్టీ 72.45 పాయింట్ల లాభంతో 25,044.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ దాదాపు 81 పైసలు బలపడి 85.97గా ఉంది.



సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, ట్రెంట్, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.39 డాలర్లు, బంగారం ఔన్సు 3,334 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

## కెపిఐ గ్రీన్ ఎనర్జీ నుంచి ఎమ్వీకి రూ.1500కోట్ల ఆర్డర్

**ముంబై, జూన్ 24:** గుజరాత్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం టాప్‌కాన్ బైఫేషియల్ సోలార్ మాడ్యూల్స్‌ను సరఫరా చేయడానికి కెపిఐ గ్రీన్ ఎనర్జీ నుంచి దాదాపు రూ.1,500 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందినట్లు ఎమ్వీ (మంగళవారం) తెలిపింది. సోలార్ మాడ్యూల్, సెల్ తయారీదారుల్లో ప్రముఖ సంస్థ అయిన ఎమ్మీ అధిక సామర్థ్యం గల టాప్‌కాన్ బైఫేషియల్ సోలార్ మాడ్యూల్స్‌ను కర్ణాటకలో తయారు చేస్తుంది. సుమారు 7.80 జిడబ్ల్యూపి మాడ్యూల్ ఉత్పత్తి సామర్థ్యం, దాదాపు 2.94 జిడబ్ల్యూపి సెల్ ఉత్పత్తి సామర్థ్యంతో, ఎమ్వీ దేశీయంగానే కాక, ప్రపంచవ్యాప్తంగా కూడా తన ఉనికిని కలిగి ఉంది. భారత్‌ను స్వచ్ఛమైన ఇంధన తయారీ కేంద్రంగా మార్చడానికి ఎమ్వీ తన వంతు కృషి చేస్తూ, తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. బెంగళూరులో ప్రధాన కార్యాలయం కలిగిన ఉన్న ఎమ్వీ, ఆసియా, యూరప్, ఆఫ్రికా, ఉత్తర అమెరికా అంతటా వినియోగదారులకు తన సేవలు అందిస్తోంది.




## వొడాఫోన్ ఐడియాకు ఊరటనిచ్చే దిశగా కేంద్రం!


**ముంబై, జూన్ 24:** టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియాకు కొంతమేర ప్రభుత్వపరంగా ఉపశమనం కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వొడాఫోన్ ఐడియా కేంద్రానికి చెల్లించాల్సిన బకాయిలు రూ.84వేలకోట్లు వరకూ ఉన్నాయి. దీనివల్ల కంపెనీ బహుశా దివాలా ప్రకటించే అవకాశం ఉందని ఇందుకు బదులుగా కంపెనీకి కొంత ఆర్థికపరంగా ఉపశమనం కల్పించాలన్న యోచనలో సర్కారు ఉంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల కాలపరిమితి గడువును 20 ఏళ్లకు పెంచితే కొంతమేర భారం తగ్గుతుందని, అలాగే వడ్డీని సరళీకృతంచేయాలని, పీనల్ వడ్డీలు లేకుండా బకాయి మొత్తంపై వాస్తవ వడ్డీని మాత్రమే విధించాలనియోచిస్తోంది. ఏడాదికి వొడాఫోన్ ఐడియా వెయ్యినుంచి 1500 కోట్లు చెల్లించేవిధంగా కొన్ని సడలింపులు ఇస్తే కంపెనీ కోలుకుంటుందని కూడా చెపుతున్నారు. ఈ రెండు ప్రధాన ప్రతి పాదనలకు తోడు ఇతర పరిష్కార మార్గాలుకూడా చూస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఏకమొత్తంలో ఉపశమనం కల్పించేందుకు చట్టపరమైన వెసులుబాటును కూడా ఉన్నతస్థాయిలో పరిశీలిస్తున్నట్లు చూచాయగా కంపెనీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం వాటా ఈ కంపెనీలో 49శాతం ఉన్నందున కంపెనీని ఎట్టిపరిస్థితుల్లోను మూతపడకుండాచూడాలన్న లక్ష్యంతో కేంద్రం పని చేస్తోంది. కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ దేశ టెలికాం రంగంలో పోటీ ఉండాలని కేవలం ఒకటి రెండు సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం రుణభారంతో ఉన్న టెల్కోలకు ఉపశమనం కల్పించేయోచనతో ఉన్నట్లు చెప్పారు. ఈ వార్తలు బయటికిరావడంతో మంగళవారం వొడాఫోన్ షేర్లు ఒక్కసారిగా 5.9శాతంపెరిగి 6.92 రూపాయల వద్ద బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి. కేంద్రం నుంచి ఈక్విటీ నిధులకింద 26 వేలు కోట్లు, అలాగే




ఈక్విటీ బదలీ కింద 36,950 కోట్లు వచ్చినా బ్యాంకుల నుంచి తగుమాత్రంలో సాయం అందడంలేదని ఈదశలో కంపెనీ దివాలాకు వెళ్లకతప్పదని హెచ్చరించింది. ఇటీవలే సుప్రీంకోర్టు ఎజిఆర్ బకాయిలు రద్దుకు తిరస్కరించిన దరిమిలా కంపెనీ కేంద్రానికి సంకేతాలివ్వడంతో వొడాఫోన్‌కు ప్రత్యేక ఉపశమనం కల్పించేందుకు కేంద్రం ముందుకు వస్తోంది.

## క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం

**ముంబై, జూన్ 24:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్ ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్‌ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణు స్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హార్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీని వల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళ్తున్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.